
రష్యా విప్లవం
భారత స్వాతంత్ర్య సంగ్రామం
రూ॥160/- పేజీలు:195

నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★


**జిఎస్‌టి ప్రక్షాళన చేయమని ఏనాడో చెప్పాం**

గుజరాత్ సిఎం హోదాలో మోదీ జిఎస్‌టిని వ్యతిరేకించారు

చివరకు మా సలహాలే పాటించాల్సి వచ్చింది

ఖర్గే సహా పలువురు కాంగ్రెస్ నాయకులు వెల్లడి

05


సంపుటి 08, సంచిక: 275 | శుక్రవారం | 5-09-2025 | కరీంనగర్ | Published from: **Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar** | పేజీలు: 12+8 | వెల రూ. 5.00


## తెలంగాణలో వర్షనష్టం రూ.5018 కోట్లు

**జాతీయ విపత్తుగా పరిగణించి తక్షణ ఆర్థిక సాయం చేయండి**

- కేంద్రహోం మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల బృందం వినతి
- కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వరదలు భారీ విధ్వంసం సృష్టించాయని వివరణ



ప్రజాపక్షం/హైదరాబాద్

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో ప్రాథమిక సర్వే ప్రకారమే రూ. 5018.72 కోట్ల మేర చోటు చేసుకున్న భారీ నష్టాన్ని జాతీయ విపత్తుగా పరిగణించి తక్షణమే ఆర్థిక సహాయం అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరింది. న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఎపి. జితేందర్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రిఅమిత్ షా అధికారిక నివాసంలో కలిసి పూర్తి వివరాలతో తరువాయి 2లో

## 2027 డిసెంబర్ 9లోగా ఎస్ఎల్‌బిసి పూర్తి



- అదే రోజు రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలి
- గ్రీన్ ఛానల్ ద్వారా నిధులిచ్చేందుకు సిద్ధం
- ఒక్కరోజు కూడా పనులు ఆలస్యం కావొద్దు
- పనుల పునరుద్ధరణపై సమీక్షలో సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం / హైదరాబాద్

ఎస్ ఎల్ బి సి కేవలం నల్లగొండ జిల్లాకే కాకుండా తెలంగాణకు అత్యంత కీలకమని, 2027 డిసెంబరు 9వ తేదీ లోగా ఎస్ఎల్‌బిసిని పూర్తి చేయాలని, అదే రోజు తెలంగాణ ప్రజలకు ఎస్ఎల్‌బిసిని అంకితం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఎస్ఎల్‌బిసి పనులకు గ్రీన్ ఛానల్‌లో నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పనులు ఒక్క రోజు కూడా ఆలస్యం కావడానికి వీలు లేదన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా నీళ్లు ఇవ్వడానికి ఎస్ఎల్‌బిసిలో అవకాశం ఉందని, శ్రీశైలం నుంచి అక్కంపల్లి రిజర్వాయర్ వరకు ఉన్న సమస్యలపై తక్షణమే సంచారం ఇవ్వాలని, ఒక్క సమావేశం లోనే తరువాయి 2లో

## 47 శాతం మంత్రులపై క్రిమినల్ కేసులు



- దేశంలో 643 మంది మంత్రుల్లో 174 మందిపై తీవ్రమైన నేరారోపణలు
- మంత్రుల మొత్తం ఆస్తులు రూ. 23,929 కోట్లు
- దేశంలోని అత్యంత ధనిక మంత్రి టిడిపికి చెందిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

**న్యూఢిల్లీ :** దేశంలోని దాదాపు 47 శాతం మంది మంత్రులు క్రిమినల్‌కేసులు ఉన్నాయి. వాటిలో హత్య, కిడ్నాప్, మహిళలపై నేరాలు వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) తన విశ్లేషణలో తెలిపింది. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, తీవ్రమైన నేరారోపణలపై 30 రోజులు అరెస్టు చేయబడిన మంత్రులను తొలగించాలని కోరుతూ కేంద్రం మూడు బిల్లులను ప్రవేశపెట్టిన కొన్ని రోజుల తర్వాత ఎడిఆర్ ఈ నివేదికను బహిర్గతపర్చడం గమనార్హం. అదే విధంగా దేశంలోని 643 మంది మంత్రుల మొత్తం ఆస్తులు రూ. 23,929 కోట్లు అని తెలిపింది. 30 అసెంబ్లీలలో 11 మంది మంత్రులు బిలియనీర్‌గా ఉన్నారు. దేశంలోని అత్యంత ధనవంతుడైన మంత్రిగా టిడిపికి చెందిన డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని నిలిచారు. ఆయన లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తనకు తరువాయి 12లో

## అండగా ఉంటాం

- వరద బాధితులకు న్యాయం చేస్తాం
- చరిత్రలో ఎప్పుడూ లేనంతగా కామారెడ్డిలో వరద రావడం దురదృష్టకరం : సిఎం రేవంత్‌రెడ్డి
- కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలో పర్యటన

ప్రజా పక్షం/ నిజామాబాద్/కామారెడ్డి

వరద బాధితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, చరిత్రలో ఎప్పుడూ లేనంతగా కామారెడ్డి జిల్లాను వరద ముంచెత్తిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవల వరద బీభత్సంతో ప్రజలు కోలుకోలేనంతగా దెబ్బతీసిందని ఆయన పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తరువాయి 2లో



## చెట్ల నరికివేత వల్లే విపత్తులు


- అభివృద్ధి, పర్యావరణం మధ్య సమతుల్యం పాటించాలి
- ఆకస్మిక భారీ వరదలు, కొండచరియలు విరిగిపడ్డ ఘటనల్లో 'మీ వైఖరి' స్పష్టం చేయండి
- కేంద్రం, ఎన్‌హెచ్ఎఐ, ఇతరులకు 'సుప్రీం' నోటీసులు



**న్యూఢిల్లీ :** హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలలో గతంలో మునుపెన్నడూ లేనిరీతిలో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడినటువంటి సంఘటనలను పరిగణనలోనికి తీసుకున్న సుప్రీంకోర్టు గురువారం వీటి నివారణ విషయంలో కేంద్రం, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ, ఇతరుల వైఖరిని కోరింది. 'అక్రమంగా చెట్లను నరికివేయడం వల్లే విపత్తులకు దారితీసింది' అని వ్యాఖ్యానించింది. అభివృద్ధి, పర్యావరణం మధ్య సమతుల్యతను పాటించాలని ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్‌చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఎఐ), హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్, పంజాబ్ ప్రభుత్వాలకు నోటీసులు జారీచేసింది. 'ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్‌లలో మునుపెన్నడూ లేని రీతిలో కొండచరియలు విరిగిపడటం, వరదలను చూశాం. మీడియా కథనాల ప్రకారం వరదల్లో భారీ మొత్తంలో కలప ప్రవహిస్తున్నట్లు కనిపిస్తోంది. అక్రమంగా చెట్ల నరికివేత జరిగిందని అర్థం అవుతోంది. అందువల్ల ప్రతివాదులకు నోటీసులు జారీచేయండి' అని ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్ చెప్పారు. పిటిషనర్ అనామిక రాణా తరపున వాదనలు వినిపించేందుకు న్యాయవాదులు ఆకాష్ వశిష్ఠ, శుభం ఉపాధ్యాయ్‌లకు ధర్మాసనం తరువాయి 12లో

## ఎఫ్ఆర్ఎంబి నిధుల్లో మినహాయింపునివ్వండి

- తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అనుబంధ పెట్టుబడులకు ప్రత్యేక ఆర్థిక సహాయం చేయండి
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల విజ్ఞప్తి



ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్, దాని అనుబంధ పెట్టుబడులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందజేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఎఫ్ఆర్‌బిఎం నిధుల విషయంలో మినహాయింపు కోరారు. న్యూఢిల్లీలో గురువారం కేంద్రమంత్రిని వారు కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్ గురించి వివరించారు. సమగ్ర విద్యా విధానం కోసం అంచనా వేసిన ఆర్థిక వ్యయం రూ.30 వేల కోట్లు, ఇందులో 105 క్యాంపస్‌ల నిర్మాణానికి రూ.21 వేల కోట్లు, విద్యా రంగంలో అనుబంధ పెట్టుబడులకు రూ.9 వేల కోట్లు అంచనా వేశామన్నారు. ఈ అనుబంధ పెట్టుబడులలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక, వృత్తి విద్యా సంస్థలను బలోపేతం చేయడం, తెలంగాణ విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడానికి డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటి అంశాలు ఉన్నాయని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అనే రెండు సవాళ్లను పరిష్కరించడానికి ప్రవేశపెట్టిందే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అని, ఈ ప్రోగ్రాంను పరిశీలించి మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రిని వారు కోరారు. తెలంగాణ జనాభాలో ఎక్కువ మంది సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన సమూహాలకు చెందినవారున్నారని, ఎస్ఈఈపిఈసి డేటా ప్రకారం 56.33 శాతం మంది వెనుకబడిన తరగతులు, 17.43 శాతం మంది తరువాయి 2లో



## బిజెపిని గద్దె దించేందుకు ఏకమవుదాం

**సిపిఐ ఒడిశా రాష్ట్ర మహాసభల్లో డి.రాజా**

**భువనేశ్వర్:** సిపిఐ ఒడిశా రాష్ట్ర మహాసభలు గురువారం రాజధాని భువనేశ్వర్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. భారీ ర్యాలీతో, బహిరంగ సభతో మహాసభల వేదిక అరుణ శోభను సంతరించుకుంది. సభలో సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ బిజెపిని గద్దె దించేందుకు ఏకమవుదామని పిలుపునిచ్చారు. ప్రజల హక్కులు, జీవనోపాధి, ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం పోరాటాలను ఉధృతం చేయాలని వక్కాణించారు. బిజెపి కబంధ హస్తాల నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుకోవాలన్నారు. ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను తిప్పికొట్టాలని... రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని కాపాడుకోవాలని రాజా పిలుపునిచ్చారు. బీజేపీ దుష్పరిపాలనకు తెర దించేందుకు ప్రజలు ఏకం కావాలని, ఒడిశాలో నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించాలని వక్తలు పిలుపునిచ్చారు. సీనియర్ నాయకుడు విజయ్ జీనా బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్‌జీత్ కౌర్, పల్లబీ సేన్ గుప్తా, రామకృష్ణ పాండా, రాష్ట్ర కార్యదర్శి ఆశీష్ కనుంగో, సీనియర్ నేత నారాయణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు భారీ ర్యాలీని నిర్వహించారు.

## రోబోటిక్ టెక్నాలజీతో వరదలకు చెక్

- వరద నీటి కాలువల్లో పూడికతీత
- సర్కిల్ - 12 మెహిదిపట్నంలో ప్రయోగాత్మకంగా ప్రారంభం
- త్వరలోనే అన్ని సర్కిళ్లలో అమలుకు సన్నహాలు



ప్రజాపక్షం/హైదరాబాద్

వర్షాకాలంలో హైదరాబాద్ మహానగరంలో తరచుగా తలెత్తే వరదలు, ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు మహానగర పాలక సంస్థ (జిహెచ్ఎంసి) వినూత్నమైన రోబోటిక్ టెక్నాలజీని ఉపయోగించి డ్రెయిన్‌ల శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ నేతృత్వంలో సర్కిల్12లో ప్రారంభించారు. నగరంలో పెరుగుతున్న మౌలిక వసతుల నిర్వహణకు సాంకేతికతను జోడించి ఈ సమస్యకు ఒక శాశ్వత పరిష్కారాన్ని కనుగొనాలని జిహెచ్ఎంసి లక్ష్యంగా నిర్దేశించుకుంది. వరదనీటి కాలువల్లో చెత్తాచెదారం, పూడిక నిలిచిపోవడం వల్ల వర్షాకాలంలో నీళ్లు నిలిచిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటారు. ఈ సమస్యను అధునాతన సాంకేతికతతో పరిష్కరించాలని జిహెచ్ఎంసి నిర్ణయించింది. ఈ కొత్త విధానం ద్వారా మనుషులు దిగకుండానే డ్రెయిన్‌లను శుభ్రం చేయవచ్చు, దీనివల్ల కార్మికుల భద్రత కూడా పెరుగుతుంది. అధునాతన సిసిటివి కెమెరాలున్న రోబోటిక్ యంత్రాలు ఈ పనులను సమర్థంగా నిర్వహిస్తాయి. మెహిదిపట్నం ఎన్ఎండిసి జంక్షన్‌లో బుధవారం రాత్రి జరిగిన ఈ పైలట్ ప్రాజెక్ట్ పనులను చీఫ్ ఇంజనీర్ (నిర్వహణ) తరువాయి 2లో

## మణిపూర్‌లో త్రైపాక్షిక ఒప్పందం

- ప్రభుత్వంతో కుకీ-జో గ్రూపులు అవగాహన ఇకపై పరస్పర దాడులు,హత్యలకు పాల్పడకూడదు
- శిబిరాలు తరలింపు,ఆయుధాల స్వాధీనం
- హైవే-2 తెరిచేందుకు కెజెడ్‌సి నిర్ణయం

**వచ్చేవారం మణిపూర్‌లో మోదీ పర్యటన!**

**న్యూఢిల్లీ:** తెగలమధ్య హింసాకాండ,గృహదహనాలతో అట్టుడికిపోయిన మణిపూర్‌లో 27 నెలల తర్వాత శాంతి సాధన యత్నాల్లో భాగంగా ప్రధానమైన కుకీ-జో గ్రూపులమధ్య రాష్ట్ర ప్రభుత్వంతో త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. కేంద్ర హోంవ్యవహారాలశాఖాధికారుల సమక్షంలో ఒప్పందంపై గురువారం సంతకాలు జరిగాయి. మణిపూర్ ప్రాదేశిక సమగ్రతను కాపాడేందుకు, దానిని యదాతథంగా కొనసాగించేందుకు ఈ ఒప్పందంలో నిబంధనలు తరువాయి 12లో

## రెండు రోజుల్లో జిపిఒ సేవలు

**శుక్రవారం నియామకపత్రాలు అందజేత : మంత్రి పొంగులేటి**

ప్రజాపక్షం/హైదరాబాద్

రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో భాగంగా రెవెన్యూ సేవలను గ్రామ స్థాయి వరకు అందించేందుకు గ్రామపాలనాధికారుల (జిపిఒ) సేవలు ఒకటి, రెండు రోజుల్లో అందుబాటులోకి రానున్నాయి. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జిపిఒలకు నియామక పత్రాలను అందజేయనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార తరువాయి 2లో


చలో చండీఘడ్




భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)
25వ కాంగ్రెస్
21-25 సెప్టెంబర్, 1925
చండీఘడ్ (పంజాబ్)


(సిపిఐ మొదటి కాంగ్రెస్ – 6వ పేజీలో)

# ప్రపంచం
WORLD NEWS

## జమైకాలో వరుసగా మూడోసారి 'లేబర్‌పార్టీ' విజయం



**కింగ్‌స్టన్:** ఉత్తర అమెరికా కరేబియన్ సముద్ర ద్వీపదేశం జమైకాలో లేబర్‌పార్టీ నాయకుడు, ప్రధానమంత్రి ఆండ్రూ హోల్నెస్ వరుసగా మూడోసారి ఎన్నికల్లో విజయం సాధించారు. సామాన్యులు దారుణమవధ్య అవినీతి, అసమానతలు, ఆర్థిక సమస్యలతో అతలాకుతలమవుతున్న జమైకాలో గురువారం ఎన్నికల ప్రాథమిక ఫలితాలు వెలువడ్డాయి. అధికార లేబర్‌పార్టీకి 34 సీట్లు లభించాయి. ప్రతిపక్ష పీపుల్స్ నేషనల్ పార్టీ 28స్థానాలు దక్కించుకుంది. దేశంలో 20 లక్షలమంది అర్హులైన ఓటర్లు ఉన్నారు. సెనేట్‌లో ఉన్న మొత్తం 21స్థానాలకుగాను 13మందిని అధికారపార్టీ నాయకులు ఎంపిక చేస్తే మిగిలిన ఎనిమిదిమందిని ప్రతిపక్షం ఎంపిక చేసుకుంటుంది. లేబర్‌పార్టీ పాలనలో గతంకంటే హింస తగ్గింది. నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని, వేతనాలు పెంచుతామని లేబర్‌పార్టీ ప్రజలకు, కార్మికులకు హామీ ఇచ్చింది.

# చైనా విక్టరీ డే పరేడ్ చూశా

అమెరికాపై జిన్‌పింగ్ కుట్ర చేస్తున్నారు : ట్రంప్ ఆరోపణ
రష్యా-చైనా ఖండన

**వాషింగ్టన్ :** చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ రష్యా, ఉత్తర కొరియాలతో కలిసి అమెరికాపై కుట్ర చేస్తున్నారని డొనాల్డ్‌ట్రంప్ ఆరోపించారు. చైనా బీజింగ్ టియానన్‌మెన్ స్క్వేర్‌వద్ద జరిగిన 80వ వార్షికోత్సవ వేడుకలను తాను చూశానని ధృవీకరించారు. ట్రంప్ ఆరోపణలను రష్యాప్రభుత్వ కార్యాలయం క్రెమ్లిన్ కొట్టిపారేసింది. ట్రంప్ వ్యాఖ్యలు పరిహాసాస్పదంగా ఉన్నాయని, నవ్వుపుట్టిస్తున్నాయని తోసిపుచ్చింది. అమెరికాపై కుట్రచేసేంత వర్లేమీ తమ రెండు దేశాలమధ్య లేవని స్పష్టం చేసింది. బుధవారం బీజింగ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన చైనా 80వ విజయోత్సవ వేడుకల గురించి అంతకు ముందురోజు పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో ట్రంప్ ఎలాంటి వ్యాఖ్యలూ చేయలేదు. ఆ తర్వాత తన సొంత ట్రూత్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, రెండో ప్రపంచయుద్ధం ముగింపు దశలో మద్దతు ఇచ్చిన అమెరికాకు చైనా ఎలాంటి క్రెడిట్ ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రష్యా, ఉత్తర కొరియా దేశాల నాయకులు పుతిన్, కిమ్ సహా ఇతర దేశాల నాయకుల సమక్షంలో చైనా ప్రదర్శించిన ఆయుధ,సైనికశక్తిని తాను పట్టించుకోవడంలేదని, తనకు అదేమీ ఆందోళన కలిగించలేదని అన్నారు. పుతిన్, కిమ్‌లతో కలిసి జిన్‌పింగ్ అమెరికాపై కుట్ర చేస్తున్నారన్నారు. "మీరు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నందువల్ల వారికి (పుతిన్,కిమ్) కూడా నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయండి" అని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. బీజింగ్‌కు వేలమైళ్ళదూరంలో వేరే ఖండంలో ఉన్న ట్రంప్ చైనా సైనిక బలప్రదర్శన పరేడ్‌పై పూర్తి దృష్టి పెట్టారు. ఇదే విషయం ఆయన సోషల్ మీడియాలో చెబుతూ, "నేను ఈ పరేడ్‌ను చూశానని వారు (చైనా) ఆశపడ్డారు, నేను ఈ పరేడ్ చూశాను" అని మాత్రమే చెప్పారు. ఆయన పరేడ్‌పై ఎలాంటి వర్ణనలూ చేయలేదు. గడచిన వంద సంవత్సరాలుగా అమెరికా మద్దతుతో కొనసాగిన ఆధిపత్యానికి విరుద్ధంగా మరో సరికొత్త ప్రపంచశక్తి ఎదుగుతోంది" అని ఈ సందర్భంగా అమెరికా మీడియా వ్యాఖ్యానించింది. చైనాలో ఈనెల మూడోతేదీ జరిగిన జపాన్ ఫాసిజంపై విజయోత్సవ వేడుకలకు ఉత్తర కొరియా, రష్యా అధ్యక్షులను ఆహ్వానించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఆగస్టు 31వ తేదీ నుండి వరుసగా నాలుగురోజులపాటు చైనాలో పలుదేశాల నాయకులు ఎస్‌సిఓ సదస్సులో, చైనా 80వ విజయోత్సవ వేడుకల్లో పాల్గొని సందడి చేయడం అమెరికాకు కంటగింపుగా మారింది. ఇప్పటికే అన్నిదేశాలపై సుంకాలభారాలు మోపి భారత్ సహా అనేకదేశాలను ట్రంప్ దూరం చేసుకుంటున్నారని స్వదేశంలోనే ట్రంప్ ఎదురుగాలి మొదలైంది. వారం క్రితం చేసిన ఒక సర్వేలో ట్రంప్ సుంకాలు, వలస విధానాన్ని 60 శాతం ప్రజలు వ్యతిరేకించారు. ఎన్నికల తర్వాత పదవీకాల ఆరంభంలో ట్రంప్‌కు ఈ విషయాల్లో ప్రజా



నుకూలతశాతం ఇప్పటికంటే తలక్రిందులుగా ఉండేది. అమెరికా అపీల్స్ కోర్టు కూడా ఇటీవల ట్రంప్‌కు ఇష్టానుసారంగా దేశాలపై సుంకాలు విధించే న్యాయపరమైన హక్కులేదని స్పష్టం చేసింది. దీనికితోడు సుప్రీంకోర్టులో ఈ తీర్పును సవాలు చేయడానికి, తాత్కాలికంగా ఈ సుంకాలను కొనసాగించడానికి కూడా వెలుసుబాటు కలిగించింది. కానీ ట్రంప్ మాత్రం విదేశీ శక్తులు ఇచ్చిన ప్రోత్సాహంతోనే కోర్టులో తనపై కేసులు విచారణకు వచ్చాయని విమర్శించారు.

**దౌత్యబంధాల వృద్ధికి తృతీయపక్షాన్ని లక్ష్యంగా చేసుకోం : చైనా వివరణ**

ప్రపంచదేశాలతో దౌత్యసంబంధాలను వృద్ధి చేసుకోవడానికి మూడోపక్షాన్ని తామెప్పుడూ లక్ష్యంగా పెట్టుకోబోమని చైనా ప్రభుత్వం వివరణ ఇచ్చింది. రష్యా, ఉత్తర కొరియాలతో కలిసి చైనా తమ దేశంపై కుట్ర చేస్తోందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్‌ట్రంప్ చేసిన విమర్శలపై చైనా విదేశాంగమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి గుయో జియాకున్ స్పందించారు. బీజింగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, జపాన్ దురాక్రమణకు వ్యతిరేకంగా చైనా ప్రజాప్రతిఘటన విజయం, ఫాసిస్టు వ్యతిరేక ప్రపంచ విజయం 80వ వార్షికోత్సవాలలో జరిగే వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు పలుదేశాల నాయకులను చైనా ఆహ్వానించిందని ఆయన వివరణ ఇచ్చారు. గతచరిత్రను జ్ఞాపకం చేసుకోవడానికి, ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకోవడానికి, శాంతిని మళ్ళీ వెలికితీసేందుకు వీలుగా శాంతికాముక దేశాలను, ప్రజలను ఈకార్యక్రమంలో పాల్గొనవల్సిందిగా ఆహ్వానించాం తప్ప, ఇతర దేశాలతో సంబంధాలు వృద్ధి చేసుకోవడానికి తృతీయపక్షాన్ని ఏనాడూ చైనాదేశం లక్ష్యంగా చేసుకోదని జియాకున్ వివరణ ఇచ్చారు.

**పెంటగాన్ కేంద్రం పునర్వ్యవస్థీకరణ...** ఆసియాలో అగ్రదేశాలు మూడూ ఒకే వేదిక మీదకు చేరడంతో ట్రంప్‌లో భయం ఏర్పడింది. అమెరికా రక్షణవ్యూహాలలో మార్పులు తీసుకురావాల ని పెంటగాన్‌లోని సైనిక ప్రధాన కార్యాలయానికి ఆదేశాలు జారీచేశారు. అమెరికా రక్షణమంత్రి పీటర్ హెగ్సెత్ కూడా ఈవిషయం ధృవీకరించారు. ఐతే ఇవేమీ యుద్ధ సన్నాహాలు కాదని, వ్యవస్థీకృతమైన ఆధునిక మార్పులకు సంబంధించినవేనని చెప్పారు. పెంటగాన్ కేంద్రం వైఖరి ప్రపంచంలో అన్నిదేశాల పట్ల ఒకేవిధంగా ఉంటుందన్నారు.


## ట్రంప్ ప్రపంచాన్ని ఉద్ధరించడానికి రాలేదు

రష్యా దౌత్యవేత్త జఖరోవా విమర్శ



**మాస్కో:** డోనాల్డ్‌ట్రంప్ ప్రపంచాన్ని కాపాడటానికి రాలేదని, పీకల్లోతు ఆపదల్లో కూరుకుపోయిన అమెరికాను కాపాడుకోవడానికే వచ్చాడని రష్యా విదేశీ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా విమర్శించారు. 'టాస్' వార్తా సంస్థకు గురువారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ ఇంతకు ముందు అమెరికాలో మనం ఒక నాయకుణ్ణి చూశాం, బరాక్ ఒబామా...ఆయనకు ఉచితంగా నోబెల్ బహుమతి లభించింది లేదా బహుమతికి నోబెల్ లభించింది, అందువల్ల ఆయన ప్రపంచ వ్యవహారాల్లో జోక్యం చేసుకుని ఇష్టానుసారంగా పడకూడదు, ఆయనకు ప్రపంచ రాజకీయాలపై ఎలాంటి అవగాహన లేదన్న విషయం వారికి తెలుసోలేదో లేక పోతే డ్రాగన్ శాంతిబహుమతీయడం మంచిదని ఆయన ముందుగానే అనుకున్నారోగానీ ఆ తర్వాత ఇప్పుడు ట్రంప్ వచ్చారు, నిజంగా అమెరికా పరిస్థితి చాలా దయనీయంగా ఉంది, వారి ఆర్థిక పరిస్థితి చూస్తే ఈ విషయం అర్థం అవుతుంది, దీని గురించి ఇంకా ఎక్కువగా మాట్లాడాల్సిన అవసరం లేదు, అందుకే ట్రంప్ అమెరికాను కాపాడుకోవడానికే వచ్చాడు, అదే ఆయన ప్రధానమైన బాధ్యత తప్ప ప్రపంచ వ్యవహారాలను చక్కబెట్టడంకాదు" అని మరియా జఖరోవా అన్నారు. ఫిలడెల్ఫియా, డెట్రాయిట్‌లోనే కాదు, ఇప్పుడు లాస్‌ఏంజెల్స్‌లో కూడా వీధుల్లో ప్రజలు మరణిస్తున్నారు, ఇది అతిశయోక్తితో చెప్పిన విషయం కాదు, ఆ ఫుటేజ్ నేను చూశాను, ఇప్పటికే ఈ విషయమేదో నేను చాలాసమయం కేటాయించా, దీనిపై నా అభిప్రాయం కూడా జోడిస్తా, అధికారంలోకి వచ్చాక ట్రంప్ ఉక్రెయిన్‌లో యుద్ధ నివారణను ప్రధాన ఎజెండాగా ప్రకటించారు. ఉక్రెయిన్ పరిస్థితులను కూడా ఆయన చక్కబెడుతున్నారు, ఆంక్షలు విధించడం, భౌతికంగా ఆయుధ దాడులు చేయడం, వస్తువిధింపులు వంటి చర్యలన్నీ ప్రజాస్వామ్యరక్షణ చర్యలుగా, పెద్ద సాహసోపేత చర్యలుగా మారాయి" అని సమయోచితంగా జఖరోవా ట్రంప్‌పై తీవ్ర విమర్శలు చేశారు. వ్లాదివోస్టోక్‌లో బుధవారం నుండి నాలుగు రోజులపాటు జరుగుతున్న ఈస్ట్రన్ ఎకనామిక్ ఫోరం సదస్సులో అమె పాల్గొంటున్నారు. 70 దేశాల నుండి 4,700 ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారు.

## థాయ్‌లాండ్‌లో రాజకీయ అనిశ్చితి



**బ్యాంకాక్ :** థాయ్‌లాండ్‌లో రాజకీయ అనిశ్చితి ఏర్పడింది.అధికార ఫూథాయ్ పార్టీ కొత్తగా ఎన్నికలు జరపాలని కోరుతుండగా, ప్రతిపక్షం వ్యతిరేకిస్తున్నది. ప్రధానమంత్రి పేటోంగ్‌టార్న్ కోర్టు తీర్పుతో పదవీచ్యుతురాలు కావడంతో దేశంలో పాలనాశూన్యత భర్తీ చేసేందుకు తిరిగి ఎన్నికలు నిర్వహించాలని ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం థాయ్‌లాండ్ రాజుకు విజ్ఞప్తి చేసింది. పార్లమెంటును రద్దుచేయాలని కోరింది. ఐతే ప్రతిపక్షాలు ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయి. ఈనేపథ్యంలో అధికార ఫ్యూథాయ్ పార్టీ 77 ఏళ్ళు వయసుగల మాజీ అటార్నీ జనరల్ చైకాసెమ్‌ను తాత్కాలిక ప్రధానమంత్రి పదవి కోసం రంగంలోకి దింపింది. చైకాసెమ్ గనుక తాత్కాలిక ప్రధానమంత్రిగా గెలిచి ఎన్నికైతే దేశంలో అనివార్యంగా తిరిగి ఎన్నికలు జరుపుతామని శపథం చేసింది. ప్రధాన ప్రతిపక్షం పీపుల్స్‌పార్టీ నాయకుడు నట్టహఫోంగ్ మాట్లాడుతూ అధికారపార్టీ రెండేళ్ళపాలనలో విఫలమైందని విమర్శించారు. భూమ్‌జైథాయ్ పార్టీ నాయకుడు అనుతిన్ ఛర్న్‌విరకుల్‌ను కొత్త ప్రధానమంత్రిగా నియమించాలని అతిపెద్ద ప్రతిపక్ష పీపుల్స్‌పార్టీ చట్టసభ సభ్యులు కోరుతున్నారు. మరోవైపు పార్లమెంటును రద్దు చేయాలని అధికార ఫ్యూథాయ్ పార్టీ తాత్కాలిక ప్రభుత్వం రాజును కోరింది. ఐతే రాజు పార్లమెంటు రద్దుకు అంగీకరిస్తారా? లేక కొత్త ప్రధానమంత్రి ఎన్నికవైపు మొగ్గుచూపుతారా అనే విషయం ఇంకా తేలవలసి ఉంది. థాయ్‌లాండ్ రాజు మహా వజిరలోంగ్‌కోర్న్‌కు మాత్రమే పార్లమెంటును రద్దుచేసే అధికారం ఉంది.

# భూకంపంవల్ల 5 లక్షలమంది అఫ్గాన్లు నిరాశ్రయులు

బయటపడుతున్న మృతదేహాలు

**కాబూల్ :** అఫ్గానిస్థాన్‌లో సంభవించిన దారుణ భూకంపం తర్వాత నాలుగు రోజులుగా సహాయ బృందాలు కష్టపడి మృతదేహాలను వెలికి తీస్తున్నాయి. భూకంపం సంభవించిన ప్రాంతాలకు వెళ్ళడం కష్టంగా మారినప్పటికీ సహాయబృందాలు ఎలాగో అలా గగనమార్గంలో అక్కడకు చేరుకుని సహాయ చర్యలు కొనసాగిస్తున్నాయి. మరోవైపు ఐక్యరాజ్యసమితి శరణార్థ విభాగం అధిపతి ఫిలిప్పోగ్రాండీ ఎక్స్ వేదికగా ఒక పోస్టింగ్ పెడుతూ ఈభూకంపంవల్ల దాదాపు 5,00,000 మందిపైగా నిరాశ్రయులైనట్లు తెలియజేశారు. ఇంకా అనేకమంది శిథిల్లాలోనే చిక్కుకుని ఉన్నట్లు భావిస్తున్నామని ప్రపంచ ఆరోగ్యసంస్థ అధికారులు ప్రకటించారు. వీరిలో సజీవులకోసం ముందు గా అన్వేషణ జరుగుతోంది. సహాయబృందాలు కొండరాళ్ళను ఒక్కొక్కటిగా తొలగించి శిథిలాను బయటకు తీస్తున్నాయి. మృతదేహాలు మెల్లగా బయటకు తీస్తూ ఉండటంతో మృతులసంఖ్య మ రింతగా పెరిగే అవకాశం ఉంది. గురువారంనాటికి మృతులసంఖ్య 1470కి చేరుకోగా, గాయపడినవారి సంఖ్య కూడా 3,700కు పెరిగినట్లు తాలిబన్ అధికార వర్గాలు తెలియజేశాయి. నార్‌గర్హర్, లఘ్మన్ రాష్ట్రాలలో కూడా ప్రజలు అధికసంఖ్యలో గాయపడ్డారు. గడచిన ఆదివారం అర్ధరాత్రి దాటాక ఒంటిగంటకు 6.2 తీవ్రతతో సంభవించిన భూకంపం పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉన్న అఫ్గానిస్థాన్ కునార్ రాష్ట్రంలో తీవ్ర విధ్వంసం సృష్టించింది. వేలాదిఇళ్ళు ధ్వంసమయ్యాయి.



## రెండు రోజుల్లో జిపిఓ సేవలు

(మొదటి పేజీ తరువాయి)

పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను కూడా వచ్చేనెల మొదటి వారం నాటికి అందుబాటులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని జిపిఓ నియామకంతో నిలబెట్టుకున్నామని ఆయన తెలిపారు. సచివాలయంలో రెవెన్యూ అధికారులతో మంత్రి పొంగులేటి గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఓలుగా విధులు నిర్వహించేందుకు ఆసక్తి చూపిన విఆర్ఓ, విఆర్ఎలకు రెండు విడతల్లో నిర్వహించిన రాత పరీక్షల్లో 5,106 మంది ఎంపికయ్యారని వివరించారు. జిపిఓల రాకతో గ్రామస్థాయిలో ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత మెరుగైన సేవలు అందుతాయన్నారు. ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెబితే వినలేదనే అక్కసుతో విఆర్ఓ , విఆర్ఎ వ్యవస్థను రద్దు చేశారని, ఈ చర్యల వల్లన గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు రెవెన్యూ సేవలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. చారిత్రాత్మకమైన భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామని వివరించారు.రెవెన్యూ,సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతంతోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని, అందుకే దీనిని దృష్టిలో పెట్టుకుని సర్వే విభాగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. లైసెన్స్డ్ సర్వేయర్లకు మొదటి విడతలో 7వేల మందికి శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి అర్హత పరీక్ష నిర్వహించామని, 40 రోజుల పాటు నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ కూడా త్వరలో పూర్తిచేసుకోబోతున్నదని తెలిపారు. గత నెల 18వ తేదీ నుంచి రెండవ విడతలో మూడు వేల మందికి 21 జిల్లాల్లో శిక్షణ ప్రారంభిస్తామన్నారు.



## వరదలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

సహదేవ్ రత్నాకర్ స్వయంగా పరిశీలించారు.

**రోబోటిక్ డ్రైన్ క్లీనింగ్ ఎలా పని చేస్తుంది..**

ఈ సరికొత్త విధానంలో, అత్యాధునిక సిసిటివి కెమెరాలను అమర్చిన రోబోటిక్ యంత్రాలు ప్రధాన రోడ్ క్రాసింగ్‌లలోని డ్రైన్‌లను శుభ్రం చేస్తాయి. బుధవారం రాత్రి, మెహదీపట్నం ఎన్‌ఎమ్‌డిసి జంక్షన్‌లో చీఫ్ ఇంజనీర్ (నిర్వహణ) సహదేవ్ రత్నాకర్ ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ యంత్రాలు డ్రైన్‌లలోని అడ్డంకులను ఖచ్చితంగా గుర్తించి, వేగంగా వాటిని తొలగిస్తాయి. దీనివల్ల బురద, చెత్త వంటివి పేరుకుపోకుండా డ్రైనేజ్ వ్యవస్థ సామర్థ్యం పెరుగుతుంది.

**నగర ప్రజలకు భరోసా..**

ఈ రోబోటిక్ విధానం వల్ల కేవలం డ్రైన్‌ల శుభ్రత మాత్రమే కాకుండా, ప్రజలు, కార్మికుల భద్రతకు కూడా ప్రాధాన్యత లభిస్తుందని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. మ్యాన్‌హోల్స్‌లోకి దిగి శుభ్రం చేసే పద్ధతిలో కార్మికుల భద్రతకు ముప్పు ఉండేది. కానీ ఈ కొత్త టెక్నాలజీతో ఆ ప్రమాదం తొలగిపోతుంది. ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, జిహెచ్‌ఎంసి పరిధిలోని అన్ని సర్కిల్‌లలోనూ ఈ పద్ధతిని అమలు చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ సాంకేతిక పరిష్కారం వల్ల వర్షాల సమయంలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గి, ట్రాఫిక్ జామ్‌లు, లోతట్టు ప్రాంతాల ముంపు వంటి సమస్యలు చాలావరకు తగ్గుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది భవిష్యత్తులో నగర మౌలిక సదుపాయాల నిర్వహణలో ఒక ప్రధాన మార్పుకు నాంది పలుకుతుందన్నారు.

వరదల కారణంగా దెబ్బతిన్న పంటలు, వంతెనలు, రహదారులు, ప్రాజెక్టులను పరిశీలించేందుకు గురువారం కామారెడ్డి జిల్లా పర్యటన నిమిత్తం తాడ్వాయి మండలం ఎర్రపహేడ్‌కు హెలిప్యాడ ద్వారా చేరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంత్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఘనంగా స్వాగతం పలితాలు.

అనంతరం సిఎం రేవంత్ రెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ మండలంలో పర్యటించారు. ముందుగా లింగంపేట్ మండలం లింగంపల్లి ఖుర్ద్ వంతెన (కేకే వై హైవే)ను సందర్శించి, అక్కడ తాత్కాలిక మరమ్మతులు చేయడం కాకుండా శాశ్వత వంతెన నిర్మాణానికి అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన బుర్గిద్ద నందు రైతుల పొలాలను పరిశీలించి మహిళా రైతులతో మాట్లాడారు. పంట నష్టంపై రైతుల సమస్యలు వి ని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు

## అండగా ఉంటాం (మొదటి పేజీ తరువాయి)

పూర్తి స్థాయిలో సహాయం చేస్తుందని భరోసా ఇచ్చారు.

వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, పంటలు, చెరువులు, వాగుల పరిస్థితిని ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా పరిశీలించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ మొత్తం పరిస్థితిని సిఎం, మంత్రులకు వివరించారు. జి ఆర్ కాలనీలో వరద ప్రవాహం వల్ల దెబ్బతిన్న 100 కుటుంబాలకు 11,500 చొప్పున నష్ట పరిహారం చెల్లించినట్టు అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... విపత్తు సమయంలో పాలన యంత్రం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద నష్టపరిహారానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడిందన్నారు.

**తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం**

ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చామని, శాశ్వతపరిష్కా రం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారుల ను ఆదేశించామన్నారు. పంట పొలాల్లో ఇసుక మేటలు తొలగించుకునేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం అని తెలిపారు. భారీ వర్షాలకు నష్ట పోయిన రైతులకు పంట నష్టపరిహారం అందిస్తామన్నారు.

రోడ్డు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలన్నారు.



అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పంటనష్టం, గృహ నష్టం, రహదారులు దెబ్బతినడం, మౌలిక వసతుల పునరుద్ధరణకు సంబంధించిన కచ్చితమైన వివరాలు పూర్తిస్థాయిలో వరదనష్టాన్ని అంచనా వేయాలి అని ఆదేశించారు.

కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం వరద సాయంపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలు సమర్పించాలని సీఎం సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లాల కురిసిన భారీ వర్షాలు, వలన జరిగిన నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిఎం ముందు వివరించారు. ఈ సమావేశాలలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర సలహాదారు షబ్బీర్ అలీ, ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు, ఎస్పీ రాజేష్ చంద్ర, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మినహాయింపునివ్వండి (మొదటి పేజీ తరువాయి)

షెడ్యూల్ కులాలు, 10.45 శాతం మంది షెడ్యూల్ తెగల నుంచి ఉన్నారని వివరించారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో తెలంగాణ ఒకటయినప్పటికీ విద్యా, పోషకాహార రంగాలలో ఫలితాలు తక్కువగా ఉన్నాయని ఈ అసమానతలు తరతరాలుగా పేదరికాన్ని రూపుమాపనివ్వడంలేదని ఉప ముఖ్యమంత్రి వివరించారు. చాలా ఏళ్లుగా ప్రభుత్వాలు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ విద్యార్థుల కోసం పెద్ద సంఖ్యలో రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశాయని, ఈ సంస్థలు చాలా వరకు అద్దె ప్రాంగణాల్లో లేదా చిన్న భవనాల్లో నడుస్తున్నాయని, సమగ్ర మౌలిక సదుపాయాలు, విద్యా వనరులు లేకుండా పనిచేస్తున్నాయని మల్లు భట్టివిక్రమార్క కేంద్రమంత్రికి తెలియజేశారు. ఈ అంతరాలను పరిష్కరించడానికే.. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని రూపొందించిందన్నారు. దీంట్లో భాగంగా 105 అత్యాధునిక, సాంకేతికతఆధారిత రెసిడెన్షియల్ క్యాంపస్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఒక్కో స్కూల్లో 5 నుంచి 12 తరగతుల వరకు దాదాపు 2,560 మంది విద్యార్థులకు సేవలు అందించనున్నారు. ఈ పాఠశాలలు 2.7 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయని, అదే సమయంలో దాదాపు 5,250 పొరుగు ప్రభుత్వ పాఠశాలలకు మద్దతు ఇచ్చే కేంద్రాలుగా పనిచేస్తాయని, తద్వారా దాదాపు 4 లక్షల మంది విద్యార్థులకు పరోక్ష ప్రయోజనాలను అందిస్తాయని భట్టి విక్రమార్క వివరించారు. ఈ వనరులను సమీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం, అనుబంధ పెట్టుబడుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రయోజన కార్పొరేషన్ ద్వారా రుణాలు సేకరించాలని ప్రతిపాదిస్తోందని, ఈ రుణాలను రాష్ట్ర ఎఫ్‌ఆర్‌బిఎం పరిమితుల నుంచి మినహాయించాలని భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఇది సాధారణ ఖర్చు వినియోగం కంటే మానవవనరుల అభివృద్ధిలో దీర్ఘకాలిక మూలధన పెట్టుబడి అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ మినహాయింపు వెనుకబడిన వర్గాలకు నాణ్యత విద్య, పోషకాహారం అందించడానికి సహాయపడుతోందని భావిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బిసి పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

అన్ని సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. ఎస్ ఎల్ బి సి పనుల పునరుద్ధరణపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం హైదరాబాద్‌లోని తన నివాసంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటి పారుదల శాఖ సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్ సింగ్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అటవీ శాఖ అనుమతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సొరంగం పనుల కోసం కాంట్రాక్టు సంస్థ జెపి అసోసియేట్స్ అన్ని పరికరాలను సిద్ధం చేసుకోవాలని, కాంట్రాక్టు సంస్థ ఒక్క రోజు పనులు ఆలస్యం చేసినా ఒప్పుకోబోమన్నారు. సొరంగం తొవ్వకం లో సింగరేణి నిపుణుల సేవలను వినియోగించుకోవ్వాలని సిఎం సూచించారు. ఎస్ ఎల్ బి సి పనులకు నిరంతరాయం గా విద్యుత్ సరఫరా జరగాలని, ఎట్టి పరిస్థితుల్లో ఎస్ ఎల్ బి సి పూర్తి కావాలని, పనులు ఆగడానికి వీలు లేదని సిఎం సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.

## రూ.5018 కోట్లు (మొదటి పేజీ తరువాయి)

కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.' 2025 ఆగస్టు 25–28 మధ్య తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని, ముఖ్యంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వరదలు సంభవించి భారీ విధ్వంసం సృష్టించాయని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ జిల్లాల్లో మౌలిక సదుపాయాలకు తీవ్రమైన నష్టం వాటిల్లిందన్నారు. భారీ వర్షాలతో రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కంటే 25 శాతం అధికంగా నమోదు కాగా, ఎనిమిది జిల్లాల్లో 65 నుంచి 95 శాతం అదనపు వర్షపాతం నమోదైంది. వర్షాలు ఇంకా కొనసాగుతూనే ఉండటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు, పంటలు, పశువులు, మానవ ప్రాణాలు చోటుచేసుకుందని అని మంత్రులు వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం వనరులను సమీకరించి సహాయ చర్యలు చేపడుతుందని, ఏడు ఎన్‌డిఆర్‌ఎఫ్, 15 ఎస్‌టిఆర్‌ఎఫ్ బృందాలు, సుమారు 100 మంది సైనిక సిబ్బంది సహాయకార్యకలాపాలలో పాల్గొంటున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో ప్రాణనష్టాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించగలిగామని మంత్రులు పేర్కొన్నారు.అయితే, గత 72 గంటల్లో కురిసిన వర్షాల తీవ్రతతో రోడ్లు, రైల్వే ట్రాక్‌లు, కల్వర్టులు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా సాధారణ జీవన విధానానికి అంతరాయం ఏర్పడిందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలను స్వయంగా సందర్శించి నష్టాలను అంచనా వేయాలని, కేంద్ర ప్రభుత్వ బృందాన్ని తెలంగాణకు పంపాలని విజ్ఞప్తి చేశారు.ప్రాథమిక అంచనాల ప్రకారం ఇప్పటివరకు రాష్ట్రంలో 22 మరణాలు సంభవించాయని, పాడి పశువుల మరణాలు, గృహ నష్టాలు, పంట నష్టాల సర్వే కొనసాగుతోందని మంత్రుల బృందం కేంద్ర మంత్రికి వివరించారు. సర్వే పూర్తైతే మరింత నష్టం పెరిగే అవకాశాలున్నాయని తెలిపారు.

**గత ఏడాది నిధులను ఇప్పటి వరకు విడుదల కాలేదు :**

గత ఏడాది భారీ వర్షాల కారణంగా ఖమ్మం, పరిసర జిల్లాల్లో రూ.11,713 కోట్ల సహాయం కోరినా, ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం కేంద్ర మంత్రి అమిత్‌షాకు తెలిపారు. ఇప్పటీ వరకు కేవలం సాధారణ నిధులే విడుదల కావడంతో పునర్నిర్మాణంలో ఇబ్బందులు ఏర్పడ్డాయని వివరించారు. అందువల్ల గతంలో కోరిన రూ.11,713 కోట్లతో పాటు తాజా అంచనా రూ.5,018 కోట్లు మొత్తం రూ.16,732 కోట్లను కేంద్రం తక్షణమే విడుదల చేయాలనిరాష్ట్ర ప్రభుత్వ బృందం విజ్ఞప్తి చేసింది. దీంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించారని, త్వరలో కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందాన్ని తెలంగాణకు పంపి నష్టాలను అంచనా వేయిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

ఈ సమావేశంలో విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) అర్విండ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

**మౌలిక సదుపాయాల నష్టాలు**
**(ప్రాథమిక అంచనాల ప్రకారం)**

- రోడ్లు (ఆర్అండ్ బి) – రూ.785.59 కోట్లు.
- ఇంధన శాఖ (విద్యుత్) – రూ.40.73 కోట్లు.
- పంట నష్టం –రూ.236 కోట్లు
- నీటిపారుదల – రూ.655.70 కోట్లు
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ.377.43 కోట్లు
- వైద్య, ఆరోగ్య శాఖ – రూ.14.84 కోట్లు
- పశుసంవర్ధక శాఖ – రూ.10 కోట్లు
- మున్సిపల్ పరిపాలన – రూ.1025 కోట్లు
- అత్యవసర మరమ్మతులకు తక్షణ నిధుల అవసరం – రూ.1500 కోట్లు
- ఇతర శాఖలు, ప్రభుత్వ ఆస్తులు –రూ.300 కోట్లు
- గృహనిర్మాణ శాఖ – రూ.25 కోట్లు
- మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం – రూ.23.43 కోట్లు.
- **మొత్తం (ప్రాథమిక అంచనాలు)– రూ.5018.72 కోట్లు**



# జనరల్
STATE & REGIONAL NEWS

## యువతను మత్తులోకి దించేలా 'మద్యంపాలసీ'

మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : యువతను మద్యం మత్తులోకి దించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ మద్యం పాలసీ ఉన్నదని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదాయం పెంచుకునే విధంగా విచ్చలవిడిగా మద్యం షాపులకు అనుమతి ఇవ్వబోతున్నారని ఆరోపించారు. 'మైక్రో బ్రువరీ'ల ఏర్పాటు ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన నీరా పాలసీని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. యువతను మద్యం మత్తులో దించి, ఇచ్చిన హామీలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నించేతత్వాన్ని చంపేందుకు ప్రణాళిక వేస్తున్నారని మండిపడ్డారు. హరీష్ రావు, సంతోష్‌రావులు కెసిఆర్‌ను కంటికి రెప్పలా కాపాడుకున్నారని, కవిత ఆరోపణలు దురదృష్టకరమని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# పేదల పక్షపాతిగా 'సురవరం' చెరగని ముద్ర

సుధాకర్‌రెడ్డి ఆశయాలను కొనసాగించాలి

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ



ప్రజాపక్షం/కరీంనగర్ : పేద ప్రజల పక్షపాతిగా కమ్యూనిస్టు పోరాటాలతో సురవరం సుధాకర్ రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. కరీంనగర్‌లోని ఫిలిం భవన్‌లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అధ్యక్షతన సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గోల్కొండ పత్రికను స్థాపించిన సురవరం ప్రతాపరెడ్డి వారసత్వాన్ని సుధాకర్‌రెడ్డి కొనసాగించారని తెలిపారు. వందల ఎకరాల భూములను పేదవర్గాలకు దారాదత్తం చేసిన త్యాగాల కుటుంబమని కొనియాడారు. విద్యార్థి దశలోనే ఏఐఎస్‌ఎఫ్ నాయకునిగా ప్రస్థానం సాగించిన సురవరం సుధాకర్ రెడ్డి అంచెలంచెలుగా రాష్ట్ర, జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. కరువు ప్రాంతమైన హుస్నాబాద్‌లో అనేక పోరాటాల్లో ముందున్నారని, కమ్యూనిస్టు పార్టీ అంటేనే పేదల పక్షపాతి అని ఆయన రుజువు చేశారని తెలిపారు. 2017లో పుదుచ్చేరి జాతీయ మహాసభలో ఫాసిస్టు, నియంతృత్వ, మతోన్మాద బిజెపి అని ఆనాడే సుధాకర్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారన్నారు. 2జి స్పెక్ట్రమ్, 77వేల కోట్ల నల్లధనాన్ని స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న విషయాన్ని పార్లమెంటులో ప్రశ్న లేవనెత్తడంతోనే వెలుగులోకి వచ్చాయని గుర్తు చేశారు. సమాజహితం కోసం పనిచేసిన సురవరం మాజీ ఎమ్మెల్సీ నారదాసు రాజకీయంలో సంపద కోసం కాదు సమాజ హితం కోసం అని భావించి ప్రజల పక్షాన సిపిఐ ఆధ్వర్యంలో బలమైన పోరాటాన్ని సురవరం సుధాకర్ రెడ్డి కొనసాగించిన గొప్ప మానవతావాది అని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు అన్నారు. ఆస్తిని, దేహాన్ని దారాత్తం చేసిన గొప్ప కమ్యూనిస్టు మానవతావాది అన్నారు. తెలంగాణ ఉద్యమానికి సురవరం నైతిక మద్దతు ఇచ్చిన తర్వాతనే మిగిలిన పార్టీలు మద్దతు పలికాయని గుర్తుచేశారు.

**కమ్యూనిస్టు పార్టీలకు సురవరం ఒక వరం :**

భారత కమ్యూనిస్టు పార్టీకి సురవరం సుధాకర్ రెడ్డి ఒక వరం లాంటి వారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ అన్నారు. సుధాకర్ రెడ్డి 83 సంవత్సరాల జీవితంలో శ్రామిక, పేద, బడుగు వర్గాల హక్కుల సాధనకై అనేక పోరాటాలు చేశారన్నారు. తుది శ్వాస వరకు పార్టీ సైద్ధాంతికంగా సలహాలు, సూచనలు ఇస్తూ నిబద్ధతగల కమ్యూనిస్టుగా పనిచేశారన్నారు.

**సురవరం ఆశయ సాధనకు కృషి : ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి**

సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సీనియర్ కాంగ్రెస్ నేత, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. సురవరం సుదాకర్‌రెడ్డి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. పేద ప్రజల కోసం పని చేసే సిపిఐ పార్టీకి బాసటగా ఎల్లప్పుడూ ఉంటానని పేర్కొన్నారు.

**కమ్యూనిస్టుల ఐక్యంతోనే హక్కుల సాధన : సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి**

కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా ఉంటే హక్కులను సాధించుకోవచ్చని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి అన్నారు. ఎన్నో ఆటుపోట్ల ఎదుర్కొంటున్న తరుణంలో సురవరం పార్టీకి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. కమ్యూనిస్టులు గొప్ప మానవతావాదులని పేర్కొన్నారు. కమ్యూనిజం కనుమరుగు కాలేదన్నారు. సైద్ధాంతిక వ్యతిరేకి బిజెపిని ఎదుర్కోవాలని, దోపిడీ లేని అసమానతలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలన్నారు.

**పేద ప్రజల గొంతు సురవరం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

పేద ప్రజల, పీడిత వర్గాల గొంతుకగా సురవరం సుధాకర్ రెడ్డి నిలిచారని పంజాల శ్రీనివాస్ అన్నారు. ప్రజాపోరాటాలలో పార్లమెంటరీ వ్యవస్థలను పేద ప్రజల పక్షాన నిలబడి నిబద్ధతగల కమ్యూనిస్టుగా పోరాడారని పేర్కొన్నారు. కమ్యూనిస్టుగా ఎదిగిన విధానం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. విద్యుత్‌పోరాటం, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, కరీంనగర్‌తోనూ ఆయనకు ప్రత్యేక అనుబంధముందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహ విప్లవ గేయాలు ఆలపించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మి, బత్తుల బాబు, నాగెల్లి లక్ష్మారెడ్డి, పిట్టల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉమ్మెంతల రవీందర్‌రెడ్డి, బండ రాజిరెడ్డి, గోవిందుల రవి, చొక్కల్ల శ్రీశైలం, పైడిపల్లి రాజు, చాడ శ్రీధర్ రెడ్డి, అందె చిన్న స్వామి, న్యాలపట్ల రాజు, బీర్ల పద్మ, కొట్టె అంజలి, బామండ్లపల్లి యుగేందర్, మచ్చ రమేష్, రామారపు వెంకటేష్, దొనికెన అనిల్, కాంతాల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కనిపించే దేవుడు వైద్యుడు


రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



ప్రజాపక్షం/సంగారెడ్డి : గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారని, ఆ పరిస్థితి మార్చేందుకే ప్రభుత్వ ఆసుపత్రులు, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని రూ.186 కోట్లతో నిర్మించిన సంగారెడ్డి మెడికల్ కళాశాల నిర్మించడం జరిగిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. కనిపించే దేవుడే వైద్యుడని మన పురాణ ఇతిహాసాలు చెబుతున్నాయని (వైద్యో నారాయణో హరి) రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డిలో రూ.273,4 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 500 పడకల సామర్థ్యం గల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులతో కళాశాల ఆడిటోరియంలో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైద్య వృత్తికి ఎందో పవిత్రమైన వృత్తిగా ప్రజలు భావిస్తారని, వైద్యుడిని దేవునితో సమానంగా చూస్తారని మంత్రి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో గతంలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులపాలు అయ్యేవారని, ఆలాంటి పరిస్థితిని మార్చేందు కోసం ప్రభుత్వం వైద్య శాలలను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నాణ్యమైన వైద్య విద్యను విద్యార్థులకు అందజేయడం కోసం ప్రభుత్వం ఎన్ని కోట్లయినా ఖర్చు చేయడానికి సిద్ధంగాఉందని, వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని మంత్రి అన్నారు. సంగారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రభుత్వం అధునాతన వసతులతో కూడిన 50 పడకల క్రిటికల్ కేర్ వార్డును ప్రారంభించింది అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల్లో గుర్తింపు పొందాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లా నుండి ఒక్క రోగి కూడా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు వెళ్ల కుండా స్థానికంగా చికిత్స అందించేలా రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలుసంగారెడ్డి వైద్య కళాశాల ఆసుపత్రులో అందేలా అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎమ్మెల్యేలు చింతాప్రభాకర్, డా.సంజీవరెడ్డి, మాణిక్‌రావు, ఎంపి రఘునందన్‌రావు సురేష్ షెట్కార్ హెల్త్ సెక్రటరీ డా.క్రిస్టినా, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రకాష్‌రావు, వైద్య కళాశాల అధికారులు, వైద్యశాఖాధికారులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎసిబి వలలో మత్స్యశాఖ అధికారిణి

లంచం తీసుకుంటూ పట్టుబడిన చరిత



ప్రజాపక్షం/నల్లగొండ : జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. చరిత రెడ్డి 20వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు గురువారం హెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్‌పి జగదీష్ చందర్ తెలిపిన వివరాల ప్రకారం ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీకి కొత్త సభ్యుల అనుమతుల కోసం మత్స్య శాఖ అధికారి చరిత రెడ్డి 70వేల రూపాయలు డిమాండ్ చేయగా 50 వేలు ఒప్పందం కుదిరించుకొని ఫిర్యాదుదారుడు ఏసీబీ శాఖను సాంప్రదించడంతో మత్స్యశాఖ అధికారి 20వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుబడి చేసి ఆమెను అరెస్టు చేయడం జరిగిందన్నారు. మత్స్యశాఖ కార్యాలయంలో తో పాటు వారి నివాసంలో కూడా సోదాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేసినట్లయితే వెంటనే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు.అదేవిధంగా వాట్సాప్ , ఫేస్ బుక్ తెలంగాణ ఏసీబీ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు.ఫిర్యాదు చేసిన వారి పేర్లు రహస్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# అన్ని రంగాల్లో ఆకాశమే హద్దుగా మహిళలు ఎదుగాలి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి




ప్రజాపక్షం/హైదరాబాద్ : అన్ని రంగాలలో ఆకాశమే సరిహద్దుగా మహిళలు ఎదగాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. ఇందుకు మహిళలు వేసే ప్రతి అడుగులోను ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు. హైదరాబాద్ మెహదీపట్నంలో గురువారం సెయింట్ ఆన్స్ కళాశాల ప్రాంగణంలో మంత్రి ఇన్క్యుబేసిన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇది మహిళా పక్షపాత ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తోందన్నారు. ఇన్క్యు బేసిన్ కేంద్రాలు ఆర్థిక వ్యవస్థలకు వెన్నుముఖగా నిలబడతాయాన్నారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యారంగం పరిశ్రమలతో కలసి ఏర్పాటు చేస్తే ప్రపంచ స్థాయిలో వారికి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. ఈ ప్రక్రియలో మహిళలు అగ్రభాగాన ఉండాలని ఆయన చెప్పారు. జనాభాలో సగభాగంలో ఉన్న మహిళలు భాగస్వామ్యం లేకపోతే ఎంతో సామర్థ్యాన్నీ కొల్పోపోయినవారమౌతన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలకు సెయింట్ ఆన్స్ ప్రారంభించిన ఇన్క్యుబేసిన్ ఫౌండేషన్ మార్గదర్శనంగా మారనుందన్నారు. హెల్త్ కేర్, విద్య, గ్రామీణాభివృద్ధి డిజిటల్ రంగాల అభివృద్ధిలకు దోహదపడుతుందన్నారు.

తెలంగాణా ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తోందని ఆయన చెప్పారు. సెయింట్ ఆన్స్ పాఠశాలలు,కళాశాలల అధ్యక్షురాలు మదర్ అంతోనమ్మ, హైదరాబాద్ ప్రావిన్స్ పాఠశాల విద్యా సంస్థలకు చెందిన డాక్టర్ సిస్టర్ ఎ.విజయ రాణి, ఎన్.ఐయంఎస్ యంఇ డైరెక్టర్ డాక్టర్ విజయ ఏరండి, టి.హబ్ సిఇఓ సీత పల్లచోల్ల, ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం నారాయణరెడ్డి పాల్గొన్నారు.

---

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
**ఫారం-VII**
(చట్టం 30/2013 యొక్క సెక్షన్-19(1) మరియు రూల్ - 25 యొక్క సబ్‌రూల్ (1) ప్రకారం)
**డిక్లరేషన్**

**భూ.సే.అ.&ఆర్.డి.ఓ., కోరుట్ల ఫైల్. నెం.E/32-2/2023 తేది: 21.08.2025**
**జిల్లా కలెక్టర్, జగిత్యాల ఫైల్ నెం.G1/292-2/2023 తేది: 01.09.2025**

జగిత్యాల జిల్లా, కోరుట్ల డివిజన్, ఈ దిగువ షెడ్యూల్ నందు చూపబడిన కథలాపూర్ మండలంలోని పోతారం గ్రామంలోని భూమి విస్తీర్ణం **ఎ.24.17గు.** భూమి, ప్రజా ప్రయోజనార్థమే అనగా రుద్రంగి ట్యాంక్ (కలికోట సూరమ్మ చెరువు), శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ స్టేజ్ -II ఫేజ్ -1 కెనాల్ నెట్‌వర్క్ ప్యాకేజీ-II వరకు ఎడమ ప్రధాన కాలువ కి.మీ. 2.225 నుండి కి.మీ. 3.550 నిర్మాణం కోసం చేయుట మరియు ఇతర పనుల కొరకు అవసరమున్నదని, తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, జగిత్యాల గారు భావిస్తున్నారు.

కావున జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని పోతారం గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణం మొత్తం **ఎ. 24.17 గు.** భూమి వివరములు, ఈ క్రింద చూపిన వానిని భూసేకరణ పనులు ప్రారంభ నిమిత్తం పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్ జారీ చేయనైనది.

**షెడ్యూల్**

గ్రామము: పోతారం మండలం: కథలాపూర్ జిల్లా: జగిత్యాల

| క్ర. సం. | సర్వే నెం. | | | | ఆసక్తి గల వ్యక్తుల పేరు & వివరాలు | సరిహద్దులు | | | | చెట్లు / నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | | | 8 |
| 1 | 24ఆ/2/1 | పట్టా | ఖుష్కి | 0.24 | సిరికొండ గంగు భర్త శంకరయ్య | VB | 33 | 30 | 25 | మామిడి చెట్లు (16) |
| 2 | 24ఆ/1/1 | పట్టా | ఖుష్కి | 0.23 | సిరికొండ రాజారాం తండ్రి బాలయ్య | VB | 33 | 30 | 25 | |
| 3 | 27ఊ/3 | పట్టా | ఖుష్కి | 0.39 | పెండెం గణేష్ తండ్రి చిన్న గంగారాం | 26 | 25 | 32 | 31 | |
| 4 | 31ఇ | పట్టా | ఖుష్కి | 0.13 | పెంటల చిన్న కొమురయ్య తండ్రి రాజం | 19 | 32 | 25 | 37 | |
| 5 | 31ఉ/1 | పట్టా | ఖుష్కి | 0.13 | అన్నారపు నర్సయ్య తండ్రి భూమయ్య | 19 | 32 | 25 | 37 | |
| 6 | 32అ/1 | పట్టా | ఖుష్కి | 0.22 | అంబటి భూమయ్య తండ్రి లింగయ్య | 31 | 33 | 25 | 34 | మామిడి చెట్లు(43), నిమ్మచెట్లు (04), పైప్‌లైన్, డ్రిప్ పైప్ |
| 7 | 32అ/3 | పట్టా | ఖుష్కి | 1.05 | అరికిల్ల దేవయ్య తండ్రి గంగారం | 31 | 33 | 25 | 34 | |
| 8 | 32అ/2 | పట్టా | ఖుష్కి | 0.21 | అంబటి లక్ష్మి భర్త దేవయ్య | 31 | 33 | 25 | 34 | |
| 9 | 32ఆ/2 | పట్టా | ఖుష్కి | 0.38 | గొల్లపెల్లి గంగా రాజం తండ్రి రాజం | 31 | 33 | 25 | 34 | బోర్‌వెల్ |
| 10 | 32ఆ/1 | పట్టా | ఖుష్కి | 0.13 1/2 | పెంటాల చిన్న కొమరయ్య తండ్రి రాజ | 31 | 33 | 25 | 34 | |
| 11 | 32ఇ | పట్టా | ఖుష్కి | 1.12 | పెంటాల చిన్న కొమరయ్య తండ్రి రాజం | 31 | 33 | 25 | 34 | |
| 12 | 33/2 | పట్టా | ఖుష్కి | 2.00 | సిరికొండ గంగు భర్త శంకరయ్య | 32 | VB | 27 | 32 | మామిడి చెట్లు (213), పైప్‌లైన్, డ్రిప్ పైప్ |
| 13 | 33/3/1 | పట్టా | ఖుష్కి | 0.20 | సిరికొండ గంగు భర్త శంకరయ్య | 32 | VB | 27 | 32 | |
| 14 | 34ఆ/2 | పట్టా | ఖుష్కి | 0.25 | నక్క బొందయ్య తండ్రి రాజయ్య | 37 | 34 | 32 | 37 | |
| 15 | 34ఇ/2 | పట్టా | ఖుష్కి | 0.03 | నక్క బొందయ్య తండ్రి రాజయ్య | 37 | 34 | 32 | 37 | |
| 16 | 34ఉ/2 | పట్టా | ఖుష్కి | 0.25 | నక్క బొందయ్య తండ్రి రాజయ్య | 37 | 34 | 32 | 37 | |
| 17 | 35ఇ | పట్టా | ఖుష్కి | 0.22 | నక్క బొందయ్య తండ్రి రాజయ్య | 30 | 32 | 34 | 65 | |
| 18 | 35ఉ | పట్టా | ఖుష్కి | 0.18 | బండ దేవయ్య తండ్రి రాజమల్లు | 30 | 32 | 34 | 65 | బోర్‌వెల్ (01) |
| 19 | 35ఈ/1 | పట్టా | ఖుష్కి | 0.06 | ఉంబరవేణి పెద్ద రాజయ్య తండ్రి రాజ మల్లు | 30 | 32 | 34 | 65 | పాతబావి |
| 20 | 35ఈ/2 | పట్టా | ఖుష్కి | 0.06 | ఉంబరవేణి పెద్ద రాజయ్య తండ్రి రాజ మల్లు | 30 | 32 | 34 | 65 | పైప్‌లైన్ |
| 21 | 35ఈ/3 | పట్టా | ఖుష్కి | 0.12 | ఉంబరవేణి పెద్ద రాజయ్య తండ్రి రాజ మల్లు | 30 | 32 | 34 | 65 | |
| 22 | 35ఊ/1 | పట్టా | ఖుష్కి | 1.00 | బండ మల్లేశం తండ్రి రాజమల్లయ్య | 30 | 32 | 34 | 65 | |
| 23 | 60ఈ/4 | పట్టా | ఖుష్కి | 0.01 1/2 | ఉంబరవేణి మహేష్ తండ్రి రాజన్న | 73 | 72 | 61 | 75 | |
| 24 | 62అ/1 | పట్టా | ఖుష్కి | 0.03 | ఉంబరవేణి మహేష్ తండ్రి రాజన్న | 60 | 64 | 63 | 61 | |
| 25 | 64ఆ | పట్టా | ఖుష్కి | 0.24 | అంబటి లక్ష్మి భర్త దేవయ్య | 72 | 65 | 65 | 69 | |
| 26 | 64ఇ | పట్టా | ఖుష్కి | 0.07 | సిరికొండ రాములు తండ్రి నారాయణ | 72 | 65 | 65 | 69 | |
| 27 | 65ఉ/4 | పట్టా | ఖుష్కి | 0.11 | తొట్ల లింగం తండ్రి హన్మంతు | 64 | 47 | 36 | 53 | |
| 28 | 65ఇ/1 | పట్టా | ఖుష్కి | 0.34 | నాగెల్లి కేశవ్ తండ్రి మల్లయ్య | 64 | 47 | 36 | 53 | బోర్‌వెల్ (01), బావి(01), గుడి(01), నిమ్మచెట్లు(01), టేకుచెట్లు (01), పైప్‌లైన్ |
| 29 | 66ఊ | పట్టా | ఖుష్కి | 0.14 | గుగ్గిళ్ల మల్లయ్య తండ్రి రాజ లింగం | 67 | 65 | 37 | 65 | బోర్‌వెల్ (02), పైప్‌లైన్ |
| 30 | 66ఉ/2 | పట్టా | ఖుష్కి | 0.27 | గుగ్గిళ్ల మల్లయ్య తండ్రి రాజ లింగం | 67 | 65 | 37 | 65 | |
| 31 | 66ఉ/1 | పట్టా | ఖుష్కి | 0.13 | చల్లం లక్ష్మి భర్త వెంకటయ్య | 67 | 65 | 37 | 65 | |
| 32 | 66ఆ/2 | పట్టా | ఖుష్కి | 0.09 | చల్లం వెంకటి తండ్రి నర్సింలు | 67 | 65 | 37 | 65 | |
| 33 | 66ఈ/2 | పట్టా | ఖుష్కి | 0.08 | చల్లం వెంకటి తండ్రి నర్సింలు | 67 | 65 | 37 | 65 | బోర్‌వెల్ (01) |
| 34 | 71అ/2/1 | పట్టా | ఖుష్కి | 0.03 | బండ రాజం తండ్రి గంగ మల్లయ్య | 70 | 68 | 72 | 73 | |
| 35 | 72ఆ/2 | పట్టా | ఖుష్కి | 0.09 | ఉంబరవేణి మహేష్ తండ్రి రాజన్న | 73 | 64 | 71 | 60 | |
| 36 | 72అ/2/1/2 | పట్టా | ఖుష్కి | 0.02 | తొట్ల మల్లయ్య తండ్రి పెర్మయ్య | 73 | 64 | 71 | 60 | |
| 37 | 72అ/1 | పట్టా | ఖుష్కి | 0.11 | తొట్ల వెంకయ్య తండ్రి పెర్మయ్య | 73 | 64 | 71 | 60 | టిన్ షెడ్డు |
| 38 | 72అ/2/2 | పట్టా | ఖుష్కి | 0.13 | తొట్ల వెంకయ్య తండ్రి పెర్మయ్య | 73 | 64 | 71 | 60 | |
| 39 | 72 | పట్టా | ఖుష్కి | 0.23 | బర్ల మంద | 73 | 64 | 71 | 60 | |
| 40 | 72ఇ/1 | పట్టా | ఖుష్కి | 0.10 | సుంకరి బాలయ్య తండ్రి సాయబు | 73 | 64 | 71 | 60 | |
| 41 | 72ఇ/2 | పట్టా | ఖుష్కి | 0.10 | సుంకరి వెంకయ్య తండ్రి నడిపి రాజం | 73 | 64 | 71 | 60 | |
| 42 | 73ఆ/1 | పట్టా | ఖుష్కి | 0.22 | గుగ్గిళ్ల నడ్పి రాజం తండ్రి రాజలింగం | 113 | 60 | 72 | 112 | బోర్‌వెల్(01) |
| 43 | 73అ/2 | పట్టా | ఖుష్కి | 0.24 | గుగ్గిళ్ల మధు తండ్రి చిన్న రాజం | 113 | 60 | 72 | 112 | బావి (01) |
| 44 | 73ఇ/3 | పట్టా | ఖుష్కి | 0.14 | కుప్ప రాజలింగం తండ్రి నారాయణ | 113 | 60 | 72 | 112 | బోర్‌వెల్(01) |
| 45 | 73అ/2 | పట్టా | ఖుష్కి | 0.27 | గొర్ల లింగవ్వ భర్త చిన్న మల్లయ్య | 113 | 60 | 72 | 112 | |
| 46 | 113అ/2/2 | పట్టా | ఖుష్కి | 0.02 | మండేపల్లి రాజలింగం తండ్రి రాజం | VB | 114 | 73 | 111 | బోర్‌వెల్(01) |
| 47 | 113అ/2/3 | పట్టా | ఖుష్కి | 0.02 | మండేపల్లి రాజారం తండ్రి రాజం | VB | 114 | 73 | 111 | |
| 48 | 113ఎ/8/1 | పట్టా | ఖుష్కి | 0.01 | మండేపల్లి రాజయ్య తండ్రి రాజం | VB | 114 | 73 | 111 | |
| 49 | 113లు/4 | పట్టా | ఖుష్కి | 0.27 | పిల్లి నర్సింలు తండ్రి నర్సయ్య | VB | 114 | 73 | 111 | బోర్‌వెల్, పైప్‌లైన్ |
| 50 | 113ఈ | పట్టా | ఖుష్కి | 1.02 | కల్లూరి కొమురయ్య తండ్రి రాజమల్లు | VB | 114 | 73 | 111 | బోర్‌వెల్ (01) |
| 51 | 113అ/2/1 | పట్టా | ఖుష్కి | 0.23 | పోగుల హన్మంతు తండ్రి రాజ నర్సు | VB | 114 | 73 | 111 | |
| మొత్తం విస్తీర్ణం : 24.17 | | | | | | | | | | |

ప్రతి పాదిత భూసేకరణ చట్టం - 2013 (కేంద్ర చట్టం 30/2013) లోని సెక్షన్ 15(1) అంశాల పై భూసేకరణ పై ఆసక్తి గల వ్యక్తుల నుండి ఎలాంటి అభ్యంతరాలు రానందున సెక్షన్ 19(1) ప్రకారం డిక్లరేషన్ జారీ చేయనైనది. ఇట్టి భూసేకరణ వల్ల ఎవరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధి కోల్పోలేదు.

కావున పునరావాసం మరియు పునరుపాది కల్పన వర్తించదు. భూసేకరణ తలపెట్టిన భూమిలో భోగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతరత్రా ఖనిజములు ఇట్టి భూమిలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ మరియు వివరములు ఏదేని పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, కోరుట్ల వారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉంచనైనది.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి కోరుట్ల
సం/- అదనపు కలెక్టర్ జగిత్యాల
సం/- జిల్లా కలెక్టర్ జగిత్యాల

DIPR RO NO. 575/LA/PP/Advt/Pub/2025-26

---

**తెలంగాణ ప్రభుత్వం, రోడ్లు & భవనాల శాఖ**
జిల్లా (R&B) అధికారి, సంగారెడ్డి జిల్లా.

CIN.NIT.NO. EE(R&B)/SRD/PAtoEE/DB/T1/04/2025-26/ తేది:01/09/2025

| క్ర.సం. | పని పేరు | అంచనా కాంట్రాక్ట్ విలువ (ఇఎండి) రూ.లలో |
|---|---|---|
| 1 | సంగారెడ్డి జిల్లాలో 2025-26 సంవత్సరానికి (R&B) డివిజన్, సంగారెడ్డికి సంబంధించిన (03) అత్యవసర మరమ్మతుల రోడ్డు పనులు మరియు (23) వార్షిక నిర్వహణ పనులు | 184.40 |

పైన పేర్కొన్న పనికి బిడ్ దాఖలుకు ఆఖరి తేది: 16.09.2025, సంప్రదించవలసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), జిల్లా (R&B) అధికారి, సంగారెడ్డి జిల్లా. సెల్: 9440818095 / 7032303377. మరిన్ని వివరాలకు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.inలో చూడవచ్చు.

**సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), జిల్లా (R&B) అధికారి, సంగారెడ్డి జిల్లా.**

**DIPR R.O. No. : 7631-PP/CL/ADVT/1/2025-26, Date: 04-09-2025**

---

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, హయత్‌నగర్ సర్కిల్-3, ఎంఆర్‌ఓ ఆఫీస్ ప్రక్కన, సరూర్‌నగర్, హైదరాబాద్. ఇ-మెయిల్: eec3.ghmc@gmail.com

కొటేషన్ నోటీసు నం.EE/HYTNR/LBNZ/12/2025-26/157, (కొటేషన్ నోటీసు) **తేదీ: 04.09.2025**

ప్రముఖ సంస్థల నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనవి. వీటిని 08-09-2025న లేదా అంతకు ముందు కింద సంతకం చేసిన వారికి అందజేయాలి. కొటేషన్ 08-09-2025న లేదా అంతకు ముందు మధ్యాహ్నం 3.00 గంటల వరకు అందజేయబడుతుంది మరియు అది మధ్యాహ్నం 3.30 గంటలకు తెరవబడుతుంది. ఇతర వివరాలను కార్యాలయ వేళల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి పొందవచ్చు.

| క్ర.సం. | ఐటమ్‌ల వివరణ | పరిమాణం | యూనిట్ | అమౌంట్ |
|---|---|---|---|---|
| 1 | అద్దె ప్రాతిపదికన వాటర్ ప్రూఫ్ టెంట్ సరఫరా మరియు బిగింపు | 1 | చ.అడుగులు | |

**షరతులు:**
1. కొటేషన్లను 08-09-2025న లేదా అంతకు ముందు మధ్యాహ్నం 3.00 గంటల వరకు అందజేయాలి మరియు అదే మధ్యాహ్నం 3.30 గంటలకు హయత్‌నగర్‌లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, సర్కిల్-3లో తెరవబడుతుంది.
2. ఎటువంటి కారణం చూపకుండా కొటేషన్లను రద్దు చేసే హక్కు హయత్‌నగర్‌లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు కలదు.

**సంబంధిత అధికారి చిరునామా:** శ్రీ రమేష్ బాబు.కె, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్-3, జిహెచ్ఎంసి, హైదరాబాద్.

**సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హయత్‌నగర్ సర్కిల్-3, జిహెచ్ఎంసి.**

**DIPR R.O. No. : 7658-PP/CL/ADVT/1/2025-26, Date: 04-09-2025**

---

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
అర్బన్ బయోడైవర్సిటీ, ఖైరతాబాద్ జోన్

**లేఖ నెం. 54/DD/KZ/GHMC/2025-26, తేదీ: 04.09.2025**

జిహెచ్ఎంసి, ఖైరతాబాద్ జోన్, సర్కిల్-18, జూబ్లీ హిల్స్, జర్నలిస్ట్ కాలనీ, జర్నలిస్ట్ కాలనీ పార్క్‌లోని సహజ శిలలపై జలపాతం నిర్మాణం మరియు అభివృద్ధి కోసం ఈ క్రింది ధరల బిడ్లు / రేట్ల కోసం సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనవి. 08.09.2025 ఉదయం 10.30 నుండి 08.09.2025 సాయంత్రం 05.00 గంటల వరకు **డిప్యూటీ డైరెక్టర్ (చా-చా నెహ్రూ పార్క్, మసాబ్‌ట్యాంక్, హైదరాబాద్), అర్బన్ బయోడైవర్సిటీ వింగ్, ఖైరతాబాద్ జోన్, జిహెచ్ఎంసి** కార్యాలయానికి అవి చేరుకోవాలి. బిడ్ ప్రారంభం 09.09.2025న ఉదయం 11.00 గంటలకు జరుగుతుంది.

| క్ర.సం. | ఐటమ్‌ల వివరణ | ప్రతిదానికి రేటు |
|---|---|---|
| 1 | జర్నలిస్ట్ కాలనీ పార్క్‌లో ఉన్న ప్రస్తుత రాతి నిర్మాణాలకు 15' ఎత్తు మరియు 30' పొడవు గల రాళ్లను తయారు చేయడానికి RCC కళాత్మక నీటి క్యాస్కేడ్‌ను ఏర్పాటు చేయడం, ఓవర్‌ఫ్లో నీటి పంపిణీని పొందడానికి పైభాగంలో రాతి శైలిలో తయారు చేసి విలీనం చేయబడిన కృత్రిమ చెరువును ఏర్పాటు చేయడం ద్వారా, ట్యాంకులు సిమెంట్ మరియు పెయింట్ పనుల ద్వారా ఇప్పటికే ఉన్న రాతి నిర్మాణాలకు కళాత్మకంగా విలీనం చేయబడ్డాయి, అలాగే పొడవునా 3' లోతులో దిగువ చెరువు నిర్మాణం, సిమెంట్ ముగింపుతో, దిగువ చెరువు నుండి ఎగువ చెరువు వరకు దాచిన పైపులను ఏర్పాటు చేయడం, ఎగువ మడతకు నీటి పంపిణీ మానిఫోల్డ్‌ను ఏర్పాటు చేయడం, 2 x 10 HP మోటార్లు మరియు స్టార్టర్లను ఏర్పాటు చేయడం, అవసరమైన సైట్ ప్రకారం అవసరమైన ప్లంబింగ్ మరియు విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేయడం. | |

| ఈవెంట్ | తేదీలు |
|---|---|
| కొటేషన్ సమర్పణ ప్రారంభ తేదీ | 08.09.2025 ఉదయం 10.30 గంటల నుండి |
| కొటేషన్ల సమర్పణ చివరి తేదీ | 08.09.2025 సాయంత్రం 5.00 గంటల వరకు |
| ధర బిడ్ ప్రారంభ తేదీ | 09.09.2025 ఉదయం 11.00 గంటలకు |

వివరాల కోసం డిప్యూటీ డైరెక్టర్, అర్బన్ బయోడైవర్సిటీ, ఖైరతాబాద్ జోన్, GHMC సెల్ నంబర్: +91 8125967109 ను సంప్రదించవచ్చు.

**సం/- డిప్యూటీ డైరెక్టర్, అర్బన్ బయోడైవర్సిటీ వింగ్, కెజెడ్, జిహెచ్ఎంసి.**

**DIPR R.O. No. : 7650-PP/CL/ADVT/1/2025-26, Date: 04-09-2025**

---

తెలంగాణ ప్రభుత్వము
నాగర్‌కర్నూల్ జిల్లా గజిట్
ఎక్స్‌ట్రా ఆర్డినరి
పబ్లిషడ్ అథారిటీ

**Gaz. No. 129/2025**
**సంఖ్య: G2/636/2025 తేది: 21.08.2025**

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**ఫారం. VII**
**(Declaration) రూఢీ ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలములోని లట్టుపల్లి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ.3.28 గుంటలు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా కర్నె తాండ లిఫ్ట్ లట్టుపల్లి కెనాల్ యొక్క మైనర్ 2ఎల్ నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ.లు 3.28 గు.** భూమి కర్నె తాండ లిఫ్ట్ లట్టుపల్లి కెనాల్ యొక్క మైనర్ 2ఎల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము: లట్టుపల్లి మండలం: బిజినేపల్లి జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | | | | | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు | | | | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉ | ద | తూ | ప | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 449 | పట్టా | మెట్ట | 1.08 | ఆర్. మీట్య తండ్రి సేవ్య (0.07) ఆర్. బాల్య తండ్రి జగురాం (0.20 1/2) ఆర్. సూర్య తండ్రి జగురాం (0.20 1/2) ఆర్. కాల తండ్రి సేవ్య ఆర్. కాల్య తండ్రి సేవ్య యం. ముత్యాలి భర్త కాల్య | 479 | 452 | 436 | 450 | లేవు | లేవు | బోర్ పైప్ లైన్ | 1 2 |
| 2 | 450 | పట్టా | మెట్ట | 0.14 | యం. సూర్య తండ్రి [illegible] | 479 | 479 | 479 | 479 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 479 | పట్టా | మెట్ట | 1.37 | [illegible] | 449 | 452 | 436 | 467 | లేవు | లేవు | బోర్ | 3 |
| 4 | 487 | పట్టా | మెట్ట | 0.09 | [illegible] ఇస్లావత్ గోపాల్ తండ్రి సేవ్య వి. రవిందర్ తండ్రి బొడ్డు ఆర్. లిమిడి భర్త భీమ్లా యు. బాబుజి తండ్రి పీక్ల ఆర్. జాంగీరమ్మ భర్త ధూద్య | 490 | 479 | 445 | 479 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం : 3.28 | | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూంలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూ లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1,యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO. 565/LA/PP/Advt/Pub/2025-26

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రైవేట్ ఆసుపత్రులకు వైద్య సేవల కోసం వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించి మన్ననలను పొందాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు అన్నారు. రెడ్డికాలనీలో రమా మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిని గురువారం వారు ప్రారంభించి మాట్లాడారు. వైద్యులు వ్యాపార దృక్పదాన్ని వీడి సేవా దృక్పదంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ముఖ్యంగా ప్రజలు వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు



కెతావత్ శంకర్‌నాయక్, ఎంసీ.కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, వైద్యులు రమాదేవి, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/ ఉండవెల్లి :** మండలంలోని 15 గ్రామపంచాయతీలోనూ నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తాసిల్దారు ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రేషన్ దుకాణాల్లోనూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున బియ్యం సంసిణీ చేసినట్లు వారు తెలిపారు. మండలంలోని 1401 రేషన్ కార్డులు మంజూరైనట్లు వారు తెలిపారు. అర్హత ఉన్న వారందరూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కార్డులు అందజేస్తున్నట్లు వారు చెప్పారు. రాష్ట్రంలో



సన్నబియ్యం పథకం అమలు పేదలకు వరమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బెక్కం శ్రీకాంత్ అన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో నిందితుడికి 22 ఏళ్ళ జైలు

### 35వేల జరిమాన :ఏడిజె 2 కమ్ ఎస్సీ ఎస్టీ కోర్టు తీర్పు

**ప్రజాపక్షం/చందూరు:** చందూరు మండలం దోనిపాముల గ్రామానికి చెందిన తిప్పర్తి యాదయ్య తండ్రి లింగయ్య ఒక మైనర్ బాలికపై ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో బాధితురాలు తల్లి 18 డిసెంబర్ 2016 ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుడిపైన క్రైమ్ నెంబర్ 139/2016 ఎస్సీ ఫోక్సో నెంబర్ 214/2018 u/s 452 ,506376 (1) (ఎన్) ఐపిసి అండ్ సెక్షన్ 5(హెచ్) ఆర్/డ్ల్యూ 6 ఆఫ్ ఫోక్సో యాక్ట్ 2012 ఆండ్ ఆఫ్ పిఎస్ చందూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ సీట్ దాఖలు చేయగా గురువారం ఎడిజె 2కమ్ ఎస్సీ,ఎస్టీ కోర్టు అండ్ అత్యాచారం మరియు ఫోక్సో కేసుల కోర్ట్ నిందితుడికి దోషిగా నిర్ధారించి 1) సెక్షన్ 376 ఐపిసి అండ్ ఫోక్సో చట్టం ప్రకారం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు 25వేల జరినామ విధించారు. 2) ఐపిసి సెక్షన్ 452 1 సంవత్సరం కారాగార శిక్ష మరియు 5వేల జరినామ విధించారు. 3) ఐపిసి సెక్షన్ 506 1 సంవత్సరపు కారాగార శిక్ష 35వేల జారీనామా విధించారు. బాధితురాలుకి 10లక్షల రూపాయల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వార అందించాలని తీర్పు వెలవడించిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో సరి అయిన సాక్ష్యాదారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందుతుడికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సిఐ రమేష్ కుమార్ , ఎస్ఐ భాస్కర్‌రెడ్డి,ప్రాసెక్యూషన్ కు సహకరించిన కె.శివరాంరెడ్డి నల్లగొండ డిఎస్‌పి, ప్రస్తుతం చందూరు సిఐ ఆదిరెడ్డి, ఎస్ఐ వెంకన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్ ,సిడిఓ రామాంజనేయులు , లైజన్ అధికారులు ,లీగల్ ఆఫీసర్ భరోసా సెంటర్ కె.కల్పన ,పి.నరేందర్ ,ఎన్. మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## మరమ్మతులు చేయించండి : కలెక్టర్



**ప్రజాపక్షం/యాదాద్రి :** ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో జిల్లాలో అవసరమైన చోట మరమ్మతులు చేయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మినీ మీటింగ్ హల్‌లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్ & బి, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, విద్యా, ఆరోగ్య శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ వర్షానికి దెబ్బతిన్న డ్రైనేజీ, ప్రధాన రహదారులు, పాఠశాల భవనాలు, ఆసుపత్రి భవనాలు, మంచినీటి సరఫరా పైపు లైన్, అంగన్వాడి కేంద్రాలకు సంబదించిన మరమ్మతు పనులను పూర్తి చేయాలని అన్నారు. జిల్లా ప్రధాన రహదారులు, గ్రామపంచాయతీ పరిధిలో దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయించాలన్నారు. తెగిపోయిన పైపులైన్ కనెక్షన్, డ్రైనేజీ పనులను కూడా మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, పల్లె దవాఖాన, ఎక్కడ అయిన పాత భవనాలు ఉండి అవి ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్నట్లు అయితే వాటిని గుర్తించి వెంటనే రిపేర్లు చేయాలని సూచించారు. పాత స్కూల్ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు కూడా వర్షాలకు దెబ్బతిన్న వాటిని కూడా వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు లేకుండా నిమజ్జనం



**ప్రజాపక్షం/హాలియా:** రేపు నిర్వహించబోయే గణేష్ నిమజ్జనంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం చెక్ పోస్ట్ వద్ద చేపట్టబోయే గణేష్ నిమజ్జనం ప్రాంతమైన ఎడమ కాలువ ప్రాంతాలను ఆమె గురువారం పరిశీలించారు. ఆమె వెంట జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కూడా నిమర్జనం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మండల అధికారులను ఆదేశించారు. నిమజ్జనానికి క్రేన్ లో ఏర్పాటు గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వినాయకుల వెంట వచ్చే అల్లరి మూఖ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. నిమజ్జనం వద్ద చట్టాన్ని వ్యతిరేకించే వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ముందే హెచ్చరికలు చేయాలని ఆదేశించారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, డిఎస్‌పి శివరాంరెడ్డి, సీఐ సతీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ దుర్గా రెడ్డి, ఎస్ఐ సాయి ప్రశాంత్, ఎండిఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర

### 1500 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు..

### నిమజ్జన ప్రాంతాలలో భారీ క్రేన్లు, గజ ఈతగాళ్లు : ఎస్‌పి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రోజు నిర్వహించే గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్‌పి కె నరసింహ కోరారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శోభాయాత్ర, నిమరజ్జనం ప్రక్రియను జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసి తమకు కేటాయించిన నంబర్లతో శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటిలు నిమర్జనం కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా చెరువులు, కుంటలలో నిమర్జనం చేసుకోవడం మంచిదన్నారు. ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ఎత్తైన విగ్రహాలు తీసుకెళ్లే వారు మార్గం మధ్యలో విద్యుత్ తీగలు గమనించాలని సూచించారు. నిమజ్జన భద్రత కోసం అడిషనల్ ఎస్పీలు, ముగ్గుడు డిఎస్‌పిలు, 11 మంది సిఐలు, 60 మంది ఎస్ఐలు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుల్స్, హోంగార్డులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిసి మొత్తం జిల్లాలో 1500 మంది సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహించనున్నారని చెప్పారు.

# జంతువుల నియంత్రణకు కృషి

### అన్ని రకాల జంతువుల సంరక్షణకు కేంద్రం ఏర్పాటు కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అన్ని రకాల జంతువుల సంరక్షణకు పట్టణ సమీపంలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మండలంలోని అవంతీపురం వద్ద సుమారు రూ.60లక్షలతో రెండు ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఎబీసీ కేంద్రాన్ని ఆమె ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఇటీవల కుక్కలు చిన్నారులను, ప్రజలపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయని, వాటిని దృష్టిలో ఉంచుకోని మిర్యాలగూడలో సైతం ఎన్‌జీవోతో ఒప్పందం కుదుర్చుకోని నల్లగొండ మోడల్‌గానే మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి అన్ని రకాల జంతువుల నియంత్రణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీతోపాటు గ్రామాల్లో కుక్కులను ఇక్కడికి తీసుకొచ్చి స్టెరిలైజేషన్ చేయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు మాట్లాడుతూ ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ద్వారా అన్ని రకాల జంతువులకు ఇంజిక్షన్లు, స్టెరిలైజేషన్లు అందించడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రంలో కుక్కలు, కోతులతోపాటు అన్ని రకాల జంతువుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపాలిటి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా కృషి చేయాలని కోరారు. అనంతరం కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి ఒకేసారి రూ.20వేల ఆర్థిక సహాయం అందించేందుకు ఈ పథకం తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లాలో 2017 ఏప్రిల్ 1 నుంచి కుటుంబ పెద్ద మగ లేదా ఆడ ఎవరూ మృతిచెందినా మరణ ధృవీకరణ పత్రం తోపాటు అవసరమైన పత్రాలను గతంలో పోలిస్తే లక్షన్నరకు పైగా జనాభా చేరుకుందని, దీన్ని దృష్టిలో ఉంచుకోని పెరిగిన జనాభాకు అనుగుణంగా మున్సిపల్ సిబ్బందని పెంచాలన్నారు.

## 11 శాతం దిగుమతి సుంకం రద్దును ఉపసంహరించుకోవాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య



**ప్రజాపక్షం/చందూరు :** ముడిపత్తి పై 11 శాతం దిగుమతి సుంకం రద్దును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చ పిలుపులో భాగంగా గురువారం చందూరు తహసీల్దార్ చంద్రశేఖర్‌కు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం రామలింగయ్య మాట్లాడుతూ ముడిపత్తి 11శాతం దిగుమతి సుంకాన్ని రద్దుచేసి పత్తికి ఎం ఎస్ పి సి 2ప్లెస్ 50శాతంతో క్వింటాలుకు 10వేల 75రూపాయల చొప్పున ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఆత్మహత్య చేసుకున్న బాధిత రైతు కుటుంబానికి 25లక్షల చొప్పున నష్టపరిహారంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమానికి ,వ్యవసాయానికి నష్టం చేసే ఫారెన్ ట్రేడ్ అగ్రిమెంట్ (ఎఫ్‌టిఏ)ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 11 సంవత్సరాలుగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతులకు ఎటువంటి రుణమాఫీ పథకాన్ని అందించలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో దేశీయ పత్తి ధరపై తీవ్రంగా ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి ధర తగ్గించడంతో పెట్టిన పెట్టుబడులు రాకపోవడం వల్ల రైతులు మరిన్ని కష్టాలు ఎదుర్కొనే అవకాశం ఉందని అన్నారు. పత్తి దిగుమతుల సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ప్రతి క్వాంటాలుకు 10,075 రూపాయల చొప్పున మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏఐకెఎస్ రైతుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చందూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ , తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బండమీది వెంకన్న , రైతు సంఘం నాయకులు తిప్పర్తి రాములు , జక్కలి పరమేష్ , సిపిఐ చందూరు మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, సంఘం నాయకులు దోటి వెంకన్న, సిహెచ్ ఊషయ్య , ఇరిగి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం... నిండు ప్రాణం బలి

### శోక సముద్రంలో తల్లిదండ్రులు

### స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్

### నిర్లక్ష్యం వహించిన పాఠశాల యాజమాన్యం పై చర్యలు :డిఇఒ





**ప్రజాపక్షం/నల్లగొండ:** పట్టణంలోని దుప్పలపల్లి రోడ్డులో గల మాస్టర్ మైండ్ ప్రైవేట్ స్కూల్‌లో గురువారం విషాద ఘటన చోటుచేసుకుంది. నల్లగొండ మండలంలోని తోరగల్ గ్రామానికి చెందిన చింతపల్లి రాధిక, సైదులు దంపతుల కూతురు జస్మిత(4)స్కూల్ బస్సులో స్కూల్లోకి చేరుకుంది. ఈ క్రమంలో బస్సు దిగి క్లాస్ రూమ్‌లోకి వెళుతుండగా బస్సు డ్రైవర్ ఆచిన్నారిని గమనించకపోవడంతో బస్సు తగిలి కిందపడి పోవడంతో ఇది గమనించిన స్థానికులు ఆచిన్నారిని రక్షించేందుకు ప్రయత్నించగా ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని చిన్నారి మృతదేహాన్ని నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చరికి తరలించారు. ఈఘటనతో తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు. చిన్నారి మృతితో తొరగల్లు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా డిఇఓ బిక్షపతి పోస్టుమార్టం మార్చరికి చేరుకొని చిన్నారి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారి మృతి బాధాకరమని ఈ ప్రమాదానికి కారణం డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే జరిగిందని ఘటనపై పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పలు విద్యార్థి సంఘాల నాయకులు మృతదేహాన్ని సందర్శించి చిన్నారి మృతికి కారకులైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ డిమాండ్ చేశారు.

## సిపిఐ నాయకులకు ధన్యవాదాలు

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా బెజవాడ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, గాజులరామారంలో ఆగష్టు 20, 21, 22 తేదీలలో జరిగిన సిపిఐ రాష్ట్ర నాలుగో మహాసభలో తనను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సూర్యాపేట సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయం ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలం, బేతవోలు గ్రామంలో అతి సామాన్య కుటుంబంలో పుట్టానన్నారు. కామ్రేడ్స్ తాళ్ళూరి భద్రయ్య, దొడ్డ నర్సయ్య, దొడ్డ నారాయణ రావు, గన్నా చంద్రశేఖర్‌ల స్ఫూర్తితో విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ విధానాలకు ఆకర్షితుడనై ప్రజానాట్యమండలి, విద్యార్థి, యువజన రంగాలలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాధ్యతలు చేపట్టానని గుర్తు చేశారు. చురుకైన కార్యకర్తగా పనిచేసి 2001 నుండి 2012 వరకు చిలుకూరు మండల సిపిఐ పార్టీ కార్యదర్శిగా మూడుసార్లు పనిచేసి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్‌గా, 2025 జూన్ 8న సూర్యాపేటలో జరిగిన రాష్ట్ర మహాసభలో మూడవసారి సిపిఐ జిల్లా కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నికైన నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నట్లు వివరించారు. కేవలం కమ్యూనిస్టు పార్టీలో మాత్రమే సామాన్య అట్టడుగు వర్గాల వారు నీతి నిజాయితీ పట్టుదలతో ఉద్యమాల్లో పనిచేస్తే తప్పనిసరిగా పై నాయకత్వం గుర్తించి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తారని తన ఎన్నికే అందుకు నిదర్శనమన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని ప్రభాకర్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యత స్ఫూర్తితో మరింతగా రైతు, కార్మిక, పేద ప్రజలపక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను జిల్లా నాయకత్వంతో సమష్టిగా కృషి చేసి ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న సీడ్స్ యజమానిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/నల్లగొండ:** అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దోమలపల్లి శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణ యజమాని పగిడిమర్రి విగ్నేష్, సహాయకులు మొగుదాల శివ, శీలం లింగమూర్తిలపై కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ లు తెలిపారు. నల్లగొండ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రోజువారీ తనిఖీలలో భాగంగా బుధవారం తన సిబ్బందితో మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సందర్భంగా, దోమలపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్స్, ఫస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాన్ని తనిఖీ చేయడం జరిగిందని, ఆ సమయంలో ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా ధరలను, యూరియా స్టాక్ వివరాలను దుకాణం ఎదుట పట్టికలో ప్రదర్శించలేదని,ఈ విషయం గమనించిన అధికారులు దుకాణంలో ఎరువులు అమ్మిన రశీదు బుక్కుల ఆధారంగా యూరియా కొనుగోలు చేసిన కల్వలపల్లి గ్రామానికి చెందిన వంటేపాక సైదులు, కన్నెబోయిన శంకర్, బీరెల్లి గూడెం కు చెందిన దాసరి బిక్షంలు బస్తా యూరియా రూ.266ల ఎంఆర్ పి ధరకు బదులుగా,రూ.350లకు కొనుగొలు చేసినట్లు గమనించడం జరిగిందని, అంతేకాక ఇదే విషయాన్ని సదరు షాపు నుండి యూరియాను కొన్న పైన పేర్కొన్న రైతులతో పాటు,మరికొంతమంది రైతులు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.

**ఓటింగ్ యంత్రాల గోదాం తనిఖీ**

జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి గురువారం తనిఖీ చేశారు.నిరంతరం నిర్వహించే తనిఖీలలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అలాగే ఆయా పార్టీ ల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. అక్కడ ఉన్న బందోబస్తు, భద్రత విషయాలను భద్రతా సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఎప్పటిలాగే ఇవిఎం గోదాంలో ఈవీఎంలను పరిశీలించిన అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాంకు సీల్ వేయించారు.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి అశోక్, టిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, బీఎస్పీ నుండి యాదగిరి, బిజెపి నుండి లింగస్వామి ,సిపిఎం నుండి నర్సిరెడ్డి, ఆమ్‌ఆద్మీ పార్టీ నుండి అన్సారి,టిడిపి నుండి మల్లికార్జున్ హాజరు కాగా, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.



## ప్రతి పల్లెనూ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం

### దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండలం సబ్ స్టేషన్ నిర్మాణం రైతులకు ఎంతో ఉపయోగం అని చుట్టుపక్కల ప్రాంతాలలో లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం అవుతుందని, చందంపేట మండలంలోని పొగిళ్ళ గ్రామంలో రూ. 3.50కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న 33/11కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గురువారం ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిరంతరం విద్యుత్ సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు. గతంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యలతో రైతులు బాదపడుతున్నారని, ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తియితే రైతులకు విద్యుత్ సమస్య నుండి విముక్తి కలుగుతుందని తెలిపారు. అనంతరం పొగిళ్ళ, పాత కంబాలపల్లి, ఉస్మాన్‌కుంట, బొల్లారం గ్రామాలలో రూ. 3.67 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించు నున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కంబాలపల్లి గ్రామంలో నూతనంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బుజ్జి, మాజీ ఎంపిపిలు సర్వయ్య, రమాదేవి గోవింద్, మండల అధ్యక్షులు భద్య, రాంసింగ్, లాల్‌సింగ్, సాధిక్, మల్లారెడ్డి, చంద్రబాబు, ఎంపిడివో లక్ష్మీ , ఏఈ రాజు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోధనాభ్యాసన మేళాతో బోధన సులభం



**ప్రజాపక్షం/సూర్యాపేట :** బోధనాభ్యాసన మేళా ద్వారా ప్రాథమిక స్థాయిలో బోధించడం సులభతరం అవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలో గల రాయినిగూడెం వద్ద వికాస్ కాలేజీలో ఏర్పాటు చేసిన సూర్యాపేట మండల స్థాయి బోదనాభ్యసన (టిఎంఎల్ఎన్) ప్రదర్శనను కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన 213 స్టాల్స్‌ను సందర్శించి ప్రతి స్టాల్‌లో ప్రదర్శించిన బోధన పరికరాలను గురించి కలెక్టర్ ఆసక్తిగా అడిగి తెలుసుకొని, సంబంధించిన ఉపాధ్యాయులను ఆయన ప్రశంసించి ఇవి తరగతి గదిలో విద్యార్థులకు అందుబాటులో ఉంచి అభ్యాసన ఫలితాలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ అభినందించి ప్రోత్సహించారు. ఈ అభ్యాసన ప్రదర్శనలో 8 ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో పోటీలు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఓ అశోక్, కోఆర్డినేటర్ జనార్ధన్, ఎంఈఓలు సక్రునాయక్, రవి, లింగయ్య, షరీఫ్, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి సరిపడా యూరియా అందించాలి




**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సరిపడా యూరియా అందించి రైతులు పడుతున్న అవస్థలు తీర్చాలని సిపిఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ డిమాండ్ చేసారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ బ్యాంకును సందర్శించిన సిపిఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద రైతులు గత రెండు, మూడు రోజుల నుండి యూరియా కోసం పడిగాపులు కాస్తున్న మండలానికి సరిపడా యూరియా రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని మహిళలు వృద్ధులు లైన్లలో నిలబడి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి కావాల్సిన సరిపడా యూరియాను తీసుకురావాలని, మండలంలోని అన్ని గ్రామాలలో వరి, పత్తి రైతులకు యూరియా లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతికుమార్, సిపిఐ నాయకులు యాట రామచంద్రు, సైదులు , రైతులు పాల్గొన్నారు.

## చేయని పనుల పేర రూ.35 లక్షలు నిధులు స్వాహా

### గ్రామ కార్యదర్శి పై అవినీతి ఫిర్యాదులపై విచారణ

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** చెరువుగట్టులో బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ బ్రహ్మోత్సవాల సమయంలో రోడ్ల మరమ్మతు పనులు చేయకుండా చేసినట్లుగా, ఇతర పనులకు సంబంధించి సుమారు రూ.35 లక్షలు స్వాహా చేసినట్లు ఆరోపణలున్నాయి. దీనిపై మాజీ ఎంపీపీ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి ప్రజావాణి లో పిర్యాదు చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న గ్రామ కార్యదర్శి పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెర్వుగట్టు గ్రామ పంచాయతీ కార్యాలయంలో డివిల్ పిఓ కే. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విచారణ జరిపించారు. అనంతరం మీడియాతో డివిల్ పిఓ మాట్లాడుతూ త్వరలో పూర్తి విచారణ చేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లుతామన్నారు. ఈ విచారణలో పిఆర్ డిఈ ఆర్. మహేష్ కుమార్,ఏఈఐ.భరత్ చంద్ర, మాజీ ఎంపీపీ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి,ఎంపీడీఓ ఉమేష్,ఎంపీవో సుధాకర్,మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ, సెక్రెటరీలు రవీందర్ రెడ్డి,గీతాంజలి పాల్గొన్నారు.



# జాతీయం

NATIONAL & GENERAL NEWS


## టక్కును ఢీకొన్న కారు : ఐదుగురు మృతి

**పాట్నా :** పాట్నాలోని పర్సా బజార్ ప్రాంతంలో కారు ట్రక్కును ఢీకొట్టడంతో ఐదుగురు మృతి చెందినట్లు పోలీసులు గురువారం తెలిపారు. మృతులను పాట్నా నివాసితులు రాజేష్ కుమార్ (50), సంజయ్ కుమార్ సిన్హా (55), కమల్ కిషోర్ (37), సమస్తిపూర్‌కు చెందిన ప్రకాష్ చౌరాసియా (35), ముజఫర్‌పూర్‌కు చెందిన సునీల్ కుమార్ (38)గా గుర్తించారు. సంజయ్ కుమార్ సిన్హా కారు యజమాని. ఆయన తప్ప మిగతా వారందరూ బెంగళూరుకు చెందిన పురుగుమందుల సంస్థతో సంబంధం కలిగి ఉన్నారు. ఈ సంఘటన బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో పర్సా బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్వేతా మోడ్ సమీపంలో జరిగింది. సదర్2 సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రంజన్ కుమార్ పిటిఐతో మాట్లాడుతూ, 'కారు డ్రైవర్‌తో సహా ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. కారు డ్రైవర్ ట్రక్కును గుర్తించలేకపోయి ఢీకొట్టినట్లు తెలుస్తోంది' అని అన్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం పరీక్ష కోసం పంపామని, ట్రక్కును స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

## జిఎస్‌టిని ప్రక్షాళన చేయమని ఏనాడో చెప్పాం

### గుజరాత్ సిఎం హోదాలో మోదీ జిఎస్‌టిని వ్యతిరేకించారు


### ఖర్గే సహా పలువురు కాంగ్రెస్ నాయకులు వెల్లడి



**న్యూఢిల్లీ:** వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) లోపాలు సరిదిద్ది సంక్షిప్తీకరించాలని కాంగ్రెస్‌పార్టీ ఏనాడో చెప్పిందని, చివరకు ఆ సలహాలనే కేంద్ర ప్రభుత్వం పాటించాల్సి వచ్చిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జునఖర్గే సహా పలువురు కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ సారథ్యానగల యుపిఎ ప్రభుత్వం 14 ఏళ్ళ క్రితం లోక్‌సభ ప్రవేశపెట్టిన తెచ్చిన బిల్లును బిజెపి వ్యతిరేకించిందని విమర్శించారు. నరేంద్రమోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉండగా జిఎస్‌టిని చాలా తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తుచేశారు. పెరుగు, వంటల్లో ఉపయోగించే ధాన్యం పిళ్ళు, పిల్లలు వాడుకునే పెన్సిళ్ళు, పుస్తకాలు, ఆక్సిజన్, బీమా, ఆసుపత్రి వ్యయాలు వంటి రోజువారీ వినియోగాలపై మోదీ ప్రభుత్వం పన్నుల భారం మోపిందని, అందుకే కాంగ్రెస్‌పార్టీ ఈ మోదీ జిఎస్‌టికి ''గబ్బర్‌సింగ్ టాక్స్''గా నామకరణం చేసిందన్నారు. 1.0 అమలు లోపాలు సరిదిద్దుకున్న కేంద్ర ప్రభుత్వం నిజమైన జిఎస్‌టి 2.0 అమలును ఏ విధంగా ఆచరిస్తుందో, ఇంతకు ముందు అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తారో వేచిచూడ్దామని, కాలమే దీనికి తగిన పరిష్కారం చెబుతుందని కాంగ్రెస్‌పార్టీలో నాయకులు వ్యాఖ్యానించారు. ఈనెల 22వ తేదీ నుండి జిఎస్‌టి 2.0 అమలులోకి వచ్చిన తర్వాత రద్దయ్యే రెండు శ్లాబుల కారణంగా వాటిల్లే నష్టపరిహారాన్ని అన్ని రాష్ట్రాలకు ఐదేళ్ళపాటు కేంద్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ పరిహారం చెల్లింపునకు 2024–25ను ప్రాతిపదికగా పరిగణించాలని కోరారు. రెండు శ్లాబుల విధానం అమలు, హేతుబద్ధీకరణ, రేటు కోతలవల్ల రాష్ట్రాలకు ఎలాంటి ఆదాయనష్టం, ప్రతికూల ఫలితాలు రాకుండా చూడాలన్నారు. ఇప్పటివరకూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిన జిఎస్‌టి విధానంలో లోపాలు ఉన్నాయని, తప్పుల తడక అని తమపార్టీ నాయకులు రాహుల్‌గాంధీ ఏనాడో చెప్పారనీ, జిఎస్‌టికి అనేక మార్పులను ఆయన సూచించారని, చివరకు కేంద్ర ప్రభుత్వం అనివార్యంగా ఆ సలహాలను పాటించాల్సి వచ్చిందని అన్నారు. లోపభూయిష్టమైన జిఎస్‌టిని సంస్కరించాలని దాదాపు దశాబ్దం క్రితమే కాంగ్రెస్ పార్టీ కోరిందని ఖర్గే గుర్తుచేశారు. ''మోదీ ప్రభుత్వం ఒకే దేశం, ఒకే పన్ను విధానాన్ని ''ఒకే దేశం, తొమ్మిది పన్నులు''గా మార్చేసింది, జీరో, ఐదు, 12శాతం, 18 శాతం, 28శాతం శ్లాబులతోపాటు జీరో, 0.25 శాతం, 1.5 శాతం, 3 శాతం, 6 శాతాలుగా శ్లాబులు తీసుకువచ్చింది, జిఎస్‌టి 2.0 సంక్షిప్తంగా ఉండాలని, పన్నుల వ్యవస్థను హేతుబద్ధీకరించాలన్న డిమాండ్‌ను 2019, 2024 సంవత్సరాలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రణాళికలలో పొందుపరచింది,సంక్లిష్టంగా ఉన్న జిఎస్‌టిని సంక్షిప్తీకరించాలని కోరింది, ఈ సంక్లిష్టతవల్ల దేశంలో సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలకు తీవ్ర నష్టం జరిగిందని చెప్పాం'' అని ఖర్గే గుర్తుచేశారు. కాంగ్రెస్‌పార్టీ నాయకత్వానగల యుపిఎ ప్రభుత్వం 2005 ఫిబ్రవరి 28వ తేదీన లోక్‌సభలో లాంఛనపూర్వకంగా జిఎస్‌టిపై ప్రకటన చేసిందన్నారు. 2011లో ఆర్థికమంత్రి ప్రణబ్ ముఖర్జీ జిఎస్‌టి బిల్లును తీసుకువచ్చారని, ఆనాడు బిజెపి ఈ బిల్లును వ్యతిరేకించిందని,ఈనాడు అదే పార్టీ ప్రభుత్వం రికార్డుస్థాయిలో జరుగుతున్న జిఎస్‌టి ఆదాయాలు చూపించి ఉత్సవం చేసుకుంటోందని అన్నారు. దేశ చరిత్రలో మొదటిసారి భారతీయ రైతాంగంపై పన్నులభారం వేశారన్నారు. మోదీ ప్రభుత్వం దేశంలో వ్యవసాయరంగంపై కనీసం 36 సార్లు జిఎస్‌టి విధించిందని ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి , కమ్యూనికేషన్స్ విభాగాధిపతి జైరామ్ రమేశ్ మాట్లాడుతూ, సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాల డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. జిఎస్‌టి 2.0 నిజమైన స్ఫూర్తి ఆచరణలో ఎంతమేరకు నెరవేరుతుందో వేచిచూడాలని ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెట్టారు. ప్రైవేటు వినియోగం కొరవడిందని, ప్రైవేటు పెట్టుబడులు కూడా చాలా తక్కువగా ఉన్నాయి కొత్త విధానంలో ఈ సమస్యలు పరిష్కారమవుతాయో లేదో కాలమే పరిష్కరిస్తుందన్నారు. కేంద్ర ఆర్థికశాఖ మాజీ మంత్రి పి.చిదంబరం మాట్లాడుతూ, ఇన్నాళ్ళూ తప్పుదోవలో వెళ్ళిన కేంద్ర ప్రభుత్వం చాలా ఆలస్యంగా యూ టర్న్ తీసుకుందని, ఇప్పటికే చాలా ఆలస్యం జరిగిందని, పేదలు మధ్యతరగతి ప్రజలు నష్టపోయారని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీ చెబుతున్నాగానీ, మోదీ ప్రభుత్వం ఈ విషయాన్ని చెవికి ఎక్కించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ ప్రచార విభాగాధిపతి పవన్‌ఖేరా స్పందిస్తూ, చివరకు మోదీ రాహుల్‌గాంధీ చెప్పిన సలహాలనే పాటించారన్నారు. ఈ సలహా పాటించేందుకు మోదీ ప్రభుత్వం ఎందుకింత ఆలస్యం చేసిందని ఆయన ప్రశ్నించారు.

## ద్రోహం చేస్తే మట్టి కరిపిస్తాం

### ఉద్యమనేత మనోజ్ జరంగే హెచ్చరిక



**ఛత్రపతి సంభాజీనగర్ :** మరాఠాలకు రిజేర్వషన్ విషయంలో ద్రోహం చేస్తే పాలక పార్టీలను ఎన్నికల్లో మట్టికరిపిస్తామని మరాఠా రిజర్వేషన్ ఉద్యమనేత మనోజ్ జరంగే హెచ్చరించారు. మరాఠా సామాజికవర్గానికి చెందిన వారందరినీ ఒబిసి వర్గంలోకి చేర్చుతారని పేర్కొన్నారు. కోటా ఉద్యమ నాయకుడు గురువారం ఛత్రపతి సంభాజీనగర్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడారు. మరాఠాలకు విద్య, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని ఒత్తిడి చేస్తూ ముంబయిలో 5 రోజులుగా నిరాహార దీక్ష చేసిన విరమించారు. రాష్ట్రంలో ఇతర వెనుకబడిన తరగతి (ఒబిసి)గా వర్గీకరించబడిన కున్బి సామాజిక వారసత్వ చారిత్రక ఆధారాలతో మరాఠాలకు కున్బి కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తర్వాత జరంగే మంగళవారం తన ఆందోళనను ముగించిన విషయం తెలిసిందే. కాగా హైదరాబాద్, సతారా గెజిట్‌లను ఒక నెలలో అమలు చేయకపోతే రానున్న ఎన్నికలలో వారిని (పాలక పార్టీలను) మట్టి కరిపించేలా చేస్తామని, దశలవారీగా, మొత్తం మరాఠాలను ఒబిసి వర్గంలోకి చేర్చేలా చూస్తానన్నారు. రిజర్వేషన్ల కోసం తాను చేస్తున్న పోరాటం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మరాఠాల కోసమేనని ఆయన అన్నారు. అయితే కొంకణ్ ప్రాంతంలోని మరాఠాలు ఇంకా ఆందోళన కొనసాగిస్తున్నారు. కొంకణ్ ప్రజలు రిజర్వేషన్ ప్రయోజనాలను పొందాలని, లేకుంటే 40–50 సంవత్సరాల తర్వాత వారు చింతిస్తారన్నారు. వారి భవిష్యత్ తరాలను ప్రమాదంలో పడేయకూడదు అని ఆయన అన్నారు.

## మావోయిస్టుల కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది మృతి

**రాంచీ :** జార్ఖండ్‌లోని పలము జిల్లాలో గురువారం నిషేధిత తృతీయ సమ్మేళన్ ప్రస్తుతి కమిటీ (టిఎస్‌పిసి), సిపిఐ (మావోయిస్ట్) చీలిక సంస్థ సభ్యులతో జరిగిన కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది మృతి చెందగా, మరొకరు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. మనటు పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని కేదల్ గ్రామంలో భద్రతా దళాలు, టిఎస్‌పిసి సంస్థ సభ్యుల మధ్య తెల్లవారుజామున 12.30 గంటల ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిందని ఒక సీనియర్ అధికారి తెలిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించగా, మరొకరు గాయపడ్డారు. గాయపడిన వారిని మేదినిరాయ్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలో చేర్చారని పలము డిఐజి నౌషాద్ ఆలం పిటిఐకి తెలిపారు. మరణించిన వారిని శాంతన్ మెహతా, సునీల్ రామ్‌గా గుర్తించారు. నక్సల్స్ వైపు ప్రాణనష్టం ఇంకా నిర్ధారించబడలేదని ఆలం అన్నారు. కేదల్ గ్రామంలో టిఎస్‌పిసి కమాండర్ శశికాంత్ గంజు, అతని బృందం ఉన్నారనే సమాచారం ఆధారంగా, ఆపరేషన్ ప్రారంభించినట్లు పలము ఎస్‌పి రీష్మా రమేసన్ తెలిపారు. భద్రతా సిబ్బంది గ్రామానికి చేరుకునేలోపు, టిఎస్‌పిసి సభ్యులు వారిని గుర్తించి కాల్పులు జరిపారు. ఆ తర్వాత జరిగిన కాల్పుల్లో, ముగ్గురు భద్రతా సిబ్బందికి బుల్లెట్ గాయాలు అయ్యాయని, వారిని వెంటనే మేదినిరాయ్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వారిలో ఇద్దరు మరణించారని, గాయపడిన పోలీసు చికిత్స పొందుతున్నాడని ప్రకటించారని ఆమె తెలిపారు. నక్సల్స్ సంఘటనా స్థలం నుండి తప్పించుకున్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని మరో పోలీసు అధికారి తెలిపారు. ఇద్దరు పోలీసుల మరణం పట్ల జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ విచారం వ్యక్తం చేశారు. గాయపడిన పోలీసు అధికారికి వైద్య సంరక్షణ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## రికార్డుస్థాయికి తగ్గిన శిశుమరణాల రేటు

**న్యూఢిల్లీ :** దేశంలో శిశు మరణాల రేటు రికార్డు స్థాయికి తగ్గింది. 2013లో 40 పాయింట్ల నుంచి 2023లో 25 పాయింట్లకు తగ్గినట్లు శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టం నివేదిక 2023 వెల్లడించింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్ ప్రదేశ్‌లలో దేశంలోనే అత్యధికంగా 37 పాయింట్లు, మణిపూర్‌లో అత్యల్పంగా మూడు పాయింట్ల ఐఎంఆర్ రేటు నమోదైంది. పెద్ద రాష్ట్రాల్లో కేవలం కేరళలో మాత్రమే సింగిల్ డిజిట్ (5) రేటు నమోదైంది. తెలంగాణలో ఇది 18, ఆంధ్రప్రదేశ్‌లో 19గా తేలింది. జాతీయస్థాయిలో జనన, మరణాల రేట్లు కూడా తగ్గాయి. శిశు మరణాల రేటు అనేది కీలకమైన ప్రజారోగ్య సూచిక. ఒక ఏడాదిలో ప్రతి 1,000 జననాలకు శిశు మరణాల సంఖ్య ఆధారంగా దీన్ని లెక్కగడతారు. గ్రామీణ ప్రాంతాల్లో శిశు మరణాల రేటు తగ్గుదల 44 నుంచి 28కి చేరగా, పట్టణ ప్రాంతాల్లో 27 నుంచి 18కి తగ్గింది. జననాల రేటు (ప్రతి వెయ్యి మంది జనాభాకు) జాతీయస్థాయిలో 18.4 మేర నమోదైంది. 2013 ఇది 21.4గా ఉంది. బిహార్‌లో (25.8) అత్యధిక జననాల రేటు నమోదు కాగా, అండమాన్ నికోబార్ దీవుల్లో (10.1) అత్యల్పంగా నమోదైంది. తెలంగాణలో 15.8, ఆంధ్రప్రదేశ్‌లో 15గా ఉంది. మరణాల రేటు (ప్రతి వెయ్యిమంది జనాభాకు) జాతీయస్థాయిలో 6.4గా నమోదైంది. 2013లో ఇది 7గా ఉంది. ఛత్తీస్‌గఢ్ (8.3) అత్యధికంగా, చండీగఢ్ (4.0) అత్యల్పంగా మరణాల రేటు నమోదైంది. తెలంగాణలో 6.3, ఆంధ్రప్రదేశ్‌లో 6.9గా ఉంది.

## 'గ్రేట్ నికోబార్'లో ఎఫ్ఆర్ఎ ఉల్లంఘన : రాహుల్

**న్యూఢిల్లీ :** గ్రేట్ నికోబార్ ప్రాజెక్టుకు అనుమతుల మంజూరులో అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఎ) ఉల్లంఘన జరిగిందని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ మేరకు గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరామ్‌కు లేఖ రాశారు. చట్టం ప్రకారం సూచించబడిన తగిన ప్రక్రియకు కట్టుబడి ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు ఓరామ్‌కు రాసిన లేఖలో ప్రాజెక్టుపై గిరిజనమండలి, స్థానిక సామాజిక వర్గం లేవనెత్తిన ఆందోళనలను పరిశీలించాలని కోరారు. ఏవైనా అభివృద్ధి చర్యలు న్యాయం, సమానత్వం, మానవ గౌరవాన్ని గౌరవించడం అనే రాజ్యాం గ విలువలపై ఆధారపడి ఉండాలని ఆయన నొక్కి చెప్పారు.గ్రేట్‌నికోబార్ ప్రాజెక్టుకు అనుమతుల మంజూరులో అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఎ) ఉల్లంఘనకు సంబంధించి తీవ్ర ఆందోళనలను వ్యక్తం చేశారు. నికోబారీస్, షోంపెన్స్‌తో సహా గిరిజన సమాజాలను ఎఫ్ఆర్ఎ కింద సరిగ్గా సంప్రదించలేదని లిటిల్ నికోబార్,గ్రేట్ నికోబార్ గిరిజన మండలి తన దృష్టికి తీసుకువచ్చిందని రాహుల్ తెలిపారు. అసంపూర్ణ సమాచారం తో బలవంతంగా నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌ఒసి) పొందారని ఆరోపణలు వచ్చాయని, ప్రాజెక్ట్ వివరాలు తెలుసుకున్న కౌన్సిల్ దానిని ఉపసంహరించుకుందని మాజీ కాంగ్రెస్ చీఫ్ అన్నారు. '2004 సునామీ సమయంలో గిరిజన వర్గాలు స్థానభ్రంశంచెందాయి,వారి పూర్వీకులకు భూములు తిరిగి రాలేకపోయాయి. ఈ ప్రాజెక్ట్ వారి జీవన విధానానికి ముప్పు కలిగిస్తుందని, వారి భూమిని మళ్లించడం వలన మరింత అణచివేతకు దారితీస్తుందని వారు ఇప్పుడు భయపడుతున్నారు' అని రాహుల్ బుధవారం నాటి లేఖలో పేర్కొన్నారు. 'గిరిజన మండలి, స్థానిక సమాజాలు లేవనెత్తిన ఆందోళనలను పరిశీలించాలని మిమ్మల్ని కోరుతున్నాను. ఏదైనా అభివృద్ధి చర్యలు మన రాజ్యాంగ విలువలైన న్యాయం, సమానత్వం, మానవ గౌరవాన్ని గౌరవించడంలో ఆధారపడి ఉండాలి' అని ఆయన అన్నారు. ప్రభుత్వం చట్టం ప్రకారం సూచించబడిన తగిన ప్రక్రియకు కట్టుబడి ఉండేలా చూస్తుందని, ఎఫ్ఆర్ఎను దాని నిజమైన స్ఫూర్తితో అమలు చేస్తుందని ఆశిస్తున్నానని గాంధీ అన్నారు. గత వారం, లోక్‌సభలో కాంగ్రెస్ విప్ మాణికం ఠాగూర్ కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాస్తూ, రూ. 72,000 కోట్ల విలువైన గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్ ద్వారా ముప్పు పొంచి ఉన్న నికోబారీ తెగల రాజ్యాంగ, చట్టపరమైన హక్కులను కాపాడటానికి తక్షణ జోక్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అండమాన్, నికోబార్ పరిపాలన ఎఫ్ఆర్ఎ హక్కులు సెటిల్‌అయ్యాయని, 13,075 హెక్టార్ల అటవీ భూమిని మళ్లించడానికి అటవీ అనుమతులు మంజూరు చేయబడిందని తప్పుగా పేర్కొన్నారని ఠాగూర్ చెప్పారు.

## పాకిస్థాన్ క్వెట్టాలో బిఎన్‌పి ర్యాలీపై ఆత్మాహుతిదాడి : 15 మంది మృతి

**ఇస్లామాబాద్:** నైరుతీపాకిస్థాన్ బలూచిస్థాన్ రాష్ట్రం క్వెట్టా నగరంలో బలూచిస్థాన్ నేషనల్ పార్టీ (బిఎన్‌పి) చేస్తున్న ర్యాలీపై ఆత్మాహుతి బాంబుదాడి జరిగింది. ఈ దాడిలో 15 మంది మరణించారు.మరో 30 మంది గాయపడ్డారు. క్వెట్టాలోని స్టేడియం నుండి వందల మంది బిఎన్‌పి కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు. ఒక పార్కింగ్ ప్రదేశంవద్ద జరిగిన ఈ దాడిలో మరణించినవారితోపాటు అనేకమంది గాయపడ్డారు. తామే ఈ ఆత్మాహుతి బాంబుదాడి చేసినట్లు ఇస్లామిక్ స్టేట్ గ్రూపు ప్రకటించుకుంది. ఈ ర్యాలీ భద్రత నిమిత్తం 120 భద్రతా సిబ్బందిని ప్రభుత్వం మోహరించినాగానీ దాడి జరిగింది. ఇరాన్, అఫ్ఘానిస్థాన్ సరిహద్దుల్లో ఉన్న పాకిస్థాన్ రాష్ట్రం బలూచిస్థాన్‌లో తరుచుగా ఇస్లామిక్‌స్టేట్ ఉగ్రవాదుల దాడులు జరుగుతున్నాయి. ప్రజలు కూడా ఈ ప్రాంతంలో ఉగ్రవాదంతో విసిగిపోయారు. అదేవిధంగా ఇరాన్‌తో ఉన్న సరిహద్దులవద్ద బలూచిస్థాన్‌లో జరిగిన మరో బాంబుదాడిలో ఐదుగురు సైనికులు మరణించారు. గడచిన 11 సంవత్సరాలుగా చైనా నిర్మిస్తున్న బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టు ద్వారా అన్ని ప్రయోజనాలు బయటవారికే



సమకూరుతున్నాయని బలూచిస్థాన్ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. కాగా పాకిస్థాన్‌లో బుధవారం మొత్తం మూడుచోట్ల బాంబు దాడులు జరిగాయి. మొత్తం 25 మంది మరణించారు.

## 207 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తున్న యమున

sssssss**న్యూఢిల్లీ :** ఢిల్లీకి వరద ముప్పు క్రమంగా పెరుగుతోంది. నిరాశ్రయుల కోసం ఏర్పాటుచేసిన శిబిరాలే వరద నీటిలో చిక్కుకుపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా యమునా నది ఉప్పొంగింది. దాంతో మయూర్ విహార్ ఫేజ్–1 ప్రాంతం నీట మునిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఢిల్లీ పాత రైల్వే బ్రిడ్జి ప్రాంతంలో యమునా నది గురువారం ఉదయం 7





గంటల సమయానికి 207.48 మీటర్ల మేర ప్రవహిస్తోంది. 5 గంటల సమయంలో ఇది 207.47గా ఉంది. నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అలీపూర్ ప్రాంతంలో రోడ్డు పైనే లోతుగా గొయ్యి ఏర్పడింది. సివిల్ లైన్స్ ప్రాంతంలో కార్లు నీట మునిగాయి. బేలా రోడ్‌లోని భవనాల్లోకి వరద నీరు ప్రవేశించింది. కశ్మీర్ గేట్ పరిసరాల్లోనూ వర్షం నీరు నిలిచిపోయింది. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో యమునా నది పొంగిపొర్లుతోంది. ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాం తంలో బుధవారం మధ్యా హ్నం నుంచి భారీవర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల నీరు నిలవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. యమునాలో నీటి మట్టం పెరగడం రాజధాని వ్యాప్తం గా ప్రభావం చూపుతోంది. ప్రధానంగా తీర ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వీధులు, ఇళ్లు, ఆశ్రయం పొందుతున్న శిబిరాలు అనే తేడా లేకుండా వరద నీరు ముంచెత్తింది. యమునా బజార్, నజాఫ్‌గఢ్, జైత్పూర్‌లో ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇప్పటివరకు ఐదుగురిని రక్షించామని, 626 మందిని సురక్షిత ప్రాంతానికితరలించామనిఎన్‌డిఆర్ఎఫ్ పేర్కొం ది. 13 పశువులను కూడా రక్షించినట్లు ఎక్స్‌లో పోస్టుపెట్టింది. తాము 11 గంటల సుదీర్ఘ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని నార్త్ ఈస్ట్ జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపింది.బోట్‌క్లబ్ బృందం సాయం తో ముగ్గురు వ్యక్తులు, ఆరు కుక్కలు, ఒక దూడను రక్షించినట్లు పేర్కొ ంది. కృష్ణమేనన్ మార్గ్, ఫిరోజ్‌షా కోట్ల రోడ్ అర్జున్‌గఢ్ వంటి ప్రధాన ప్రాంతాలు కూడా నీట మునిగిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. గురువారంఉరుములతో కూడిన వర్షం పడొచ్చని భారత వాతావరణశాఖ హెచ్చరికజారీచేసింది.మరోవైపుపంజాబ్‌లోనూ వరద ఉద్ధృతి కొనసాగుతోంది. బుధవార ంనాటికిఆ రాష్ట్రంలో 37మరణాలు చోటు చేసుకున్నాయి. 23 జిల్లాల్లో 1.75 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. సహాయ కార్యక్రమాల నిమిత్తం ఆప్ ప్రభు త్వం రూ.71 కోట్ల నిధులు కేటాయించిందని సిఎం భగవంత్‌మాన్ తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వము
నాగర్‌కర్నూల్ జిల్లా గజిట్
ఎక్స్‌ట్రా ఆర్డినరి
పబ్లిషడ్ అథారిటీ

Gaz. No. 125/2025
సంఖ్య: G2/549/2025 తేదీ: 21.08.2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం. VII

(Declaration) రూఢీ ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలములోని పోతేపల్లి గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 డిస్ట్రిబ్యూటరి కెనాల్-82 యొక్క మేజర్ 24 గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ.0.19 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్ - 82 మేజర్ 24 నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు 0.19 గు. భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 82 మేజర్ 24 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము: పోతేపల్లి మండలం: వెల్దండ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. నం. | సర్వే నెం. | పట్టా / ఇనాం etc. | భూమి వర్గీకరణ | సేకరించవలసిన విస్తీర్ణం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 192 | పట్టా | మెట్ట | 0.19 | ఇస్లావత్ భీమ్యా తండ్రి లక్ష్మి పతి (0.04) ఇస్లావత్ పంతులు తండ్రి జగ్న (0.15) యన్నం వీరేందర్ రెడ్డి తండ్రి సుధాకర్‌రెడ్డి ఇస్లావత్ శ్రీకాంత్ తండ్రి శంకర్ | 208 | 199 | 194 | 193 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 0.19 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూంలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూ లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO. 570/LA/PP/Advt/Pub/2025-26



SHRIRAM Finance వాహనముల బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీనపరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించబడినది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS27C 2817 | Cheruku Bhavani | MARUTHI SWIFT DZIRE VDI | 2015 |
| 2 | TS06UB 9588 | Thurpati Prabhudeva | TATA ACE ZIP XL | 2017 |
| 3 | TS27E 3928 | Kattershila Harish | MARUTHI EECO 5STR AC BS6 PETROL | 2021 |
| 4 | TS03UB 0217 | Naresh Yedelli | CHEVORLET TAVERA NEO | 2015 |
| 5 | AP29W 0241 | Ramulu Oruganti | CHEVORLET TAVERA NEO | 2012 |

AUCTION DATE:06-09-2025
VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL
గమనిక : వేలం తేది ప్రకటన నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును
SHRIRAM FINANCE LIMITED
H.No.6-2-7/35-B, 3rd Floor, Hyderabad Raod, Jangaon. Cell - 9985217519 , 98499 11793



సి.ఆర్. బ్రాడ్‌కాస్టింగ్ హైదరాబాద్ లిమిటెడ్
(CIN: U93000TG2000PLC033883) ఇ-మెయిల్: accounts@99tv.co
రిజిస్టర్డ్ ఆఫీస్: 3-5-912, 3వ అంతస్తు, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ- 500029

నోటీసు

సి.ఆర్. బ్రాడ్‌కాస్టింగ్ హైదరాబాద్ లిమిటెడ్ (''ది కంపెనీ'') సభ్యుల 25వ వార్షిక సర్వసభ్య సమావేశం (AGM) **సోమవారం, 29 సెప్టెంబర్, 2025న సాయంత్రం 05:00 గంటలకు,** 3-6-201, రాజ్ బహదూర్ గౌర్ హాల్, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029 వద్ద AGM సమావేశ నోటీసులో పేర్కొన్న అంశాలపై నిర్వహించడానికి జరుగుతుందని ఇందుమూలంగా **నోటీసు** ఇవ్వబడుతోంది.
దయచేసి గమనించండి, కంపెనీ వార్షిక నివేదికను సెప్టెంబర్ 4, 2025న కొరియర్ ద్వారా వాటాదారులకు పంపారు.

ఇ-ఓటింగ్:
కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 108 మరియు దాని కింద వర్తించే నియమాలకు అనుగుణంగా, ఆ నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై **CDSL ప్లాట్‌ఫామ్** ద్వారా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా (ఇ-ఓటింగ్) ఓటు వేసే సౌకర్యాన్ని సభ్యులకు అందిస్తుందని తెలియజేయడానికి కంపెనీ సంతోషిస్తుంది. చట్టప్రకారం మరియు న్యాయమైన మరియు పారదర్శక పద్ధతిలో, ఓటింగ్ మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియను పరిశీలించడానికి కంపెనీ కార్యదర్శి శ్రీ ఎం. రమణారెడ్డిని స్క్రూటినైజర్‌గా బోర్డు నియమించింది. కంపెనీల చట్టం, 2013 అనుగుణంగా నియమ నిబంధనల ప్రకారం దీనికి సంబంధించిన వివరాలు కింద ఇవ్వబడ్డాయి:

1. 2024-25 సంవత్సరానికి కంపెనీ యొక్క 25వ వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసు మరియు వార్షిక నివేదికను ఆగస్టు 29, 2025 నాటికి వాటాలను కలిగి ఉన్న అందరు సభ్యులకు పంపబడింది మరియు AGM నోటీసు పంపిన తేదీ సెప్టెంబర్ 4, 2025. 2024-25 సంవత్సరానికి వార్షిక నివేదికతో పాటు నోటీసును అందరు సభ్యులకు వారి రిజిస్టర్డ్ చిరునామాలకు అనుమతించబడిన రీతిలో పంపబడింది.
2. ఇ-ఓటింగ్ వ్యవధి శుక్రవారం, 26 సెప్టెంబర్, 2025న ఉదయం 09.00 గంటలకు ప్రారంభమై, ఆదివారం, 28 సెప్టెంబర్, 2025న సాయంత్రం 05.00 గంటలకు ముగుస్తుంది.
3. సోమవారం, 29 సెప్టెంబర్, 2025న జరగనున్న 25వ AGM సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఓటింగ్ ద్వారా సభ్యులు ఓటు వేయడానికి అర్హతను నిర్ణయించడానికి కంపెనీ సెప్టెంబర్ 22, 2025ని గడువు తేదీగా ('కటాఫ్ తేదీ') నిర్ణయించింది.
4. AGM నోటీసు పంపిన తర్వాత మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలను కలిగి ఉన్న తర్వాత వాటాలను సంపాదించి కంపెనీ సభ్యుడిగా మారిన ఏ వ్యక్తి అయినా, వార్షిక నివేదికలో మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఇ-ఓటింగ్ సూచనలను చూడవచ్చు. అయితే, ఒక వ్యక్తి ఇప్పటికే ఇ-ఓటింగ్ కోసం CDSLలో నమోదు చేసుకున్నట్లయితే, ఓటు వేయడానికి ప్రస్తుత యూజర్ ID మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు.
5. సభ్యులు గమనించాల్సిన విషయం ఏమిటంటే -
   ఎ. ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్‌ను CDSL సెప్టెంబర్ 28, 2025 ఆదివారం సాయంత్రం 5.00 గంటల తర్వాత IST అనుమతించబడదు మరియు ఆ సౌకర్యం వెంటనే నిలిపివేయబడుతుంది.
   బి. సభ్యులు తీర్మానంపై ఓటింగ్ వేసిన తర్వాత, వారు దానిని మరల మార్చడానికి అనుమతించబడరు.
   సి. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయని సభ్యులకు బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేసే సౌకర్యం AGMలో అందుబాటులో ఉంచబడుతుంది.
   డి. AGMకి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు కూడా AGMకి హాజరు కావచ్చు, కానీ మరోసారి ఓటు వేయడానికి అర్హులు కారు.
6. రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవైనా ప్రశ్నలు / ఫిర్యాదుల కోసం, సభ్యులు www.evotingindia.comలో సహాయ విభాగం కింద అందుబాటులో ఉన్న తరచుగా అడిగే ప్రశ్నలు ("FAQs") మరియు ఇ-ఓటింగ్ మాన్యువల్‌ను చూడవచ్చు లేదా helpdesk.evoting@cdslindia.comకు ఇమెయిల్ రాయవచ్చు. లేదా కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీస్‌లోని కంపెనీ CFO శ్రీ చెన్నకేశవ రావు వయ్యకంటిని 3-5-912, 3వ అంతస్తు హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029 వద్ద సంప్రదించవచ్చు. (కాంటాక్ట్: 9848019297, ఇ-మెయిల్: chennar@yahoo.com)

సి.ఆర్. బ్రాడ్‌కాస్టింగ్ హైదరాబాద్ లిమిటెడ్

స్థలం: హైదరాబాద్
తేదీ: 04.09.2025

సం/-
నివేదిత సురవరం
డైరెక్టర్
DIN: 02231782

# పర్యావరణానికి పెనుప్రమాదం

లక్ష్యాలు ఏవైనా, యుద్ధ ప్రాతిపదికపై చర్యలు ఉండాలి. 2070 నాటికి 'సున్నా ఉద్గారాలు' సూత్రాన్ని ప్రతిపాదిస్తున్న భారత ప్రభుత్వం, ఆ దిశగా అడుగులు ప్రారంభించకపోగా, పర్యావరణ సమస్యలు పెంచే చర్యలకు పాల్పడుతున్నది. జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వార్ ప్రాంతంలో చేపట్టిన నాలుగు హైడ్రోపవర్ ప్రాజెక్టులే ఇందుకు నిదర్శనం. రాబోయే ప్రమాదాలను అధికారిక నివేదికే పేర్కోవడాన్ని, హెచ్చరించడాన్ని గమనించాలి. ఈ ప్రాజెక్టుల సమీపంలో హిమనదీయ సరస్సులకు ఆకస్మిక వరదలు (జిఎల్ఓఎఫ్) సంభవిస్తే, ప్రాణ, ఆస్తి నష్టం తీవ్రంగా ఉంటాయన్నది నివేదిక సారాంశం. ప్రమాదాలను ప్రేరేపించే ఈ ప్రాజెక్టులతో జాగ్రత్తగా ఉండాలన్న సూచన నివేదికలో ఉంది. జమ్మూకశ్మీర్‌లో హైడ్రోపవర్ పరిశ్రమ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, ప్రాజెక్టులు నిర్మించడానికి వేగం గా అనుమతులు ఇస్తోంది. అయితే, ఈ ప్రాజెక్టుల వల్ల ఏర్పడే పర్యావరణ మార్పుల ప్రభావాలతో హిమానీనదులకు వరద, భూకంపాలు వంటి సమస్యలు పొంచి ఉంటాయి. కానీ, ప్రమాదాలు నివారించడానికి తీసుకుంటున్న చర్యలు శూన్యం. నష్టాలపై స్పష్టత మృగ్యం. ఇలాంటి హైడ్రో ప్రాజెక్టులు విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడతాయి. అందులో అనుమానం లేదు. కానీ, అదే సమయంలో ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, పర్యావరణ సమస్యలు తలెత్తుతాయి. ప్రాజెక్టులను హడావుడిగా ఆమోదించడం కాదు.. రాబోయే పరిణామాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. ప్రమాదాలపై సమగ్ర అంచనాలు సిద్ధం చేసుకోవాలి. అయితే, జమ్మూకశ్మీర్‌లో, సాధ్యమైనంత తక్కువ నష్టంతో ప్రాజెక్టులు అమలయ్యేలా చర్యలు లేనేలేవు. ఫలితంగా, ఆకస్మిక వరదలతో ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలు అతలాకుతలమవుతాయి. భూకంపాలు పెరుగుతాయి. భారీ నష్టాలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.రకరకాల అంటు వ్యాధులు ప్రబలుతాయి. పరిమిత సాంకేతిక పరిజ్ఞానం ఈ సమస్యలకు ఆజ్యం పోస్తున్నది. ఆర్థికపరమైన కేటాయింపులు తగినంతగా లేకపోవడంతో ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరుగుతుంది. భారం తడిసి మోపెడవుతుంది. ఈ ప్రాజెక్టులకు అటు ప్రభుత్వాలు, ఇటు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారా? అన్నది ప్రశ్న. వీటి సాంకేతికత, ఆర్థిక లాభదాయకతలపై ఎన్నో అనుమానాలు. ప్రాజెక్టు పనులకు వరదలు, భూకంపాల వల్ల ఏర్పడే ఆటంకాలను ఏ విధంగా ఎదుర్కోవాలన్న ప్రశ్నకు అధికారుల వద్ద సమాధానం లేదు. ప్రాజెక్టులు ఉన్న ప్రాంతంలో పర్యావరణం, జన జీవనంపై ప్రభావం తదితర అంశాలను పరిగణలోకి తీసుకున్న దాఖలాలు లేవు. అధికారిక నివేదికలోని అంశాలే ప్రమాద ఘంటికలు మోగిస్తుంటే, వాస్తవ పరిస్థితుల తీవ్రత అంతకు పదిరెట్లు ఉంటుంది. ప్రజలకు మేలు.. దేశానికి లాభం చేకూర్చకుండా, ఇష్టానుసారంగా ప్రాజెక్టులు నిర్మించడం వల్ల ఏం లాభం? ఎవరికి ప్రయోజనం? పర్యావరణ పరిరక్షణకు, హైడ్రోపవర్ ప్రాజెక్టులకు మధ్య ఘర్షణ నిన్నమొన్నటిది కాదు. అయితే, రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్య సమస్యను, అధికమవుతున్న ఉష్ణోగ్రతలను పరిగణనలోకి తీసుకుంటే, గతం కంటే ఇప్పుడు ఈ ప్రాజెక్టులను అత్యంత జాగ్రత్తగా చేపట్టాల్సిన అవసరం పెరిగింది. దేశాభివృద్ధికి ప్రాజెక్టులు అవసరం. కాదనడానికి వీల్లేదు. అదే సమయంలో, ప్రజారోగ్యం, ప్రజా సంక్షేమం కూడా అవసరమే. ఈ రెంటినీ సమన్వయం చేసుకుంటూ, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. భూకంప తీవ్రతను, వరద ఉధృతి ప్రమాదాలను అంచనా వేసి, నివారణ చర్యలు చేపట్టాలి. స్థానికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాలు చేపట్టాలి. నివేదికలో పేర్కొన్న అంశాలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రమాదాలపై ఉదాసీనత వహించకుండా అధికార యంత్రాంగం అధ్యయనాలు జరపాలి. సాధ్యమైనంత తక్కువ నష్టంతో ప్రాజెక్టుల అమలుకు రంగం సిద్ధం చేసుకోవాలి. పారదర్శకంగా, సమగ్ర పరీక్షలు నిర్వహించాలి. నిపుణుల కమిటీలతో అధ్యయనాలు పూర్తి చేయాలి. ప్రాజెక్టులను రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, దేశాభివృద్ధికి, ప్రజల పురోగతికి ఉపయోగపడేలా చూడాలి. పర్యావరణ పునరుద్ధరణ, స్థానిక సమాజ ప్రశాంతత, భూమి భద్రత వంటి అంశాలలో రక్షణాత్మక చర్యలు తీసుకోవటం ద్వారా మాత్రమే ప్రాజెక్టులు విజయవంతమవుతాయి. సురక్షితంగా ఉంటాయి. ప్రజలకు ఉపయోగపడతాయి. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. లాభసాటి ప్రాజెక్టుల కోసం లోతైన చర్చలు.. పాలనాపరమైన చర్యలు అవసరం. ఇవేవీ లేకుండా , జాగ్రత్తలు తీసుకోకుండా చేపట్టే ప్రాజెక్టుల వల్ల నష్టమే తప్ప ప్రయోజనం ఉండదు.

ప్రజాపక్షం
05-09-2025, గురువారం

# తెరపడని కెసిఆర్ అంతఃపుర యుద్ధం!


ఎస్.కె. జకీర్

కవిత సస్పెన్షన్‌తో కేసీఆర్ అంతఃపుర యుద్ధానికి తెరపడినట్టు కాదు. ఈ కథ ముగింపునకు చాలా సమయం ఉంది. అంతఃపురంలో జరుగుతున్న యుద్ధం అనేక మలుపులు తిరుగుతోంది. కవితను సస్పెండ్ చేస్తే ఆమె మౌనంగా ఉండదని కెసిఆర్, కెటిఆర్‌కు తెలుసు. కవిత 'అణుబాంబు' విసరాలనే వాళ్ళు కోరుకున్నారేమో? ఆ అణుబాంబు తమపైన కాకుండా 'వేరే వ్యక్తుల'పై విసరాలని కూడా భావించారేమో? అసలు బిఆర్ఎస్ నుంచి 'ఎవరికి' పొగ బెట్టాలనుకుంటున్నారు? 'ఎవరి'ని బయటకు పంపించాలని అనుకుంటున్నారు? మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావులను లక్ష్యంగా చేసుకొని కవిత ఎందుకు 'చెలరేగినట్లు'? ఆమె సొంత వ్యాఖ్యలా? లేక ఇంకెవరయినా 'స్క్రిప్ట్' రాసిచ్చారా? హరీశ్ రావు లండన్‌లో ఉన్నారు.

ఆయన, తనపై ఇలాంటి 'దాడి' జరుగుతుందని ఊహించలేని అమాయకుడు కాదు. దానికి విరుగుడు కూడా తెలిసిన వ్యక్తి. కాళేశ్వరంపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఆయన వాదనా పటిమను ప్రశంసిస్తూ 'ఆరడుగుల బుల్లెట్టు' అంటూ బిఆర్ఎస్ పార్టీ కామెంట్ చేసింది. ఆరడుగుల బుల్లెట్టుపైనే కవిత బుల్లెట్లు కాల్చినప్పుడు ఆ పార్టీ తక్షణం స్పందించలేదు. 2018 ఎన్నికల సందర్భంగా 27 మంది బిఆర్ఎస్ అభ్యర్థులకు హరీశ్ రావు డబ్బు పంపించారని, కెటిఆర్ ను ఓడించేందుకు సిరిసిల్లలో ప్రత్యర్థులకు 60 లక్షలు పంపిణీ చేశారని కవిత చేసిన ఆరోపణలు తీవ్రమైనవి. వీటిపై పార్టీ స్పందించవలసి ఉన్నది. హరీశ్ రావుకు కెసిఆర్, కెటిఆర్ వెన్నుదన్నుగా నిలబడని పక్షంలో కవిత ఆరోపణల 'వెనుక' ఉన్న వారి పట్ల సందేహాలు వ్యక్తమవుతాయి. హరీశ్ రావు అనేక అవమానాల మధ్య కూడా దాదాపు పదేండ్లుగా కెసిఆర్ వెన్నంటే ఉన్నారు. పార్టీలో ఆయన 'పొటెన్షియల్' నాయకుడు. ఆయన వలన ఎప్పటికయినా తమ అధికార కేంద్రాలకు 'ముప్పు' అని తండ్రీ, కొడుకులలో ఒక భావన ఉన్నట్టు చాలా కాలంగా ప్రచారం ఉన్నది.

సరే, మొత్తం మీద ఇంటిగుట్టు రట్టయ్యింది. కెసిఆర్ పార్టీ పరువు బజారుకెక్కింది. ఈ పరిణామాలన్నీ కెసిఆర్ నాయకత్వ వైఫల్యానికి సూచన. పార్టీపై ఆయన పట్టు సడలుతున్నదనే అనుమానాలకు బలం చేకూర్చే ఘటనలివి. లేకుంటే గోటితో పోయే వ్యవహారాన్ని గొడ్డలి దాకా ఎందుకు తెచ్చుకుంటారు? కెటిఆర్‌కు అనుభవరాహిత్యం ఉండవచ్చు, కానీ కెసిఆర్ ఏమి చేస్తున్నట్టు? బిఆర్ఎస్ బిజెపి విలీనం కుట్ర గురించి కవిత ఆరోపించినపుడే కెసిఆర్ మీడియా ముందుకు ఎందుకు రాలేకపోయారు? ఆయన బలహీనత ఏమిటి? ఆయన నిస్సహాయత ఏమిటి?

"పార్టీ వ్యతిరేక కార్యకలాపాల పేరుతో నన్ను సస్పెండ్ చేశారు. పార్టీ కండువా కప్పుకుని పోరాటాలు చేస్తే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఎలా అవుతాయి? బిసిల కోసం పోరాటం చేస్తే నాపై దుష్ప్రచారం చేశారు. హరీష్ రావు, సంతోష్ జోగినపల్లి నాపై విష ప్రచారం చేస్తున్నారు. హరీష్‌రావు, సంతోష్ ఇళ్లు బంగారమయం అయితే బంగారు తెలంగాణ కాదు. నాపై కుట్ర జరుగుతుందని చెప్పినా పట్టించుకోలేదు. 103 రోజులైనా వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అడగలేదు. మహిళా ఎమ్మెల్సీని బాధపెడితే కెటిఆర్ అడగరా?వ్యక్తిగత లబ్ధి కోరుకునేవారు నన్ను బయటకు పంపారు. పార్టీలో ఏం జరుగుతుందో మా నాన్న తెలుసుకోవాలి. నేను కూడా కెసిఆర్ లాగే ముక్కుసూటిగా మాట్లాడతా. రేపు కెసిఆర్, కెటిఆర్ పై కూడా కుట్ర జరగొచ్చు. పార్టీని సొంతం చేసుకోవాలని కుట్ర చేస్తున్నారు. ఒకే విమానంలో రేవంత్‌తో కలిసి హరీష్ ప్రయాణించారు. రేవంత్‌కు హరీష్‌రావు సరెండర్ అయ్యారు. ఆ తర్వాతే నాపై కుట్రలు మొదలయ్యాయి. హరీష్‌రావు, రేవంత్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉంది. రామన్నా.. హరీష్, సంతోష్ ల నుంచి పార్టీకి ప్రమాదం ఉంది. వాళ్లను పక్కనపెడితేనే పార్టీ బతుకుతుంది. హరీష్ ట్రబుల్ షూటర్ కాదు. ట్రబుల్ క్రియేట్ చేసి ఆ ట్రబుల్ ను పరిష్కరించానని హరీష్ చెప్పుకుంటారు. కెసిఆర్ కు రాసిన నా లేఖను సంతోష్ రావు విడుదల చేయించాడు'' అని తన సస్పెన్షన్ తర్వాత కెసిఆర్ కూతురు కవిత సెప్టెంబర్ 3 న మీడియా సమావేశంలో ఆరోపించారు.

"అధికారంలో ఉన్నప్పుడు కూడా కెసిఆర్ కు చాలా సార్లు వీళ్ళ అవినీతి గురించి చెప్పాను. చాలాసార్లు హరీష్, సంతోష్ ల అక్రమాలకు అడ్డుకట్ట కూడా వేశాను. ఇన్ని రోజులు ఈ రెండు గ్యాంగుల అరాచకాలపై ఇంటర్నల్ గా పోరాడాను, ఇప్పుడు బయటకు వచ్చి పోరాడుతా. నా దగ్గర చాలా సమాచారం ఉంది, ఒక్కొక్కటిగా బయటపెడతా. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అవినీతిపై పల్ల రాజేశ్వర్ రెడ్డి నాకు సమాచారం ఇచ్చారు. జనగామ టికెట్ విషయంలో ఇద్దరు మధ్య గొడవ ఆ కారణంగానే. నాకు కొన్ని డాక్యుమెంట్స్ పంపించారు. నా దగ్గర ఉన్న విషయాలన్నీ బయట పెడితే బిఆర్ఎస్ నేతలంతా చాలా ఇబ్బంది పడతారు. ఫామ్ హౌస్‌లో జరుగుతున్న ప్రతి సమాచారం కాంగ్రెస్ నేతలకు వెళుతుంది. కెటిఆర్‌ను ఓడించేందుకు హరీష్ కుట్ర చేశారు. సిరిసిల్లకు రూ.60 లక్షలు పంపించారు. నాకు ఇప్పుడు ఆరడుగుల బుల్లెట్ గాయం చేసింది. తర్వాత మీకు కూడా ఆరడుగుల బుల్లెట్ తో ప్రమాదం ఉంది. గతంలో పార్టీకి వెన్నుపోటు పొడవాలని హరీష్ చూశారు. హరీష్ వల్లనే ఈటల, మైనంపల్లి, జగ్గారెడ్డి, విజయశాంతి, విజయరామారావు పార్టీ వీడారు. దుబ్బాక, హుజూరాబాద్ ఓటమికి హరీష్ కారకుడు. సంతోష్‌రావుకు ధనదాహం చాలా ఎక్కువ. నేరెళ్ల దళితులను సంతోష్‌రావు ఇబ్బందిపెట్టారు. కాంగ్రెస్‌తో హరీష్, సంతోష్ గ్యాంగులు కుమ్మక్కయ్యాయి. హరీష్, సంతోష్ మేకవన్నెపులులు''అని ఆమె ఆరోపణలు గుప్పించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బిఆర్ఎస్ పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. పార్టీ అధినేత కెసిఆర్ ఆసుపత్రిపాలు కావడం, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ ఒక్క సీటు కూడా గెలవకపోవడం, ఇదే సమయంలో పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారడం వంటివి పార్టీని డైలమాలో పడేశాయి. ఇప్పుడు ఆ పార్టీకి కష్టాలు రోజురోజుకు మరింతగా పెరుగుతున్నాయి. వీటికితోడు పార్టీలోని కీలక నాయకుల మధ్య విభేదాలు బయటపడటం పార్టీకి మరింత తలనొప్పిగా మారింది. పార్టీలో ఎమ్మెల్సీ కవిత వ్యవహారం కూడా పెద్ద హాట్ టాపిక్‌గా మారింది. పార్టీలో కెసిఆర్ నాయకత్వం తప్ప మరొకరు ఎవరూ లేరని, కెసిఆర్ స్థాయిలో ఇంకెవరూ లేరంటూ ఆమె పరోక్షంగా కెటిఆర్‌పై కామెంట్స్ చేశారు. కవిత, మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మధ్య వాదోపవాదాలు వివాదాస్పదంగా మారాయి. ఒకరిపై ఒకరు పరోక్షంగా విమర్శలు చేసుకోవడం పార్టీలో అంతర్గత గొడవలు మరింతగా పెరిగాయని సూచిస్తోంది.

మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణ కోరుతూ కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయడం బిఆర్ఎస్‌కు రాజకీయంగా ఇబ్బందులు సృష్టిస్తోంది. పార్టీలోని కీలక నేతలు అరెస్ట్ అయ్యే అవకాశం ఉందని స్వయంగా కెసిఆరే గతంలో వ్యాఖ్యానించారు. కెసిఆర్ తో పాటుగా హరీష్ లాంటి నేతలు అరెస్ట్ అయితే మాత్రం పార్టీ ఇరకాటంలో పడే అవకాశం ఉంది. కాళేశ్వరం వంటి కీలక అంశాలపై చర్చ సమయంలోనూ కెసిఆర్ అసెంబ్లీకి రాకపోవటం, నివేదికపై చర్చలో ఆయన పాల్గొని సమాధానం చెప్పకపోవడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి.

అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో పాటు, బిజెపి కూడా బిఆర్ఎస్ నాయకులను తమ పార్టీలోకి చేర్చుకుంటోంది. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు పార్టీని వీడుతుండటం బిఆర్ఎస్‌కు పెద్ద దెబ్బ. ఇప్పటికే గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరారు. మరికొంతమంది మాజీ ఎమ్మెల్యేలు కూడా కాషాయం పార్టీ గూటికి చేరేందుకు రెడీ అయిపోతున్నారని ప్రచారం కూడా సాగుతోంది. బిఆర్ఎస్ లోని కీలక నేతలపై ఆ పార్టీ ఫోకస్ చేసినట్లుగా తెలుస్తోంది. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం కాబోతుందనే వార్తలను కూడా బిఆర్ఎస్ సమర్థవంతంగా తిప్పికొట్టడంలో విఫలమవుతున్నది. కవిత నుంచి ఎపి బిజెపి ఎంపి సిఎం రమేష్ వరకు 'విలీనం' అంటూ చేసిన వ్యాఖ్యలపై ప్రజల్లో చర్చ జరుగుతోంది.

కాగా కవిత ఎపిసోడ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తావన రావడం మరొక హాట్ టాపిక్. రేవంత్ కు హరీశ్ లొంగిపోయారని ఆమె నేరుగా ఆరోపించారు. తనను కెసిఆర్ కుటుంబం గొడవల్లోకి లాగడాన్ని రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పిగొట్టారు. "చేసిన పాపాలు ఊరికే పోవు. చెత్తగాళ్ళ వెనుక నేను ఎందుకు ఉంటా. నేను నాయకుడిని ఉంటే ముందు ఉంటా. చేసిన పాపాలు ఊరికే పోవు. కచ్చితంగా పాపాలు వెంటాడుతూనే ఉంటాయి. అనుభవించి తీరాల్సిందే. ఆయన వెనుక ఈయన, ఈయన వెనుక ఆయన ఉన్నాడని అంటున్నారు. హరీష్ రావు, సంతోష్ వెనుక రేవంత్ రెడ్డి ఉన్నట్టు ఒకరు, కవిత వెనుక ఉన్నారని మరొకరు అంటున్నారు. మీకు మీరు పంపకాల్లో వచ్చిన పంచాయతీ మీరే పూడ్చుకోవాలి. జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. మీ వివాదంలోకి మీ కుటుంబ, కుల పంచాయతీలోకి మమ్మల్ని లాగకండి. మాకు ఎలాంటి ఆసక్తి లేదు. మిమ్మల్ని ప్రజలు ఎప్పుడో తిరస్కరించారు. మీరు కాలంచెల్లిన వెయ్యి రూపాయల నోటు లాంటి వారు. బిఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ'' అని సిఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో అన్నారు.

తెలంగాణలో ప్రతీ అంశం కెసిఆర్ చుట్టూనే గతంలో తిరుగుతుండేది. భారత్‌లోని ప్రాంతీయ పార్టీలన్నింటిలో సాధారణంగా అధ్యక్ష స్థానం ఒకే కుటుంబం చేతిలో ఉంటుంది. పార్టీలో నంబర్‌వన్ స్థానంలో ఆ కుటుంబం వారే ఉంటారు. కొన్ని సందర్భాల్లో నంబర్ టూ స్థానంలో కూడా కుటుంబ సభ్యులే ఉంటారు. ఆ తర్వాతి స్థానాల్లో ఇతర నేతలు ఉంటారు. అయితే ఈ విషయంలో బిఆర్ఎస్‌కు ఒక మినహాయింపు ఉంది. బిఆర్ఎస్‌లో నంబర్ వన్ మాత్రమే కాదు, టూ, త్రీ, ఫోర్, ఫైవ్ కూడా.. అంటే పార్టీలో మొదటి అయిదు స్థానాలూ కెసిఆర్ కుటుంబ సభ్యులవే. వేరే ఎవరూ ఆ స్థానాల్లోకి వెళ్లలేకపోయారు.

ఇదిలా ఉండగా, బిఆర్ఎస్ పార్టీకి చరిత్ర ఒక అవకాశం ఇచ్చింది. ఆ పార్టీ ఆ అవకాశాన్ని వదులుకుంది. పోరాటం నుంచి వచ్చిన పార్టీ కాబట్టి మిగిలిన ప్రాంతీయ పార్టీల కంటే భిన్నంగా ఉంటుందని అనుకున్నారు. కానీ, అలా జరగలేదు. ఉద్యమకారులను అధికారంలో భాగస్వాములను చేయలేదు. తెలంగాణ ఏర్పడిన తరువాత అధికారమంతా కెసిఆర్ కుటుంబం చేతిలో కేంద్రీకృతమైన కారణంగానే ఈ సంక్షోభ పరిస్థితులు తలెత్తాయి. తెలంగాణ ఉద్యమం ప్రజాస్వామ్య సంస్కృతి నుంచి వచ్చింది. కానీ, రాష్ట్రం వచ్చిన తర్వాత అధికారం అంతా ఒకే కుటుంబం దగ్గర ఉంది. ఏ శాఖ మంత్రి దగ్గరకు వెళ్లినా ముఖ్యమంత్రిని అడిగి చేస్తాననే చెబుతుండేవారు. వన్ మ్యాన్ షో గా వ్యవహారాలన్నీ సాగాయి. కెసిఆర్ పిల్లలు, బంధువులు తెలంగాణ ఉద్యమంలో పోరాడి, ఎన్నికల్లో గెలిచి పదవులు చేపట్టారని వాదించే కెసిఆర్ 'భజన మండలి' ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి కెసిఆర్ ప్రభుత్వంపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ఆ కుటుంబానికి 'ఎటిఎం' గా మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక కెసిఆర్ కుటుంబం అవినీతి మీద విచారణ చేపడతామంటూ ఎన్నికలకు ముందు ప్రకటించినట్టుగానే పిసిఘోష్ కమిషన్ ను నియమించి, ఆ రిపోర్టు ఆధారంగా కెసిఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం ముందు 'దోషులు'గా ఎస్టాబ్లిష్ చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయం సాధించారు. మిషన్ భగీరథ, ఔటర్ రింగ్ రోడ్ టోల్ కేటాయింపులు వంటి వాటిలోనూ అవినీతిపై ఆరోపణలున్నవి. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రుల మీద భూ ఆక్రమణ ఆరోపణలు వచ్చాయి. ధరణి వెబ్ సైట్ సవరణలను ఆధారం చేసుకుని వేల కోట్ల లావాదేవీలు తెలంగాణలో జరిగినట్లు కవిత ఆరోపణలే సాక్ష్యం. తెలంగాణ ఏర్పడ్డాక భూ ఆక్రమణలు పెరిగాయి. ఇసుక మాఫియా పెరిగింది. రియల్ ఎస్టేట్ వాళ్లే రాజకీయాలను శాసిస్తు వచ్చారు. తానొక్కడే తెలంగాణ కోసం కొట్లాడినట్టు కెసిఆర్ చెప్పుకుంటూ వచ్చారు. తనను ప్రశ్నించడం అంటే అభివృద్ధిని అడ్డుకోవడమే అని ప్రచారం చేశారు. ఇలా నిరంకుశ పాలనను తీసుకొచ్చి, దాని చాటున విచ్చలవిడిగా వనరులను దోచుకోవడానికి అధికారాన్ని వాడుకున్నారు. కుటుంబ ఆర్థిక బలం పెంచుకుని దాని ఆధారంగా రాజకీయ అధికారం చెలాయించారన్న అభియోగాలున్నవి.

## గురువుల ప్రాధాన్యతకు గుర్తింపు...

మారుతున్న కాలానికి అనుగుణంగా చదువుల్లో గుణాత్మకమైన మార్పురావాలి. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలి. విద్యాబోధనలో సులభమైన పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. వాటిని అందుకుని నాణ్యతా ప్రమాణాల గల విద్యను భావితరాలకు అందించాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య గల సంబంధం కేవలం తరగతి గదులకే పరిమితమయ్యే గురుశిష్యుల సంబంధం మాత్రమే కారాదు. విజ్ఞానాన్ని ప్రపంచం నలుచెరగులా వ్యాపింప చేసి, అభివృద్ధికి ఆలంబనగా ఉండాలి. ఉపాధ్యాయులు నవ ప్రపంచ నిర్మాతలు. విద్యార్థులకు మార్గ నిర్దేశకులు. విశ్వానికి వెలుగు రేఖలు ఉపాధ్యాయులు.

ఉపాధ్యాయుల హక్కులను బాధ్యతలను గుర్తు చేస్తూ, వారిని గౌరవించే ప్రక్రియలో భాగంగా విద్యా రంగానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 5 వ తేదీని జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. అజ్ఞానమనే అంధకారం నుండి విజ్ఞానమనే వెలుగువైపు పయనింపచేసే శక్తి కేవలం ఉపాధ్యాయులకే సాధ్యం. ప్రపంచ ప్రగతి సాధన ఉత్తమ విద్య ద్వారా మాత్రమే సాధ్యం. ఉత్తమ నాణ్యతా ప్రమాణాలను నెలకొల్పి, విద్యార్థుల్లో నైపుణ్యానికి ఉపాధ్యాయులు, విద్యావంతులు కృషి చేయాలి. కంఠస్థం చేయడం వలన కంఠశోష తప్ప ప్రయోజనం శూన్యం. దురదృష్ట వశాత్తూ ఈనాటికీ చాలా మందికి విద్యావకాశాలు గగనకుసుమంలా మారాయి. కొంతమంది ఇంకా బాల కార్మికులుగా, వీధి బాలల్లా మిగిలి పోతున్నారు. ఒకవైపు ఇలాంటి పరిస్థితులు తాండవిస్తుంటే, మరొకవైపు నాణ్యతలేని విద్యల వలన ఉద్యోగావకాశాలు సన్నగిల్లుతున్నాయి. నైపుణ్యం లోపించిన చదువుల వలన ప్రగతి సాధ్యం కాదు. ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. నాణ్యమైన విద్య దేశంలో ప్రతీ ఒక్కరికీ అందాలి. సక్రమమైన విద్యల వలన విద్యావంతులు విభిన్న రంగాల్లో తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి దేశాభివృద్ధిని శిఖరాగ్ర భాగంలో నిలబెట్టగలరు. ప్రపంచగతిని మార్చగలరు. విద్యార్థులంతా చక్కని విద్యా సాధనతో విలువలతో కూడిన నవ ప్రపంచాన్ని సృష్టించడమే ఉపాధ్యాయ దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం కావాలి. భావితరాల బంగారు భవిష్యత్తులో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహించాలి.

(సెప్టెంబర్ 5,ఉపాధ్యాయ దినోత్సవం)

సుంకవల్లి సత్తిరాజు,
9704903463.

## గ్రహణం వీడని నక్కలగండి ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు

ఎస్ఎల్‌బిసి నక్కలగండి ప్రాజెక్టు కోసం 40 ఏళ్ల క్రితం మొదలైన ఉద్యమ ప్రస్థానం, దాని కోసం ఎన్నో ఉద్యమాలు, ఎన్నో సమరశీల పోరాటాలు, వందల కిలోమీటర్ల పాదయాత్రలు చేసి కృష్ణ జలాల కోసం ఎదురుచూసి వయసు మళ్ళిన, అమరులైన, అభాగ్యులైన బీద, పేద, బక్క రైతులు ఎందరో. నల్గొండ జిల్లా కరువు మండలాలుగా పేరుగాంచిన గిరిజనులు ఎక్కువగా నివసించే ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు, ఆలేరు, నల్గొండ ప్రజల రైతుల బ్రతుకు లు అగమ్యగోచరం. వర్షాధార పంటలపై ఆధారపడి జీవించే ఈ ప్రాంత ప్రజ లు వర్షం ఉంటే పంటలు, లేకుంటే వలసలు వారి జీవన విధానం. అందుకే 2007వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ. రాజశేఖర్ రెడ్డి గారు నక్కలగండి వద్ద ప్రాజెక్టు కోసం శంకుస్థాపన చేశారు. ఆ ప్రాజెక్టులోకి 7.5 టిఎంసి కెపాసిటీ గల నీటిని నింపడానికి శ్రీశైల సొరంగ మార్గం ద్వారా నీటిని తీసుకొచ్చి నక్కలగండిని నింపి దానిద్వారా కరువు ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు, నల్గొండ, ఆలేరు నియోజకవర్గాల ప్రజలకు రెండు లక్షల 50 వేల ఎకరాల సాగునీరు కోసం మరియు అక్కడి ప్రజల త్రాగునీరు అలాగే హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏర్పడిన ప్రాజెక్టు నేటికీ 20 సంవత్సరాలైనా దానికి ముగింపు, ముక్తి కలగలేదు, గ్రహణం వీడలేదు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది పాలకులు మారినా, అధికారులు మారినా, ప్రజాప్రతినిధులు మారిన ఆ ప్రాజెక్టు దశ మాత్రం మారలేదు. ఇప్పటికీ అనాథగానే మిగిలి ఉంది, అసంపూర్తిగానే ఉంది. సొరంగం పూర్తి కాలేదు. ప్రాజెక్టుకు అనుబంధ కాలువలు ఇంకా మొదలు పెట్టలేదు. ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం అందని కుటుంబాలు ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నాయి. కేవలం ఐదు సంవత్సరాలలో పూర్తిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం పాలకులు, 20 సంవత్సరాలైనా నక్కలగండి ప్రాజెక్టుని ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారు? ఇది ఆ ప్రాంత అధికార, రాజకీయ పార్టీల, నాయకుల చేతగానితనం, ప్రభుత్వాలను ప్రతిఘటించే తిరుగుబాటుతత్వంలేని నాయకులు అసమర్థతతో ప్రాజెక్టుకు విముక్తి కలగడం లేదు. ప్రాజెక్టుకోసం గత ప్రభుత్వం అరకొర నిధులు ఇవ్వడం, అవి అందులో పని చేసే ఉద్యోగుల జీతభత్యాల కోసం సరిపోయేవి. పది సంవత్సరాల కాలయాపన తర్వాత ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం కొన్ని నిధులు కేటాయించినా ప్రాజెక్టు పని మాత్రం వేగవంతం కావడం లేదు. సొరంగం కంటే ముందుగా ప్రాజెక్టు కట్టను పూర్తిచేసి దానికి గేట్లు అమర్చి ప్రాజెక్టు గల అనుబంధ కాలువలను పూర్తి చేస్తే బాగుండేది. ఎందుకంటే దుందుభి (డిండి) నదిపై నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు దుందుభినది సంవత్సరంలో వర్షాకాల సమయంలో కనీసం నెలరోజులు పొంగి ప్రవహించి ఆ నీరు మొత్తం వృధాగా నాగార్జునసాగర్ లోకి అటు నుండి సముద్రం పాలవుతుంది. వృధాగా పోయే ఈ నీటితో నక్కలగండి ప్రాజెక్టును నింపవచ్చును. ఆ ప్రాజెక్టును కొంతమేర నీటితో నింపితే అక్కడి ప్రజలకు బావులు, బోర్లు తేమతో ఉంటాయని వారి నమ్మకం. నాలుగు దశాబ్దాల కాలం నుండి ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, వందల కిలోమీటర్ల పాదయాత్రలు, ఎడ్ల బండ్లతో ఊరేగింపులు చేసినా ఆ ప్రాంత మట్టి మనుషుల ఓపికను, సహనాన్ని, మంచితనాన్ని వారి మనోభావాలను పాలకులు అర్థం చేసుకుంటారని బడ్జెట్లో ఎస్ఎల్‌బిసి నక్కల గండి ప్రాజెక్టుకు ప్రత్యేక నిధులు కేటాయించి మీకు మిగిలిన మూడేళ్ల పరిపాలన కాలంలోనైనా గ్రహణం పట్టిన ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి, ఆ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం ప్రతి గ్రామానికి కృష్ణమ్మ జల ప్రవాహం చేరాలని దానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని, మరో ఉద్యమానికి నాంది పడే అవకాశాలు లేకుండా పాలకులు పరిశీలిస్తారని, ప్రాజెక్టును పూర్తి చేస్తారని ఆ ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

యాసాని కరుణాకర్ రెడ్డి
STUTS రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు
9866103202




# సిపిఐ మొదటి కాంగ్రెస్

### బొంబాయి, 1943



1943 మే 23 నుంచి జూన్ 1 వరకు బొంబాయిలో జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) మొదటి కాంగ్రెస్ (జాతీయ మహాసభ) జాతీయ జీవనంలో గొప్ప సంఘటన. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ముమ్మరంగా రాజకీయ పోరాటాల మధ్యలో ఆ మహాసభ జరిగింది. ప్రపంచ ఫాసిజం ప్రథమ శత్రువుగా పోరాటం చేయాలని అది నిర్ణయించింది.

పార్టీపై నిషేధం అంతకుముందే ఎత్తివేయబడింది. పార్టీ కాంగ్రెస్‌కు దేశం నలుమూలలనుంచీ 139 మంది ప్రతినిధులు హాజరైనారు. దేశ రక్షణకోసం నేషనల్ ఫ్రంట్ (జాతీయ సంఘటన), జాతీయ ప్రభు త్వం గూర్చి అది చర్చించింది. 'పీపుల్స్ వార్' (ప్రజాయుద్ధం) పిలుపు ఇచ్చింది. ఫాసిస్టు వ్యతిరేక సంఘటన ఏర్పాటు అందులో కీలకాంశం. ఆ సమయానికి పార్టీ సభ్యత్వం 5000 నుంచి 15,000లకు పెరిగింది.




1931 పార్టీ నిబంధనావళి స్థానంలో 1943 నిబంధనావళి ఆమోదించబడింది. అప్పటికి పార్టీ జాతీయశక్తిగా ఎదిగింది. పార్టీ పెద్ద ఎత్తున ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్టీ(మాస్ పార్టీ)గా రూపొందే బాటలో ఉంది. స్వాతంత్ర్య ప్రేమికులైన ప్రజలందరి జాతీయ ఐక్యసంఘటన నిర్మాణం కర్తవ్యంగా పార్టీ నిబంధనావళి నిర్దేశించింది.

సిపిఐ చిహ్నం ఐదు కోణాల ఎర్రని నక్షత్రం. దాని మధ్యలో అడ్డంగా సుత్తి–కొడవలి. దానిచుట్టూ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అని ముద్ర.

పార్టీ ప్రధాన కార్యదర్శిగా పి.సి.జోషి ఎన్నుకోబడ్డారు.

### భారతదేశ స్వాతంత్ర్యం : సిపిఐ

ఎన్నో పోరాటాలతో ఆగస్టు 15, 1947న సాధించుకున్న భారతదేశ స్వాతంత్ర్యాన్ని పిసి జోషి నాయకత్వంలో సిపిఐ హృదయపూర్వకంగా స్వాగతించింది. అనేక సమావేశాలు, ఊరేగింపులు, ప్రదర్శనలు నిర్వహించింది. సిపిఐ వారపత్రిక "పీపుల్స్ ఏజ్'' 1947 ఆగస్టు 3న ఇలా రాసింది: "శతాబ్దాలపాటు యూనియన్ జాక్ (బ్రిటిష్‌రాజు పతాకం) ఎగిరిన చోట భారతదేశ జాతీయ పతాకం ఎగురుతుంది...భారత ప్రజల విముక్తి పోరాటంలో అది చారిత్రక మైలురాయిగా ఉంటుంది.'' స్వాతంత్ర్యంపై 'పీపుల్స్ ఏజ్' ప్రత్యేక సంచిక తీసుకువచ్చింది. దేశవ్యాప్తంగా వేడుకల్లో సిపిఐ పాల్గొన్న సమాచారాన్ని ప్రచురించింది.

### ప్రధాన కార్యదర్శి
### పి.సి.జోషి

పూరణ్ చంద్ జోషి 1907 ఫిబ్రవరి 14న ఉత్తరప్రదేశ్ (ఇప్పుడు ఉత్తరాఖండ్)లోని అల్మోరాలో జన్మించారు. అలహాబాద్ యూనివర్శిటీనుంచి ఎం.ఎ. ఉత్తీర్ణులైనారు. ఆయన ఎంతో ప్రతిభావంతుడు. 22 ఏళ్ల వయస్సులోనే మీరట్ కుట్ర కేసు (1929–33) ఖైదీల లీగల్ వర్క్ అంతా చూశారు. పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి అయిన కొద్దికాలానికే ఆయన్ను అరెస్టు చేశారు. 1928–29లో జవహర్‌లాల్ నెహ్రూ, యూసుఫ్ మొహెరల్లీతో కలిసి యూత్ లీగ్ ఉద్యమం నిర్మించారు. 1928 సెప్టెంబర్‌లో జరిగిన వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ మహాసభ ఆయనపై గాఢమైన ముద్రవేసింది. త్వరలోనే దాని ఉత్తరప్రదేశ్ యూనిట్‌కు కార్యదర్శి అయినారు. మీరట్ కుట్ర కేసులో దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి 31మంది కమ్యూనిస్టులతోపాటు జోషిని 1929 మార్చిలో అలహాబాద్‌లోని హాల్లాండ్ హాలునుంచి అరెస్టు చేశారు. జోషి ఆ సమయంలో యంగ్ కామ్రేడ్స్ లీగ్ కార్యదర్శిగా ఉన్నారు.



1933లో జైలునుండి విడుదలైనాక, నవంబర్‌లో సిపిఐ తాత్కాలిక కేంద్ర కమిటీలోకి జోషిని తీసుకున్నారు. అజయ్‌ఘోష్, ఆర్‌డి భరద్వాజ్ తదితరులతో కలిసి పార్టీ పునర్నిర్మాణానికి, పార్టీ కేంద్రం పనిచేయటానికీ కృషి చేశారు. 1935లో పార్టీ ప్రత్యేక సమావేశంలో జోషి తమ 28వ ఏట సిపిఐ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. 1947 చివరి వరకు ఆయన పదవీకాలం పార్టీ చరిత్రలో అత్యంత ఫలప్రదమైన కాలం. ఆయన నాయకత్వ కాలంలో కమ్యూనిస్టులు కాంగ్రెస్‌ను బలమైన వామపక్ష ప్రభావం కలిగిన విశాల సంఘటనగా పరివర్తన గావించారు. సిఎస్‌పి, డబ్ల్యుపిపిల ఏర్పాటు, వామపక్షవాదులను ఏకం చేయటం, సంయుక్త ప్రజాసంఘాల నిర్మాణం, సిపిఐ పరిధులకు మించి, చైతన్యవంతులైన ప్రజల్లోని అపారమైన విభాగాలను రాడికలైజ్ చేసింది.

పి.సి.జోషి కళలు, సంస్కృతికి సామూహిక ప్రజాస్వామిక, విప్లవాత్మక రూపం ఇచ్చారు. పాటలు, నాటకం, కవిత్వం, సాహిత్యం, రంగస్థలం, సినిమా వగైరా ప్రజలను చైతన్యపరిచే, రాడికలైజ్ చేసే వాహకం అయినాయి. 1943–44లో గాంధి – జోషి ఉత్తర ప్రత్యుత్తరాలు బహు ప్రసిద్ధమైనవి.

1943 సిపిఐ మొదటి మహాసభ రాజకీయ సభ మాత్రమేగాక సాంస్కృతిక సభ కూడా. అభ్యుదయ రచయితల సంఘం, ఇప్టా(ప్రజానాట్యమండలి) ఆ స్ఫూర్తినుంచే ఉద్భవించాయి.

1946సహా అనేక ఎన్నికల్లో జోషి పార్టీని నడిపించారు. కయ్యూరు, పున్నప్ప, ఆర్ఐఎన్ తిరుగుబాటు, తేభాగ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగింది ఆయన నాయకత్వం కాలంలోనే. అయితే పార్టీలోని కొందరు ఆయన్ను రాజీవాదిగా, వర్గ శత్రువుతో కుమ్మక్కువాదిగా ముద్రవేశారు. ఈ గ్రూపుకు బిటి రణదివె నాయకుడు. 1947లో ప్రధాన కార్యదర్శిగా జోషిని తొలగించి బిటిఆర్‌ను నియమించటం పార్టీకి వినాశకరంగా పరిణమించింది. 'రివిజనిస్టు' ముద్రవేయబడిన జోషి జీవితంలో కూడా అది అత్యంత బాధాకరమైన, గడ్డుకాలం. 'అల్ట్రా విప్లవ పంథా'తో జోషిని అన్యాయమైన విమర్శకు గురిచేశారు. పార్టీ నిర్మాణం నుంచి దూరంపెట్టారు, అన్యాయమైన నిందలన్నీ మోపారు.

పార్టీ నిర్మాణంలోకి పి.సి.జోషి పునరాగమనం చాలా నెమ్మదిగా జరిగింది. పాల్ఘాట్ కాంగ్రెస్ (1956)లో ఆయన కేంద్ర కమిటీలోకి వచ్చారు. 1958లో 'న్యూ ఏజ్' ఎడిటర్ బాధ్యతలు అప్పగించారు. తన చివరి సంవత్సరాల్లో జోషి జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీలో 'భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమం'పై పురాపత్రాల విభాగం నిర్మించారు. 'పి.సి.జోషి ఆర్కైవ్స్' విభాగం ఇప్పటికీ ఉంది. 1978లో భటిండా కాంగ్రెస్ జోషికి అపూర్వ స్వాగతం పలికింది.

పి.సి.జోషి 1980 నవంబర్ 9న మృతి చెందారు.

## నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. గురువారం ఖమ్మం నగరంలోని నిమజ్జన ఘాట్లను మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా వినాయక నిమజ్జనోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. శోభాయాత్రతో పాటు నిమజ్జన ఘాట్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నిమజ్జనోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకున్నామన్నారు. నిమజ్జన ఘాట్ల వద్ద బారీకెడ్ల ఏర్పాటుతో పాటు గజ ఈతగాళ్లను, భారీ క్రేన్లను, విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్పోరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

### మొదటి ప్రమాదహెచ్చరిక జారీ, ఉపసంహరణ

**ప్రజాపక్షం/భద్రాచలం:** భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. గడిచిన నాలుగురోజులుగా ఎక్కువ వర్షాలు పడుతుండటంతో నదికి నీటి ప్రవాహం పెరుగుతూ వస్తోంది. 3వ తేది రాత్రి వరద ప్రవాహం 43 అడుగులకు చేరుకోవడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అక్కడ్నుంచి క్రమంగా పెరుగుతూ పోయిన గోదావరి గురువారం ఉదయంకి 44 అడుగులకు చేరుకుని క్రమంగా తగ్గుముఖం పట్టింది. సాయంత్రానికి 43 అడుగుల దిగువకు చేరుకోవడంతో అధికారు లు జారీ చేసిన మొదటి ప్రమాదహెచ్చరికను ఉపసంహరించుకున్నారు. ఇది క్రమేపీ తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



## 9న వాహనాల వేలం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వివిధ కేసులలో పట్టుబడిన 12 వాహనాలను సెప్టెంబర్ తొమ్మిదిన వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ తొమ్మిదిన ఉదయం 11 గంటలకు ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్ 1లో వేలం జరుగుతుందన్నారు. బజాజ్ ఆటో, హోండా యాక్టివా, హోండా సిబి ట్విస్టర్, హీరో హోండా ఫ్యాషన్ ప్రో, బజాజ్ పల్సర్, హోండా షైన్, హోండా డిఐవో, టివిఎస్ జూపిటర్, హీరో స్ప్లెండర్ ప్లస్, రాయల్ ఎన్‌ఫీల్డ్, హీరో స్ప్లెండర్ ప్రో, బజాజ్ ఆర్ఈ సిఎన్‌జి ఆటోలు వేలం వేయనున్నట్లు, రోడ్డు వర్తి కండిషన్‌లో ఉన్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గల వారు నిర్ణీత 25 శాతం ఈఎండి దరావత్ డబ్బులు డిపాజిట్ చేసి రశీదు తీసుకోవాలని బహిరంగ వేలం సెప్టెంబర్ తొమ్మిదిన ఉదయం 11 గంటలకు జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలు కార్యాలయ పని వేళల్లో మద్యనిషేధ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం 1 సంప్రదించాలని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

## ఆపదమిత్ర శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటి, మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యువ ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా సామాజిక స్పృహ కలిగిన యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని మేరా యువ భారత్ ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజం, వరదలు, కరువు, భూకంపాలు, కరోనా వంటి విపత్కర సమయంలో ఆపత్కాలంలో ఉన్నప్పుడు సహాయ చర్యలు చేపట్టడానికి, భద్రతా దళాలకు అండగా ఉండటానికి వారం రోజుల పాటు ఖమ్మంలో జరిగే ఈ శిక్షణా శిబిరంలో అన్ని ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, ఆపత్కాలంలో ఉపయోగకరంగా ఉండే ఒక ఎమర్జెన్సీ కిట్‌తో పాటు శిక్షణ పొందినట్లు ప్రభుత్వం సర్టిఫికెట్ కూడా ఇస్తుందన్నారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం జారీ చేసిన అడ్రస్ ప్రూఫ్‌లో ఖమ్మం జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. వయస్సు 18 నుంచి 40 ఏళ్ల మధ్యలో ఉండాలని, ఏడవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల ఎనిమిదిన చివరి తేదీ అని తెలిపారు. గ్రామాల్లోని యువత, విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పూర్తి వివరాల కోసం ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలోని మై భారత్ కార్యాలయంలో (నెహ్రూ యువ కేంద్రం) సంప్రదించాలన్నారు. ఫోన్ నెం. 9951745203ను కూడా సంప్రదించవచ్చునన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన ఎఎస్ఆర్ విద్యార్థులు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలలో ఖమ్మం నగరంలోని ఏఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈనెల రెండవ తేదీన యూత్ ఫెస్ట్ 2025లో భాగంగా హైదరాబాద్ నందు తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టిజిఎస్ఏసిఎస్) వారు హెచ్ఐవి, ఎయిడ్స్, టిబి సంబంధిత అంశాలపై రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఖమ్మం ఏఎస్ఆర్ (శాంతి నగర్) ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు దేవిశ్రీ ప్రసన్న, సమీర్‌పాషాలు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి సాధించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జరిగిన క్విజ్ పోటీల్లో ఏఎస్ఆర్ కళాశాల విద్యార్థులు దేవిశ్రీప్రసన్న, సమీర్‌పాషా ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికై తృతీయ స్థానం సాధించారు. గురువారం ఏఎస్ఆర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ పి. వెంకటరమణ, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. గోవిందరావు లు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌వో మాట్లాడుతూ యువత ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కోసం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల కోసం విద్యార్థులను సన్నద్ధం చేసిన కళాశాల జువాలజీ అధ్యాపకులు నరేష్‌ను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ సత్యకుమార్, సీనియర్ అధ్యాపకురాలు రాణి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## 6న మద్యం దుకాణాలు బంద్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఈనెల ఆరున గణేష్ విగ్రహాల శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ ఆరున (శనివారం) మద్య ం విక్రయాలను నిలిపి వేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువా రం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ ఆరున ఉదయం నుంచి సెప్టెంబర్ ఏడున ఉదయం వరకు కమిషనరేట్ వ్యా ప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు), మద్యం సరఫరా చేసే బార్ అ ండ్ రెస్టారెంట్లు, క్లబ్బులు, హోటళ్లు మూసి వేయాలని సిపి ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మద్యం దుకాణాలను బంద్ చేస్తున్నట్లు సిపి తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు తె రిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పా టిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామ పంచాయతీ ఆ వరణలో గురువారం ఇందిర మ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లబ్ధిదారుల చేతికి స్వయంగా మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి అర్హుడికి గృ హం, ప్రతి కుటుంబానికి సంతోషం అందించడం మా ప్రభుత్వ సంకల్పం అన్నారు. గృహం అనేది ప్రతి మనిషి మౌలిక హక్కు అని, అందుకే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వేగవంతంగా అమలు చేస్తున్నామన్నారు. మంజూరు పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రికి, స్థానిక ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్, గ్రామ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి పథకం

# పేదల సామాజిక గౌరవానికి ప్రతిబింబం

పేదలకు గౌరవ ప్రదమైన ఇళ్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం * కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తాం * పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

### ఎమ్మెల్యే కూనంనేని







**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేద వర్గాల సామాజిక గౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని, పేదల సొంతింటి కల నెరవేరుతోందని కొత్తగూడెం శాశన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాత నగర్, చుంచుపల్లి, లక్ష్మీ దేవిపల్లి మండలాల్లో పలు పథకాల పంపిణీ, అభివృద్ధిపనుల ప్రారంభోత్సవాల్లో ఎంపి రామసహాయం రఘురామిరెడ్డితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందించారు. ముందుగా సుజాతనగర్ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇండ్లు లేని పేదలంటూ ఉండరాదన్నారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి పారదర్శంగా ఇందిరమ్మ ఇల్లు మొదటి విడత అందేలా కృషి చేసినట్లు చెప్పారు. దశల వారిగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి నిధుల మంజూరీలో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు. నియోజకవర్గాభివృద్దే లక్ష్యంగా అనునిత్యం పరితపిస్తున్నానని, నిధుల కోసం ప్రభుత్వాన్ని ఎదురించడానికైనా వెనుకాడబోమన్నారు. నాలుగు పంచాయితీల పరిధిలో 136 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలు అందించడం జరిగిందని, రూ.60 లక్షల ఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా చుంచుపల్లి మండల పరిధిలోని ధన్బాద్, అంబేద్కర్‌నగర్, రాంపూర్లో నిర్మించిన జిపి కార్యాలయాలు. లక్ష్మీ దేవిపల్లి మండలంలోని అనిశెట్టి పల్లి, లక్ష్మీ దేవిపల్లిలో రూ.24 లక్షలతో నిర్మించిన జిపి కార్యాలయం మీటింగ్ హాల్, అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. అదేవిధంగా విద్యానగర్, సారయ్య కాలనీల ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు రూ.70 లక్షలతో వాటర్ ట్యాంక్, నూతన పైప్‌లైన్ నిర్మాణం, పైపులైన్ల పొడింగింపు పనులకు శంకుస్థాపన, విద్యానగర్‌లో రూ.5.22 కోట్ల ఎల్‌డబ్ల్యూఇ నిధులతో నిర్మించిన భవనంలో నర్సింగ్ కాలేజీని ఎంపి రఘురామిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి రఘురామిరెడ్డి మాట్లాడుతూ పేదలకు గౌరవప్రదమైన ఇండ్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సొంత ఇల్లు పేద కుటుంబాల కల అని, ఆ కళను నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందన్నారు. కేంద్రం నుండి ఆశించినంత సహాయం అందకపోయినా పక్కా గృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అమలు నిర్విరామంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావల్సిన కనీస మౌళిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కెసాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగసీతారాములు, ఆళ్ల మురళీ, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, కూచిపూడి జగన్, రజాక్, పూనెం శ్రీనివాస్, చింతలపూడి రాజశేఖర్, చీకటి కార్తీక్, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, భూక్యా ధస్రు, వాసిరెడ్డి మురళీ, కంచర్ల జమలయ్య, ఎస్‌కె పహీమ్, కోమారి హన్మంతరావు, దీటి లక్ష్మీ పతి, తహసీల్దార్ కృష్ణప్రసాద్, శిరీష, కృష్ణ, ఎంపిడిఓలు భారతి, అంకుబాబు, శుభాషిణి, కార్పొరేషన్ కమీషనర్ సుజాత, పిఆర్ ఎఇ శివలాల్, అర్‌డబ్ల్యూఎస్ ఎఇ వెంకటస్వామి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బీట్ ఆఫీసర్‌పై గొత్తికోయల దాడి

### కేసు నమోదు చేసిన పోలీసులు * మితిమీరుతున్న గొత్తికోయల ఆగడాలు



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జిల్లా అడవుల్లో గొత్తికోయల ఆగడాలు మితిమీరుతున్నాయి. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుండి వలస వచ్చి జిల్లా అడవుల్లో తలదాచుకుంటున్న వారు ఇక్కడి చట్టాలను వ్యతిరేకించి ప్రవర్తిస్తున్నారు. తాజాగా గత నెల 29 వ తేదిన జూలూరుపాడు మండలంలోని అటవీ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేస్తున్న గొత్తికోయలను ప్రభుత్వ ని బంధనల ప్రకారం ఆపాలంటూ చెప్పిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ విజయలక్ష్మీపై గొత్తికోయ మహిళలు విచక్షనారహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. సోషల్ మీడియా వేదికగా ఆ దాడికి సంబంధించిన దృశ్యాలు ఆలస్యంగా హల్‌ఛల్ చేయడంతో ఒ క్కసారిగా ఖంగుతిన్నారు. వివరాల ప్రకారం జూలూరుపాడు మండలం పాపకొల్లు బీట్ పరిధిలోని రాసగానిగుట్ట అటవీప్రాంతంలో గొత్తికోయలు పోడు వ్యవసాయం చేస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో విజయలక్ష్మి అక్కడికి చేరుకున్నారు. పోడు భూములు కొట్టి వ్యవసాయం చేయడం చట్టరిత్యా నేరమని, కొత్తచట్టం ప్రకారం కొత్తగా అడవులు నరకవద్దని ఉందని, అలా నరికితే నేరమని వారించారు. దీంతో వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో గొత్తికోయ మహిళలు విచక్షనా రహితంగా ఆమెపై విరుచుకుపడి దాడికి పాల్పడ్డారు. సోషల్ మీడియాలో దాడికి సంబంధించిన వీడియో వైరల్ కావడంతో అవాక్కయిన బీట్ ఆఫీసర్ గురువారం స్థానిక పోలీసులకు ఫి ర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన ఎస్ఐ బాదావత్ రవి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు మొదలు పెట్టారు. దాడి జరిగిన ప్రదేశం, ఆదాడిలో ఎంతమంది గొత్తికోయలు ఉన్నారు, మహిళలు, పురుషులు ఎంతమంది అ నేదానిపై ఆరా తీస్తున్నారు. ఈ పోడు భూముల విషయంలో ఫారెస్టు అధికారుల, గిరిజనుల మధ్య వివాదాలు జరుగుతు న్న విషయం తెలిసిందే. అయినా ఆగస్టు 29వతేదిన ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. కొన్ని వీడియోలు సో షల్ మీడియాలో వైరల్ కావడంతో బయటకు పొక్కింది. విషయాన్ని అటవీ అధికారులు గోప్యంగా ఉంచడంలో ఆంతర్యమేమిటని, ఇప్పటి వరకు అటవీ శాఖ కనీస చర్యలు చేపట్టక పోవడం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇందులో రాజకీయ కోణం ఏమైనా ఉందా అనే చర్చ తీవ్రంగా సాగుతోంది. ఇటువంటి సంఘటనలు ప్రేరేపించి, సహకరించిన, ప్రోత్సహి ంచే వ్యక్తులపై కూడా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా సుమారు గత 18 నెలల క్రి తం చం ద్రుగొండ మండలం పరిధిలోని బెండాలపాడు అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ బీ ట్ ఆఫీసర్ శ్రీనివాసరావును గొత్తికోయలు అతి కిరాతకంగా కత్తితో దాడి చే సి హత్య చేసిన సంగతి విదితమే. అటవీ అధికారులకు ఇలాంటి ఘటనలు కలవరపెడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి ఇలాంటి ఘ టనలుపునరావృతంకాకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## రుణం చెల్లిస్తేనే ఇంటి బిల్లు

### ఇందిరమ్మ బిల్లుల కోసం బ్యాంకుల కొర్రీలు !



**ప్రజాపక్షం/ ఖమ్మం :** మీరు తీసుకున్న రుణాలను చెల్లిస్తేనే ఇందిరమ్మ ఇంటి బిల్లులు చెల్లిస్తామని బ్యాంకులు కొర్రీలు పెడుతున్నాయి. ఉన్నత అధికారుల హెచ్చరికలను సైతం బ్యాంక్ అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో పలు మార్లు హెచ్చరించినా అధికారుల తీరు మారడం లేదు. వైరా మండలంలో తిరిగి ఇప్పుడు బ్యాంకు రుణం చెల్లిస్తేనే ఇందిరమ్మ ఇంటి బిల్లు ఇస్తామని లబ్దిదారులను ఇబ్బందులు పెడుతున్నారు. వైరా మండలం గరికపాడులో మతాంగి సువార్త అనే మహిళ స్రవంతి అనే పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉంది. స్రవంతి పొదుపు సంఘం వైరా ఆంధ్రాబ్యాంకులో ఐదు లక్షల రూపాయల రుణం తీసుకున్నారు. గడిచిన వేసవిలో పనులు దొరక్కకొద్ది రోజులు రుణం చెల్లింపు చేయలేదు. వ్యవసాయ పనులు ప్రారంభం కాగానే గడిచిన ఐదారు నెలల నుండి క్రమం తప్పకుండా గ్రూప్ సభ్యులు రుణం చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో మతాంగి సువార్తకు ఇందిరమ్మ ఇంటి బిల్లు మంజూరైంది. మొదటి బిల్లు లక్ష రూపాయలు సువార్త ఖాతా కలిగిన ఆంధ్రాబ్యాంకు ఖాతాలో జమ అయ్యాయి. మిగిలిన పనులు పూర్తి చేసుకునేందుకు బ్యాంకుకు వెళ్లి నిధులు డ్రా చేసేందుకు ప్రయత్నించగా స్రవంతి గ్రూప్ సభ్యులు తీసుకున్న రుణం మొత్తాన్ని చెల్లిస్తేనే మీ ఖాతాలో ఉన్న డబ్బులు ఇస్తామని లేదంటే ఆ మొత్తం సొమ్మును మేమే జమ చేసుకుంటామని బ్యాంకు అధికారులు తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇంటి డబ్బులకు రుణానికి సంబంధం ఏమిటని బాధితులు ప్రశ్నించిన పట్టించుకోలేదు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తమకు బిల్లు ఇప్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వైద్యుల చొరవ అభినందనీయం

### ఐటిడిఏ పిఓ రాహుల్



**ప్రజాపక్షం/భద్రాచలం:** నాటు వైద్యం వికటి ంచి గర్భిణీ ప్రాణాపాయ స్థితిలో భద్రాచలం ఏ రియా ప్రభుత్వ వైద్యశాలకు చేరుకోగా వైద్యం అందించి ప్రాణాలు కాపాడిన తీరు అభినందనీయమని ఐటిటిఏ పిఓ రాహుల్ అన్నారు. దు మ్ముగూడెం మండలం రాజుపేట గ్రామానికి చెందిన ఉబ్బా భవాని అనే గర్భిణీ మహిళ పది రోజులుగా జ్వరం, కామర్ల వ్యాధితో బాధపడుతూ నాటువైద్యం తీసుకుంది. గత నాలుగు రోజుల క్రితం పురిటి నొప్పులతో బాధపడుతుండటంతో ఆమె అక్కడి ఆర్ఎంపి వైద్యుని సహకారంతో ఓ ప్రైవేటు వైద్యశాల్లో చేర్పించారు. ఆ ఆస్పత్రిలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ప్రసవం సమయం అయినప్పటికీ పురుడు రాకపోవడంతో మరో సారి వైద్య పరీక్షలు నిర్వహించడంతో గర్భంలోని శిశువు మృతి చెందినట్లు తేలింది. ఈ విషయం ఐటిడిఏ పిఓ దృష్టికి రావడంతో ఆ గిరిజన మహిళను వెంటనే ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించి ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.రామకృష్ణ నేతృత్వంలో గర్భంలోని శిశువును నార్మల్ డెలివరీ ద్వారా తీసి మహిళ ప్రాణాలను కాపాడారు. ప్రస్తుతం ఐసియూలో వైద్య పరీక్షలు పొందుతున్న ఆ మహిళ సురక్షితంగా ఉన్నట్లు వైద్య ప్రకటించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా. చైతన్య, వైద్య సిబ్బంది ఉన్నారు.

## మెరుగైన వనరులతో భావితరాలకు నాణ్యమైన విద్య

### అత్యాధునిక వసతులతో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం: జిల్లా కలెక్టర్ అనుదీప్



**ప్రజాపక్షం/ బోనకల్:** పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా బోనకల్ మండలం లక్ష్మీ పురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. భవనాల నమూనా మ్యాప్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యావ్యవస్థకు ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌలిక వసతుల ఏర్పాటు చేసుకోవాలని, భవిష్యత్‌లో ఉన్నతమైన చదువు అందించే ఉద్దేశ్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేద పిల్లల బంగారు భవిష్యత్‌కు నాణ్యమైన నిర్మాణ పనులు పూర్తి చేసి సకాలంలో అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ తహశీల్దార్ రమాదేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ

### గ్రామ పాలన అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం






**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన గ్రామపాలన అధికారులతో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి గురువారం సమావేశం నిర్వహించి ఆప్షన్ ఫారంలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న 299 క్లస్టర్లలో రెవెన్యూ పరిపాలన పటిష్టతకు ప్రభుత్వం గ్రామ పాలన అధికారుల నియామకానికి నిర్ణయం తీసుకుందన్నారు. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో 253 మంది ఉత్తీర్ణత సాధించారని వీరిలో 240 మంది లోకల్, 13 మంది నాన్ లోకల్ ఉన్నారని తెలిపారు. మూడేళ్ల తర్వాత మళ్లీ సొంతింటికి వచ్చినట్లు రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో విఆర్‌వో, విఆర్ఏలు రావడం జరుగుతుందన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతం నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండేదని ఎప్పటికప్పుడు నియతకాల నివేదికలు సమర్పించాల్సి ఉండేదన్నారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామ ప్రాంతం నుంచి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించిందన్నారు. వరదల వంటి విపత్కర సమయంలో కూడా రెవెన్యూ వ్యవస్థ తరుపున గ్రామీణ ప్రాంతాల్లో విఆర్‌వో బాధ్యతతో పనిచేసే వారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రెవెన్యూ వ్యవస్థ నిర్వహణ బాధ్యతలు మరోసారి ప్రభుత్వం నమ్మకంతో అప్పగిస్తుందని అధికారులు నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ కొనసాగుతుందన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకున్న వెంటనే 15 రోజుల్లో విధుల్లో చేరాలని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి చేతుల మీ దుగా ఆర్డర్ తీసుకునేందుకు జిల్లా కేంద్రం నుండి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం అదన పు కలెక్టర్, డిఆర్‌వో ఎంపికైన గ్రామ పాలన అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమ ంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, జిల్లా క్రీడల అధికారి, రెవె న్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, గరికె ఉపేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో కేరళ, స్వర్ణ జయంతి రైళ్లను ఆపాలి

### జెడ్ఆర్‌యుసిసి సభ్యుడు నల్లమల



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం రైల్వే స్టేషన్‌లో కేరళ, స్వర్ణ జయంతి, ఎల్‌టిటి ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలపాలని జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం సికింద్రాబాద్ రైల్వే నిలయంలో 76వ దక్షిణ మండల రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జెడ్ఆర్‌యుసిసి సభ్యుడు నల్లమల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ త్రివేంద్రం నుంచి ఢిల్లీ వెళ్తున్న కేరళ ఎక్స్‌ప్రెస్, వైజాగ్ నుండి అజరత్ నిజాముద్దీన్ వెళ్లే స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్, వైజాగ్ నుండి ముంబాయి వెళ్లే ఎల్‌టిటి ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఖమ్మం రైల్వే స్టేషన్‌లో ఆపాలని కోరారు. కరోనా కారణంగా రద్దు చేసిన కాజీపేట నుండి విజయవాడ వెళ్లే ప్యాసింజర్ రైలును పునరుద్ధరించాలన్నారు. అదేవిధంగా ఆర్‌యుబిలలో వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవత్సవ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు నల్లమల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యులు టి. రాజేందర్, డికె అరుణ, జెడ్ఆర్‌యుసిసి సభ్యులు, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ 5వ డివిజన్ లోని గణనాథుల మండపాలను గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో గణపతి ఉత్సవాల కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కమిటీ సభ్యులు, భక్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వరదలకు దెబ్బతిన్న రోడ్లు మరమ్మతులు

ప్రజాపక్షం/భూపాలపల్లి :అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు తక్షణమే చేపట్టి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో వర్షాలు, వరదల కారణంగా కలిగిన నష్టాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారులు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. దెబ్బతిన్న వనరుల పునరుద్ధరణకు విభాగాలవారీగా ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సం బంధిత శాఖలు సమన్వయంతో వేగంగా చర్యలు చేపట్టాలని అధికారుల కు సూచించారు. జిల్లాలో వర్షాలు, వరదల ప్రభావం వల్ల నష్టపరిహార ప నులు త్వరితగతిన పూర్తిచేసేందుకు అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా డాక్టర్ గడ్డం వెంకన్న



ప్రజాపక్షం/కెయు క్యాంపస్ : సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి గురువారం రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుల జాబితాను వెల్లడించింది. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం హైదరాబాద్ మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో జరిగే వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ గడ్డం వెంకన్న పురస్కారాన్ని అందుకోనున్నారు. డాక్టర్ గడ్డం వెంకన్న గత 30 ఏళ్లుగా జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇతనికి 30 ఏళ్ల పరిశోధన, 15ఏళ్ల బోధన అనుభవం ఉంది. పటం కథలు కథకులు అనే అంశంపై పరిశోధన చేసి గ్రంధాన్ని వెలువరించారు. జానపద గిరిజన విజ్ఞాన బహుముఖంశాలపై ఉభయ తెలుగు రాష్ట్రాలలోని వివిధ జిల్లాలలో పర్యటించి 20 కి పైగా పుస్తక రచనలు చేశారు. జాతీయ అంతర్జాతీయ పత్రికలు, జర్నల్స్, పుస్తకాలలో 70 వరకు వ్యాసాలు ప్రచురించబడ్డాయి. అదేవిధంగా వివిధ జాతీయస్థాయి సెమినార్లలో పాల్గొని 50 వరకు పత్ర సమర్పణ చేశారు. జానపద గిరిజన విజ్ఞానపీఠంలో డాక్టర్ వెంకన్న పర్యవేక్షణలో ఆరుగురు పీహెచ్డీ, ముగ్గురు ఎంఫిల్ విద్యార్థులు పరిశోధన చేసి డిగ్రీలు పొందారు. జానపద గిరిజన విజ్ఞాన పీఠం ఆధ్వర్యంలో చేపట్టిన పలు ప్రాజెక్టులలో భాగంగా వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, విశాఖపట్నం, తూర్పుగోదావరి,చిత్తూరు,కడప జిల్లాలలో పర్యటించి జానపద గిరిజన విజ్ఞాన బహుముఖంశాల సేకరణలో తన వంతు సహాయ సహకారాలు అందించారు. అంతరించిపోతున్న జానపద గిరిజన కళారూపాలను, కళాకారులను గుర్తించి పలు కళారూపాలను ఆడియో వీడియో, ఫోటో మధ్యమాలలో డాక్యుమెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా జానపద గిరిజన విజ్ఞాన పీఠం బోధన,బోధనేతర, నాలుగవ తరగతి సిబ్బంది వెంకన్నను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



ప్రజాపక్షం/ తొర్రూరు : పేద విద్యార్థులకు అండగా నిలిచి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, తొర్రూరు మాజీ సర్పంచ్ నాన్న, పెద్దనాన్న ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ధరావత్ రాజేశ్‌నాయక్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డిల ఆదేశాల మేరకు గురువారం మండలంలోని అమర్‌సింగ్ తండా ప్రాథమిక పాఠశాలలో నాన్న, పెదనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, పాఠశాల హెచ్‌ఎం కీర్తన, కాంగ్రెస్ నాయకులు కల్లూరి కుషాల్, బిజ్జాల అనిల్, జంజిరాల మనోహర్, మాజీ సర్పంచ్ హపావత్ సురేశ్‌నాయక్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గోపినాయక్, ఉపాధ్యాయురాలు త్రివేణి, అంగన్‌వాడీ టీచర్ కమలాదేవి, తండావాసులు జాటోతు సురేశ్‌నాయక్, జాటోతు బిచ్చానాయక్, జాటోతు బుజ్జి, జాటోతు సుందర్‌నాయక్, జాటోతు మంగ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/ తొర్రూరు : తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఖాతాదారులకు పలు రకాల సేవలు అందిస్తున్నామని ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు బ్రాంచ్ మేనేజర్ నవీన్‌కుమార్, ఏజిఎం చైతన్యకుమార్, మేనేజర్ వెంకటాచారిలు తెలిపారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో 1983లో స్థాపించిన తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ నేటికి 42 సంవత్సరాలు పూర్తి అయ్యాయని చెప్పారు. ఈ సందర్భంగా శాఖను ఆధునిక సదుపాయాలతో పునరుద్ధరించి మేనేజర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ 42ఏళ్లుగా స్థానిక ప్రజలకు విశ్వసనీయమైన బ్యాంకింగ్ సేవలను అందిస్తూవస్తోందన్నారు. పునరుద్ధరించిన అనంతరం ఆధునిక వాతావరణంలో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ కార్తికేయ, క్యాషియర్ అశోక్, రాజు, సిబ్బంది, ప్రముఖులు, ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ప్రజాపక్షం / జనగామ :జనగామ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం జనగామ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జనగామ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏరియా హాస్పటల్లో సమస్యలు లేకుండా ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల సిటి స్కానింగ్ సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలని అసెంబ్లీలోనూ ప్రస్తావించానని దీనికి స్పందించి మంత్రి ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించడంలో జనగామ మొదటి స్థానంలో ఉందన్నారు. జనగామ జిల్లా కేంద్ర హాస్పటల్‌తో పాటు, ఎంసిహెచ్‌లో అందని వైద్యం నీలిమా హాస్పటల్‌లో అందిస్తామన్నారు. ప్రజలు ఈ సదుపాయలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనగామ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలన్నదే తన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ పోకల జమున, బండ యాదగిరిరెడ్డి, బండ పద్మ, బాల్నె సిద్దిలింగం, దయాకర్, వాంకుడోతు అనిత, యాదన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద తల్లిదండ్రులకు వరం కల్యాణలక్ష్మి

ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్: రాష్ట్రంలోని నిరుపేద ప్రజల జీవన శైలిని మార్చాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌తో కలిసి ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ మండలానికి చెందిన 24 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ. 24,02,784 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ.. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలన్న ప్రధాన ఉద్దేశంతోనే కల్యాణలక్ష్మి షాది ముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహకారం అందించడంతోపాటు వారి జీవన శైలిలో మార్పు రావడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ పథకం వర్తించాలంటే వధువు 18 ఏళ్లు పూర్తయి ఉండాలన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎక్కడా అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నామన్నారు. దరఖాస్తు చేసుకున్న రెండు నెలల్లో చెక్కులు అందచేస్తామన్నారు. ఇందుకు ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సినవసరం లేదన్నారు. ఏడాదిన్నర కాలంలో సుమారు వెయ్యి మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు రూ. 10కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే జనగామ జిల్లా రెండో స్థానంలో ఉందని అందుకు కారణంగా మన స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గమే అన్నారు. రానున్న మూడేళ్లలో 10 వేల ఇందిరమ్మ రానున్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సినవసరం లేదని అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, ఆర్డీవో వెంకన్న, తహసీల్దారు వెంకటేశ్వర్లు, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## నానో యూరియా పంటలకు ఎంతో మేలు



ప్రజాపక్షం/ నర్సంపేట : నానో యూరియా పంటలపై పిచికారి చేయడం ఎంతో మేలు అని, రైతులు నానో యూరియాను పిచికారి చేయాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు అన్నారు. నర్సంపేట మండలం గురజాల గ్రామంలో గురువారం డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారీ చేసే ప్రదర్శన, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మాట్లాడుతూ రైతులు వివిధ పంటలకు నానో యూరియా వాడకం వల్ల పంటలకు కావలసిన నత్రజని అందడంతో పాటు రైతులకు ఖర్చు, శ్రమ తగ్గుతుందన్నారు. యూరియా కంటే నానో యూరియా మెరుగ్గా పనిచేస్తుందని, కాబట్టి అధికారులు కూడా రైతులకు నానో యూరియాపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. నానో యూరియాను డ్రోన్ల ద్వారా పిచికారి చేయొచ్చు కావున తక్కువ సమయం తక్కువ నీటితో, సమయం వృథా కాకుండా ఉపయోగపడుతుందన్నారు. రైతులు నానో యూరియా వినియోగించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్‌డిఓ ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెవాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్



ప్రజాపక్షం/హనుమకొండ : గత మూడు సంవత్సరాల నుంచి హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామ శివారులోని 898/1సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి 22ఎకరాల 33గుంటల భూమిలో సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అన్నారు. గురువారం హనుమకొండ ఎన్పీడిసిఎల్ ఎస్ఈ కార్యాలయంలో పేదల గుడిసెలకు కరెంట్ మీటర్లు ఇప్పించాలని సిపిఐ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ నిలుఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల భిక్షపతి, ధర్మసాగర్ మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్, పెద్ద పెండ్యాల గ్రామ శాఖ కార్యదర్శి గోకల రాజయ్య, రాజారపు చిన్నరాజు, పసునూరి సునీల్, జిల్లా సమితి సభ్యులు మాలోతు శంకర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టపాక రవి,ఎదునూరి వెంకట్రాజం, వేల్పుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : వరంగల్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ జోన్ల పరిధిలోని అన్ని గణేష్ నిమజ్జనోత్సం శోభాయాత్ర సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. గణేష్ నిమజ్జనోత్సవ శోభాయాత్ర శాంతియుతంగా సజావుగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, వరంగల్ కమిషనరేట్ పరిధిలోని మూడు జోన్ల పరిధిలో నలుగురు డిసిపిలు, ఇద్దరు అదనపు డిసిపిలు, 15 మంది ఏసిపిలు, 53 మంది ఇన్‌స్పెక్టర్లు, 70 మంది ఎస్.ఐలుతో పాటు ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హోం గార్డ్స్‌తో కలుపుకొని మొత్తం 2100 మంది పోలీసులు బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారని. ఇందులో ప్రత్యేకించి ట్రై సిటి పరిధిలో మొత్తం 1600 మందికిపైగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని. శోభాయాత్రతో పాటు నిరమజ్జనోత్సవం సజావు కొనసాగేందుకు పెద్ద సంఖ్యలో సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని. వీటి ద్వారా కార్య క్రమ నిర్వహణపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని. ముఖ్యంగా గణేష్ శోభయాత్ర నిర్వహించే మార్గంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయణ కలగకుండా రేపటి నుండి ట్రాఫిక్ మళ్ళింపు కొనసాగించడంతో పాటు అన్ని ముఖ్యమైన జంక్షన్లతో పాటు ముఖ్యమైన మార్గాల్లో ట్రాఫిక్ సిబ్బంది నియమించడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.

**శోభాయాత్రలో తప్పనిసరి పాటించవలసిన సూచనలు:**శోభాయాత్ర నిర్వహించే నిర్వహకులు సైతం పోలీసులను పాటించాల్సిందిగా పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేస్తూ నిమజ్జన ఊరేగింపులో శాంతియుతంగా పాల్గొనాలని, నిర్వాహకులు నిమజ్జనం కోసం వాహనాలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని, ఆడియో సిస్టమ్స్ నిర్ణీత స్థాయిలో వుయోగించాలని, డి.జెలు పూర్తిగా నిషేధమని, వాహనాలను ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నడపాలని, వాహనాలను ప్రార్థన మందిరాల వద్ద నిలపరాదని, శోభయాత్ర వేళ బానాసంచా కాల్చడం నిషేధమని, శోభయాత్ర కొనసాగే మార్గంలో విద్యుత్తు తీగలను గమనిస్తూ యాత్ర కొనసాగాలని, ముఖ్యంగా నిమజ్జనం ప్రాంతానికి చిన్నపిల్లలను తీసుక వెళ్ళకుండా జాగ్రత్త పడాకలని, అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వలని, ఎటువంటి 'రూమర్స్' (పుకార్ల)ను నమ్మరాదని, మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం తప్పు వారిపై కఠిన చర్యలు తీసుకోబడును. అత్యవసర సమయంలో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 100 డయల్ డయల్ చేయాలని. పోలీసులు సూచించిన నిబంధనలు పాటిస్తూ శోభయాత్ర, నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకుందామని పోలీస్ కమిషనర్ పిలుపు నిచ్చారు.

## బతుకమ్మ కుంటను అందంగా తీర్చిదిద్దాలి

జనగామ కలెక్టర్ రిజ్మాన్ బాష షేక్



ప్రజాపక్షం / జనగామ :బతుకమ్మ కుంటను అందంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. బతుకమ్మ కుంటలో ప్రారంభించిన పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. గురువారం బతుకమ్మ కుంటలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి పర్యటించి పనులకు పరిశీలించారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ కుంటలో పలు పనులు పూర్తి అయ్యాయని, వాకింగ్ ట్రాక్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వాచ్ టవర్స్, ఐలవ్ జనగామ బ్యూటీఫికేషన్ పనులు చూపరులకు ఆకర్షగా ఉండాలన్నారు. చిల్డ్రన్ పార్కు పనులు వేగంగా పూర్తి చేయాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పార్కులో ఏర్పాటు చేస్తున్న మొక్కల గురించి ఉద్యాన వన శాఖ అధికారులతో మాట్లాడారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, పిఆర్ ఇఇ శ్రీనివాసరావు, ఉద్యానవన శాఖ అధికారేఇ శ్రీధర్ పాల్గొన్నారు.

**ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం :**ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం న్వియించారు. మొక్కలు నాటారు. బవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందించే విధంగా మొక్కల పెంపకం ఉండాలన్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి అనిత, అధికారులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీకి నిమ్మల మనోహర్ లేఖ



ప్రజాపక్షం/ఎల్కతుర్తి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి తెలంగాణ ఉద్యమ కారుల సంఘం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ద్వారా లేఖలు రాయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నిమ్మల మనోహర్ మాట్లాడుతూ 2023లో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ తుక్కుగూడ సభలో జరుగగా మేనిఫెస్టోలో పెట్టినటువంటి ప్రతి ఉద్యమకారుడుకి 250 గజాల ఇంటి స్థలం, జార్ఖండ్ రాష్ట్ర తరహాలో ప్రతి ఉద్యమకారుడికి 25వేల రూపాయల పెన్షన్ ఇస్తానని చెప్పడం జరిగిందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 19 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు మేనిఫెస్టోలో పెట్టినటువంటి 250 గజాల ఇంటి స్థలం మాటే మరిచారని, 2001 నుండి 2014 వరకు జరిగినటువంటి తెలంగాణ ఉద్యమంలో దాదాపు 1200 మంది వివిధ రూపాలలో ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని,గత టిఆర్‌ఎస్ ప్రభుత్వం కేవలం 400 మందికి న్యాయం చేశారని, మిగతా ఎనిమిది వందల మందికి ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి ఆస్తి నష్టం, జైలు జీవితం, రైల్ రోకో లాంటి వివిధ రకాల కేసులలో ఉన్నవారికి ప్రభుత్వం తరపున సహాయం అందలేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం 2023 మేనిఫెస్టోలో పెట్టినటువంటి ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, జార్ఖండ్ రాష్ట్ర తరహాలో ప్రతి ఉద్యమకారుడుకి 25వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ప్రతి ఉద్యమకారుడికి బస్సు పాసు, ట్రైన్ పాసు, 10 వేల కోట్ల రూపాయలతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికైనా ఈ మా డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చకపోతే ,రానున్న స్థానిక సంస్థ ల ఎలక్షన్లలో మా సత్తా చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి శ్రీనివాస్, జూపాక శ్రీనివాస్ ,పుట్ట ప్రతాప్, మేకల రాజయ్య ,రాజకుమారి, వజ్రమ్మ ,సమ్మక్క ,శాంతమ్మ, రాధ ,ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# త్వరగా అభివృద్ధి పనులు పూర్తి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



ప్రజాపక్షం/హనుమకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని భద్రకాళీ దేవాలయం మాఢ వీధుల నిర్మాణం, కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులు, వేయి స్తంభాల దేవాలయం, సివిల్ సప్లై గోదాంలు, కాజీపేట ఆర్‌ఓబి, తదితర అభివృద్ధి అంశాలపై కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, భూమి కొలతల శాఖ ఏడి శ్రీనివాసులు, ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అభివృద్ధి పనుల పు రోగతి, తీసుకుంటున్న చర్యలపై ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా భద్రకాళి మాఢ వీధుల నిర్మాణంపై కుడా పిఓ అజిత్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణంలో భాగంగా 800 మీటర్లకు గాను ఇప్పటివరకు 400 మీటర్ల వరకు పనులు పూర్తయ్యాయని మిగతా పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ మాఢ వీధుల నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. కాజీపేట ఆర్‌ఓబి పనులు వేగంగా జరగాలని ఎమ్మెల్యే అన్నారు. ఆర్‌ఓబి పనుల విషయంలో జాప్యం చేయకుండా త్వరగా పూర్తయ్యే విధంగా ఆర్ అండ్ బి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై కలెక్టర్, కమిషనర్,అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సమావేశంలో కుడా ఈఈ భీమ్ రావు, హౌసింగ్, రెవెన్యూ, సర్వే, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి పకడ్బందీ చర్యలు

కలెక్టర్ స్నేహ శబరీష్



ప్రజాపక్షం/హనుమకొండ: గణపతి నిమజ్జనోత్సవానికి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని వివిధ శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. గురువారం హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, కాజీపేట పరిధిలోని బంధం చెరువు నిమజ్జన ప్రాంతాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. నిమజ్జన ప్రదేశాలలో చేస్తున్న ఏర్పాట్లను గురించి జిడబ్ల్యూఎంసి కమిషనర్, అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ శుక్రవారం జరగనున్న గణేష్ నిమజ్జనోత్సవాలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసి నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా పరిధిలో మొత్తం 11 ప్రదేశాలలో నిమజ్జనోత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఇందులో హనుమకొండ లోని సిద్దేశ్వర గుండం, కాజీపేట బంధం చెరువు, చల్ల చెరువు, హసన్ పర్తి పెద్ద చెరువు, భీమారం చెరువు, గుండ్ల సింగారం చెరువు, పరకాల పరిధిలోని పలు చెరువులలో గణపతి నిమజ్జనోత్సవం జరగనున్నందున ఉత్సవాల పర్యవేక్షణకు నోడల్ అధికారులను, వివిధ శాఖల సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, కాజీపేట తహసిల్దార్ భావు సింగ్, హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, మున్సిపల్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు దేశానికే ఆదర్శం

ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న

ప్రజాపక్షం/టేకుమట్ల: ఇందిరమ్మ ఇండ్లు దేశానికే అదర్శం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణరావు అన్నారు. మండల కేంద్రంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇండ్లను గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణరావుకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి వారి ఆత్మగౌరవం నెలబెట్టింది సిఎం రేవంత్‌రెడ్డి ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకున్న వారి కళ్లలో ఆనందం చూస్తున్నం అని అన్నారు.అవినీతి సొమ్మును ఎలా పంచుకోవాలో తెలియక పంచాయితిలో ఉన్న మాజీ సీఎం చంద్రశేఖర్ రావు కుటుంబం ఉందని లక్ష కోట్లకు పైగా దోచుకున్నా మీరు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తారా అని మండిపడ్డారు. రెండేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా ప్రజా నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి అని అన్నారు.యూరియా కొరత రావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యం అని కేంద్రం చెప్పేది ఒకటి చేసేది మరొకటి అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్, హౌసింగ్ పిడి లోకిలాల్, వైనాల రవిందర్, మోతే రాజమౌళి, కత్తి సంపత్ గౌడ్, మాదం కొంరయ్య, కోయ్యల చిరంజీవి, తోడేటి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడ

## తొలిసారి సెమీఫైనల్లోకి యుకీ బాంబ్రీ!

భారత టెన్నిస్ స్టార్ యుకీ బాంబ్రీ తన కలల ట్రోఫీకి మరింత చేరువయ్యాడు. గ్రాండ్‌స్లామ్ టైటిల్ వేటలో ప్రతిసారి తడబడే అతడు ఆద్యంతం అదరగొడుతూ సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. యూఎస్ ఓపెన్‌లో సంచలన ఆటతో దర్జాగా సెమీస్‌లో అడుగుపెట్టాడు బాంబ్రీ. గురువారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో బాంబ్రీ – మైఖేల్ వీనస్ (న్యూజిలాండ్) ద్వయం పదకొండో సీడ్‌కు చెక్ పెట్టింది. తొలి సెట్ కోల్పోయినా అద్భుతంగా పుంజుకున్న ఈ జోడీ నికొలా మెక్టిక్ – రాజీవ్ రామ్ జంటను చిత్తు చేసింది. యూఎస్ ఓపెన్‌లో భారత డబుల్స్ ఆటగాడు యుకీ బాంబ్రీ జోడీ సంచలన విజయాలతో దూసుకుపోతోంది. హోరాహోరీగా జరిగిన క్వార్టర్ ఫైనల్లో బాంబ్రీ – వీనస్ ద్వయం అసమాన పోరాటం కనబరిచింది. నికొలా రజీవ్ జంట తొలి సెట్‌ను 6–3తో కైవసం చేసుకొని షాకిచ్చింది. అయినా సరే ఒత్తిడికి లోనవ్వలేదు బాంబ్రీ జంట. రెండో సెట్‌లో టాప్‌గేర్ ఆటతో ప్రత్యర్థికి షాకిస్తూ 7–6తో సెట్ గెలుచుకుంది. నిర్ణయాత్మక మూడో సెట్‌లోనూ బాంబ్రీ – వీనస్ రెచ్చిపోయారు. పదకొండో సీడ్ జోడీని నిలువరిస్తూ 6–3తో విజయం సాధించారు. దాంతో.. తొలిసారి గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్లో అడుగుపెట్టాడు బాంబ్రీ. ఫైనల్ బెర్తు కోసం జరిగే పోరులో బ్రిట్స్ నీల్ స్కుప్‌స్కీ, జో సలిస్‌బరీ జోడీని బాంబ్రీ – వీనస్ జంట ఢీకొననుంది.



## ఐపిఎల్ టికెట్లపై 40శాతం జిఎస్‌టి!

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) విధానంలో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) వంటి క్రికెట్ ఈవెంట్లపై భారీ ప్రభావం పడే అవకాశం ఉంది. ఇకపై ఐపిఎల్ స్పోర్ట్స్ ఈవెంట్ల టికెట్ల విక్రయాలపై 40శాతం జిఎస్‌టి విధించనున్నారు. దాంతో టికెట్ ధరలపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతుంది. దాంతో ప్రేక్షకుల జేబులపై అదనపు భారం పడే అవకాశం ఉంది. అయితే, 40శాతం రేటు ఐపిఎల్ వంటి ఈవెంట్లకు మాత్రమే వర్తించనున్నది. మరోవైపు, గుర్తింపు పొందిన స్పోర్ట్స్ ఈవెంట్‌లపై ఈ భారీ పన్ను విధించే అవకాశం లేదు. గుర్తింపు పొందిన స్పోర్ట్స్ ఈవెంట్‌కు టికెట్ రూ.500 వరకు ఉంటే.. గతంలో మాదిరిగానే జిఎస్‌టి ఉండదు. రూ.500 కంటే ఎక్కువ ధర ఉన్న టిక్కెట్లపై 18 శాతం చొప్పున జిఎస్‌టి కొనసాగుతుంది. అంటే, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడా టోర్నమెంట్ల ప్రేక్షకులపై ఎటువంటి అదనపు భారం ఉండదన్న మాట. బెట్టింగ్, జూదం, లాటరీ, గుర్రపు పందెం, ఆన్‌లైన్ మనీ గేమింగ్ వంటి కార్యకలాపాలను 40 శాతం పన్ను పరిధిలోకి తీసుకురావాలని జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయించింది. ఈ నిర్ణయం ఈ రంగాల వ్యాపారాన్ని ప్రభావితం చేయడమే కాకుండా ప్రభుత్వానికి




అదనపు ఆదాయం సమకూరనున్నది. అయితే, జిఎస్‌టి స్లాబ్‌లో మార్పుల కారణంగా ఐపిఎల్ వంటి ఫ్రాంచైజ్ ఆధారిత ఈవెంట్‌లు ఖరీదైనవిగా మారనుండగా.. గుర్తింపు పొందిన ఈవెంట్లలో పాల్గొనే ప్రేక్షకులకు మాత్రం ఉపశమనం కలుగనున్నది. ఈ నిర్ణయం ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా ఒక కీలకమైన అడుగు అని నిపుణులు భావిస్తున్నారు. అయితే దీర్ఘకాలంలో, ప్రేక్షకుల భాగస్వామ్యం, ఐపీఎల్‌లాంటి ఈవెంట్ల ప్రజాధారణపై ప్రభావం కనిపిస్తుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.



## డబుల్ సెంచరీని తృటిలో చేజార్చుకున్న రుతురాజ్

దులీప్ ట్రోఫీలో భాగంగా వెస్ట్ జోన్, సెంట్రల్ జోన్ మధ్య సెమీఫైనల్ పోరు జరుగుతోంది. వెస్ట్ జోను ప్రాతినిధ్యం వహిస్తున్న రుతురాజ్ గైక్వాడ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. 206 బంతుల్లో 184 పరుగులు చేశాడు. 89.32 స్ట్రైక్‌రేట్‌తో రన్స్ రాబట్టిన రుతురాజ్ తృటిలో డబుల్ సెంచరీని చేజార్చుకున్నాడు. తొలుత టాస్ గెలిచి వెస్ట్ జోన్ బ్యాటింగ్ ఎంచుకుంది. మొదటి రోజు ఆటముగిసే సమయానికి ఆ జట్టు 6 వికెట్ల నష్టానికి 363 పరుగులు చేసింది. ఓపెనర్లుగా వచ్చిన యశస్వి జైస్వాల్ (4), హార్విక్ దేశాయ్ (1) విఫలమయ్యారు. 10 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయిన వెస్ట్ జోన్‌ను.. నాలుగోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రుతురాజ్ ఆదుకున్నాడు. అయితే అయిదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శ్రేయస్ అయ్యర్ (25) నిరాశ పరిచాడు. తనకు లభించిన ఆరంభాన్ని పెద్ద స్కోర్‌గా మలచలేకపోయాడు. క్రీజులో తనుష్ కోటియన్ (65), శార్దూల్ ఠాకూర్ (24) ఉన్నారు. సెంట్రల్ జోన్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్, సరాన్ జైన్ తలో రెండు వికెట్లు, దీపక్ చాహర్, హర్ష్ దుబే చెరో వికెట్ తీసుకున్నారు. సౌత్‌జోను, నార్త్ జోన్‌కు మధ్య మరో సెమీఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. తొలుత టాస్ గెలిచిన నార్త్ జోన్ బౌలింగ్ ఎంచుకుంది. ఆటముగిసే సమయానికి సౌత్ జోన్ 81 ఓవర్లకు గాను 3 వికెట్లు కోల్పోయి 297 పరుగులు చేసింది. ఓపెనర్ నారాయన్ జగదీశన్ 260 బంతుల్లో 148 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. మరో ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ 99 బంతుల్లో 43 పరుగులు చేసి అవుటయ్యాడు. దేవ్దత్ పడికల్ 71 బంతుల్లో 57 పరుగులు చేసి పెవిలియన్కు చేరాడు. నార్త్ జోన్ బౌలర్లలో నిశాంత్ సింధు 2, అంశుల్ కాంబోజ్ 1 వికెట్ తీసుకున్నాడు.

# ఫోకస్

## హక్కులు తెలుసుకోవాలి..

శారీరక, మానసిక ఆటంకాలు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు ప్రత్యేక హక్కులు ఉన్నాయి. వాటిపై సరైన ప్రచారం జరగకపోవడంతో, అత్యధిక శాతం మందికి అవగాహన లేకుండాపోతున్నది. నిజానికి వారు తమ హక్కులను తప్పక తెలుసుకోవాలి. వాటి అమలు కోసం నినదించారు. దివ్యాంగుల హక్కులపై ఉన్న చట్టాల్లో 2016లో ప్రవేశపెట్టిన చట్టం అత్యంత కీలకమైనది. ఇందులో సంబంధించిన దివ్యాంగులకు వివక్ష రహిత పరిస్థితులు కల్పించడం, సమాన అవకాశాలు, విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు అందజేయడం లక్ష్యంగా ఉంటుంది. దివ్యాంగులకు వివిధ రకాల రక్షణలు, వారి అనుకూలమైన విద్య, ఉపాధి, ఆర్థిక సహాయం మరియు సామాజిక సేవల అందుబాటు ఉంచడం... ప్రభుత్వ సంస్థలు, జనహక్కులు రక్షించే విధానాలలో దివ్యాంగుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.... దివ్యాంగులపై వివక్ష చూపితే శిక్షలు, జరిమానాలు విధించడం... దివ్యాంగులకు ఊహించని ఆపద్బాంధవాలకు ప్రతిబంధకాలు తొలగించటం, సదుపాయాలు కల్పించడం వంటి హక్కులను కల్పించారు. అదే విధంగా చట్టం ద్వారా రక్షణలు కూడా ఉన్నాయి. విద్యలో ప్రత్యేక రిజర్వేషన్లు, అనుకూలమైన సదుపాయాలు కల్పించాలి. ఉద్యోగంలో 4 శాతం రిజర్వేషన్లు వర్తింప చేయాలి. ప్రజాస్థలాల్లో, రవాణా, భవనాలు దివ్యాంగులకు అనుకూలంగా రూపకల్పన చేయాలి. దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్రస్థాయిల్లో ప్రత్యేక సంస్థలు, బోర్డులు ఏర్పాటు చేయాలి. వాటి నిర్వహణను రాజకీయాలతో ముడిపెట్టకూడదు. దివ్యాంగులకే పూర్తి బాధ్యతలు అప్పగించాలి. దివ్యాంగులు సమాజంలో సమానులుగా నిలవాలంటే వారి హక్కుల రక్షణ కీలకం. వారి సామాజిక చైతన్యం, ఆర్థిక స్వావలంబన పెంచుకోవడం, మానసిక ఆరోగ్య పరిరక్షణ, ప్రత్యామ్నాయ ఉపకరణాలు అందించడం వంటి చర్యలు చేపట్టాలి. తద్వారా దివ్యాంగుల సాధికారత సాధ్యమవుతుంది. భవిష్యత్తులో సమాజం పట్ల అవగాహన పెంచి, వివక్షలకు స్థలం ఉండరాని విధంగా చర్యలు అవసరం. దివ్యాంగుల హక్కులు రాజ్యాంగం, చట్టాలు, ప్రభుత్వ విధానాలు ద్వారా హామీ అవుతున్నా, వాటి అమలులో పాటిస్తేనే వారు సమాజంలో పూర్తి స్థాయి భాగస్వామ్యాన్ని పొందగలుగుతారు. అందుకే హక్కులపై అవగాహన పెంచి, చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## పట్టుదల ఉండాలేగానీ..


పట్టుదలతో కృషి చేసి, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకున్న వారు ఎంతో మంది ఉంటారు. కానీ, 50 సంవత్సరాలు పైబడిన ఓ మహిళ, ఒక కొత్త ప్రాజెక్టును చేపట్టి, విజయవంతం చేయడం చాలా అరుదు. అలాంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత క్రిస్ జెన్నర్‌కు దక్కుతుంది. 2007లో, క్రిస్ జెన్నర్ వయసు 52 సంవత్సరాలు. చాలా మందికి ఆ వయసులో కొత్తగా ఏదైనా పనిని ప్రారంభించాలని అనిపించకపోవచ్చు. కాని క్రిస్‌కు తన లేటు వయసులో తన రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించాలన్న అభిప్రాయం ఏర్పడింది. మన కుటుంబ జీవితం, మన సరదాలు, మన కష్టం, మన బంధాలు వంటి భావోద్వేగాలను టివిలో చూపించాలన్న ఆలోచన రావడంతో, హాలీవుడ్ ప్రముఖ నిర్మాత ర్యాన్ సీక్రెస్ట్‌ను కలిసింది. తన ప్రాజెక్టును వివరించింది. ఆమె ఆలోచన నుంచి ఉద్భవించిన 'కీపింగ్ అప్ విత్ ది కర్దాషియన్స్' రియాలిటీ షోను ఆరంభంలో చాలా మంది తేలిగ్గా తీసుకున్నారు. కానీ, అందులోని కంటెంట్ అద్భుతంగా ఉండడంతో, క్రమంగా వీక్షకుల సంఖ్య పెరిగింది. కొద్ది కాలంలోనే ఘన విజయవైంది. ఈ విజయంతో క్రిస్ 'మామేజర్' (మామ్+మేనేజర్)గా మారింది. తన పిల్లల కెరీర్‌ను ఫ్యాషన్, బ్యూటీ, మీడియా రంగాల్లో ముందుకు నడిపింది. నేడు కార్దాషియన్‌జెన్నర్ కుటుంబం ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన వ్యాపార కుటుంబంగా స్థిరపడడానికి క్రిస్ కృషి ఎంతో ఉంది. ఈమె జీవితం మనకు స్ఫూర్తిదాయక సూత్రాన్ని అందిస్తుంది. చాలా మంది తరచు చెప్పే విధంగానే, వయస్సు కేవలం సంఖ్య మాత్రమే. 52 ఏళ్ల వయస్సులో కూడా క్రిస్ కొత్త కలల్ని కనడమే కాదు... వాటిని నిజం చేసుకోవడం కూడా సాధ్యమే. ఒక ఆలోచన ప్రపంచాన్ని మార్చగలదు. ఆమె మొదలెట్టిన చిన్న ఐడియానే ఈ రోజు బిలియన్ల విలువ కలిగిన బ్రాండ్స్, వ్యాపారాలకు పునాది వేసింది. కుటుంబానికి ఆమె ఒక శక్తి. ఆమె విజయం తనకే కాదు.. తన కుటుంబానికి కూడా మార్గదర్శకం చేసింది. మన ఆలోచనలమైన మనకు నమ్మకం ఉంటే, వయసుతో సంబంధం లేకుండా ఏదైనా కొత్త పనిని మొదలు పెట్టవచ్చు. ప్రపంచాన్ని ప్రభావితం చేయవచ్చు.

సీనియర్ సిటిజన్స్




## స్వీపర్లకు రూ.15,600, కార్మికులకు రూ.19,500 ఇవ్వాలి

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, జిఒ 60 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాలు, ఇతర డిమాండ్ల పరిష్కారం కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో గురువారం రెబ్బెన ఎంపిడిఒ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్ వాసుకు వినతిపత్రం అందజేశారు. బోగే ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ కార్మికులు నాలుగు నుండి ఆరు నెలలుగా వేతనాలు లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2023లో 34 రోజుల సమ్మె తర్వాత అప్పటి ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. కార్మికులకు రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తామని మెమో పంపించినప్పటికీ, అనేక జిల్లాల్లో నేటికీ అమలు కాలేదని తెలిపారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరీలను యథావిధిగా అమలు చేయాలని, జిఒ నెం.60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, ఇతర కార్మికులకు రూ.19,500 వేతనం చెల్లించాలని వారు కోరారు. యూనియన్ అధ్యక్షుడు రాచకొండ రమేష్, కార్యదర్శి రత్నం దేవాజి, ఉపాధ్యక్షులు వెంకటేష్, శ్రీనివాస్, శంకర్, కార్మికులు సత్తయ్య, అన్నజీ, మల్లేష్ పాల్గొన్నారు.

## ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం

### సిపిఐ నిర్మల్ కార్యదర్శి రమేష్ డిమాండ్




**ప్రజాపక్షం/నిర్మల్ :** గత పదిహేను రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) నిర్మల్ జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్ డిమాండ్ చేశారు. గురువారం నాడు నిర్మల్‌లో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,జిల్లాలోని మొత్తం 18 మండలాల్లో మక్క,సోయా,వరి,పత్తి వంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు.అనేక పొలాల్లో ఇసుక మేటలు వేసి వ్యవసాయం చేసే పరిస్థితి లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వరద బాధితులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని,ప్రభుత్వ యంత్రాంగం వెంటనే నష్టాన్ని అంచనా వేసి,ఎకరానికి కనీసం రూ.50వేల నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా భైంసా మండలం గుండెగావ్ పరిసర ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వారికి తక్షణమే న్యాయం చేయాలని రమేష్ కోరారు.ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా,వెంటనే రైతులకు సహాయం అందించే చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేసింది.ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎస్.ఎన్.రెడ్డి కూడా పాల్గొన్నారు.

## ఒత్తిడికి తలొగ్గే సుంకం రద్దు : బాగం

- వ్యవసాయ రంగంపై మోదీ వివక్ష
- కేంద్ర వైఖరి వల్లే యూరియా కొరత






**ప్రజాపక్షం/ ఖమ్మం :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి పత్తిపై దిగుమతి సుంకాన్ని రద్దు చేశారని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. పత్తిపై సుంకాన్ని తగ్గించడం వల్ల దేశ వ్యాప్తంగా పత్తి ధరలు తగ్గి పత్తి పండించే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. గురువారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆందోళనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ పత్తి దిగుమతి పై సుంకాన్ని రద్దు చేయడాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశంలో పత్తి ప్రధానమైన వాణిజ్య పంట అని దేశంలో 130 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేస్తున్నారని తెలంగాణలో కూడా 20 లక్షల హెక్టార్లలో రైతులు పత్తిని సాగు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఆగస్టు 15న ఎర్రకోట నుంచి రైతులకు అండగా ఉంటామని ప్రకటించిన మోదీ 19న సుంకాన్ని రద్దు చేయడం శోచనీయమన్నారు. సుంకం రద్దు చేయడం వల్ల దేశంలో పత్తికి ధర తగ్గి కోట్లాది మంది పత్తి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. 11 ఏళ్ల మోదీ పాలనలో వ్యవసాయ రంగం పట్ల వివక్ష తప్ప సానుకూల స్పందన ఏనాడు కనపర్చలేదన్నారు. 11 సంవత్సరాల మోదీ పాలనలో కార్పొరేట్ కంపెనీలకు రూ. 26 లక్షల కోట్లు మాఫీ చేశారు కానీ దేశ వ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఒక్క రూపాయి రద్దు చేసిన పాపన పోలేదన్నారు. దేశంలో సగటును రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఈ ప్రభుత్వం స్పందించే పరిస్థితిలో లేదని రోమ్ నగరం తగలబడుతుంటే న్యూరో చక్రవర్తి ఫిడెల్ వాయించిన చందంగా మోదీ వ్యవహరిస్తున్నారని బాగం హేమంతరావు తెలిపారు. కేంద్రం ఎరువులపై సబ్సిడీలను ఎత్తివేసిందని 87339 కోట్ల రూపాయల సబ్సిడీలను తగ్గించిందని ఇదే సమయంలో ఉత్పత్తి ఖర్చు పెరగగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గాయని ఆయన తెలిపారు. యూరియా కొరత కేంద్ర ప్రభుత్వ పుణ్యమేనని ఖరీఫ్‌లో 11 లక్షల టన్నుల యూరియా అవసరం కాగా 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తానన్నారని కానీ కేవలం 5.20 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారని ఆయన తెలిపారు. సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రైతాంగ సమస్యలపై దశల వారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు హేమంతరావు తెలిపారు. ఆందోళన అనంతరం వినతి పత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి అందించారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, ప్రగతిశీల రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్, వివిధ సంఘాల నేతలు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, బాగం ప్రసాద్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, జాగర్లమూడి రంజిత్, యంగళ ఆనందరావు, పుచ్చకాయల సుధాకర్, అమరనేని వీరభద్రం, జంగాల ఉపేందర్, పి.వెంకటనర్సయ్య, శ్రీను, కృష్ణ, సత్యనారాయణ,శ్రీనాథ్‌రెడ్డి,చారి, డేరంగుల లక్ష్మయ్య, చింతల ఆదినారాయణ, వెంకయ్య, వెంకటేశ్వర్లు, దొండపాటి నాగేశ్వరరావు, చింతనిప్పు చలపతి, ఎస్‌కె మీరా, సుదర్శన్‌రెడ్డి, బజ్జూరి వెంకట్రామిరెడ్డి, ఎస్‌కె ఖాసీంసాహెబ్, మోహన్‌రావు పాల్గొన్నారు.

## కూనంనేని కృషి వల్ల 'భవన' కార్మికులకు బీమా

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కృషి వల్ల భవన నిర్మాణ కార్మికులకు భీమ సౌకర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం హర్షనీయమని ఏఐటియుసి రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కడారి రాములు అన్నారు.గురువారం ఏఐటీయూసీ కార్మిక భవన్ శుభాష్ నగర్లో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. పని చేస్తూ కార్మికులు ఆక్సిడెంట్ గా మరణిస్తే10 లక్షలు, సహజ మరణం చెందుతే 2లక్షలుగా చెల్లిస్తామని ప్రభుత్వం జిఓను విడుదల చేయడం భవన నిర్మాణ కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వివాహం, డెలివరీలకు ఇచ్చే సొమ్మును పెంచేందుకు ప్రభుత్వానికి విజ్ఞాపన చేసేందుకు కార్మికులు ఎఐటియుసి ఆధ్వర్యంలో ముందు కు రావాలని అన్నారు.మెడికల్ టెస్ట్ ల పేరుతో సంక్షేమ బోర్డులో వున్న డబ్బులను వృధా చేయవద్దని కోరారు. ఆ టెస్ట్ రిపోర్ట్ లు తీసుకెళ్లితే మళ్ళీ చేస్తున్నారని వాటి ద్వారా కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఒక్కొక్కరిపై3,500 రూపాయలుఖర్చు చేయడం వృధా అన్నారు.55సంవత్సరాలు నిండిన కార్మికులకు 5వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తూ అర్హులయిన కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వడం కోసం లేబర్ ఆఫీసర్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి కార్మికులందరికి కార్డు లు అందేలా చూడాలన్నారు. జిల్లాలో అన్ని రంగాల కార్మికులతో నెలలో ఒక రోజు సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను విని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి, పండుగ పోచమల్లు, గుమ్మడవెల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల్లో 'గురుకులాలు'



### ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అజిత్

**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** జిల్లాలోని గురుకుల పాఠశాలలు, కళాశాలలు, ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ గురుకులాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, వాటికి ప్రభుత్వం స్థలాలు గుర్తించి నూతన భవనాలు నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వహయాం నుండి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని, జిల్లాలో కూడే ఇదే సమస్య ఉన్నప్పటికీ ప్రభుత్వంనేటికి కూడా దృష్టి సారించకపోవడం అన్యాయం అన్నారు. సమస్యల వలయంగా మారిన గురుకులాలను అధికారులు ఎప్పటికప్పుడుపర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు సౌకర్యాల లేమితో ఇబ్బందులు పడుతున్నారని, గత పదేళ్ల కాలం నుండే ఇదే సమస్య తలెత్తుతోందని,కాంగ్రెస్‌ప్రభుత్వంలోనైనా సొంత భవనాలు నిర్మించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శిగుండాల సుజన్, వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, జిల్లా సమితి సభ్యులు రాజుకమల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి చట్టం పరిరక్షణకు పోరాటం

### బికెయంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు




**ప్రజాపక్షం/ జనగామ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మికులు సమైక్యంగా పోరాటాలు చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. గురువారం జనగామలోని సంఘం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక మూడో మహాసభకు పిట్టల కుమారస్వామి అధ్యక్షత వహించగా తాటిపాముల వెంకట్రాములు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. పోరాటాలో సాధించుకున్న హక్కుల్ని పాలకులు కాలరాస్తున్నారని, ఇండ్ల స్థలాల కోసం పక్కా, గృహాల కోసం సంక్షేమ పథకాల కోసం పోరాటాలు చేసినా పాలకులు స్పందించడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే సైతం అమలు చేయడం లేదని మండిపడ్డారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12వేల ఇస్తామని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని, సామాజిక పెన్షన్లు నాలుగు వేలకు, వ్యవసాయ కార్మికులకు ఆరు వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర నాయకులు మోతే లింగారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 8న తమ డిమాండ్ల సాధనకై కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు నిర్వయించే పోరాటాలకు సిపిఐ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. మహిళా సమాఖ్య నాయకురాలు పాతూరి సుగుణమ్మ, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆది సాయన్న, సొప్పరి సోమయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, దళిత సంఘం జిల్లా కార్యదర్శి పైసా రాములు , కుమార్ పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా బెజగం ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా పిట్టల కుమార్ మరో 15 మందితో కమిటీ ఏక గ్రీవ ఎన్నికల జరిగింది.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## యూరియా ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్:** యూరియా ఎరువులను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్‌ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల పంపిణీ తీరుతెన్నులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది యూరియా ఎరువులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో నిరుపయోగంగా మారిన టాయిలెట్ స్థానంలో కొత్త టాయిలెట్ మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టకపోవడాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించా రు. చిన్నారులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు.

## వరద నష్ట పరిహారం ఇవ్వాలని సిఎం రేవంత్‌కు ఎమ్మెల్యే వినతి



**ప్రజాపక్షం/నిజామాబాద్:** భారీవర్షాలతో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో లా నష్టం జరిగిందని, త్వరగా నష్టపరిహారం ఇవ్వాలని కామారెడ్డికి వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి వినతిపత్రం అందజేశారు. రూరల్ నియోజకవర్గంలో ఎక్కడెక్కడ వరదతో నష్టం జరిగిందో వరద బాధితులకు ప్రభుత్వం తరపున ఆదుకుంటామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారని ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభించాలి




ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని లబ్ధిదారులను కోరారు. ప్రభుత్వం నాలుగు విడతల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ పథకం కింద ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఆల్బర్ట్, డిప్యూటీ తహసీల్దార్ చిన్ను, బిజెపి మండల అధ్యక్షులు రాజేశ్వర్, చప్పిడి సత్యనారాయణ, ఘనపురం నాగేష్, అన్నం గణపతి, నానయ్య, ప్రభాకర్, అనంత్‌రావు, శంకర్, శ్రీనివాస్, నారాయణ, మహేష్, కాంతారావు, పురుషోత్తం, గోపాల్, దామోదర్, అంజన్న, రామయ్య, సాయి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సమస్య ఎదురైతే సంప్రదించాలి

నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్



**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ పట్టణంలోని పెద్దవాగు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి ఆయన పలు సూచనలు చేశారు. నిమజ్జనంలో ఏ సమస్య ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు. జిల్లాలో గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, భద్రతా చర్యల మధ్య జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలోని నిమజ్జన ఘాట్ల వద్ద, ట్రాఫిక్ నియంత్రణ కోసం 600 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తుకు నియమించామని తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో సిసి కెమెరాలు, పడవలు, తాడులు, డిడిఆర్ఎఫ్ బృందాలు, ఈతగాళ్లను అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు. నిమజ్జన శోభాయాత్రలు సాఫీగా సాగేందుకు ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు చేశామని ఎస్‌పి పేర్కొన్నారు. మంటపాల నిర్వాహకులు, భక్తులు విద్యుత్ పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, ఎస్ఐ ఉదయ్ కిరణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీగా పిడిఎస్ బియ్యం పట్టివేత



**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** సిర్పూర్ టి రైల్వే స్టేషన్‌లో అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న భారీగా పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. సుమారు 25 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా గురువారం సబ్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, తహసీల్దార్ రహీముద్దీన్‌లు సంయుక్తంగా రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 45 పెద్ద సంచులు, 13 చిన్న సంచుల్లో నింపిన సుమారు 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం లభించింది. వీటి విలువ సుమారు రూ.90,000 ఉంటుందని అధికారులు అంచనా వేశారు. బియ్యంతో పాటు రిజిస్ట్రేషన్ లేని టివిఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, పట్టుబడిన బియ్యాన్ని కలెక్టర్ సీ.ఎస్. గారి ఆదేశాలు వచ్చేంతవరకు ఎంఎల్ఎస్ పాయింట్ గోదాంలో భద్రపరిచినట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శేరిలా గ్రామంలో అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. గ్రామానికి చెందిన మిర్జాపల్లి బాబు (35) గురువారం ఉదయం పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టుపక్కల రైతులు చూసి బాబు కుటుంబ సభ్యులకు తెలిపారు. బాబు ఇల్లు కట్టుకోవడంతో అప్పుల పాలు అయినట్టు కుటుంబ , గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య శేకమ్మ తో పాటు కొడుకు, కూతురు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు. మృతుడు గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండేవాడని గ్రామస్తులు తెలిపారు. బాబు ఆత్మహత్యకు పాల్పడడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ప్రజాప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి నూతన రేషన్ కార్డులు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ పి.ప్రావీణ్య, జహిరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్, మెదక్ ఎంపి రఘునందన్‌రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 39 వేల మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో వైద్య సేవల మెరుగు కోసం సంగారెడ్డిలో వైద్య కళాశాల స్థాపన , 500 పడకల కొత్త ఆసుపత్రి శంకుస్థాపన వంటి అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. పేదలకు ఇందిరమ్మ, గృహ కేటాయింపులు కూడా త్వరలో వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో రేషన్ కార్డుల కోసం 68 వేల దరఖాస్తులు ఇప్పటి వరకు వచ్చినట్లు, వీటిలో 39 వేల మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. అర్హులు ఎవరైనా మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో నూతన రేషన్‌కార్డులకు బియ్యం పంఫిణి కార్యక్రమం ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి నియోజవర్గంలోని 160 సంఘాలకు మోప్మా ద్వారా నిధులు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం సంగారెడ్డి చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/మెదక్ :** గణేష్ నిమజ్జనానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. గురువారం మెదక్ మండలం కొంటూరు చెరువు వద్ద మెదక్ ఆర్‌డిఒ రమాదేవి, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. అధిక సంఖ్యలో గణేష్ విగ్రహాల నిమజ్జనం జరగనుండటంతో, 30 మంది గజ ఈత గాళ్లు, 30 మంది శానిటేషన్ వర్కర్స్ రెండు విడతలుగా విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గణేష్ విగ్రహాల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా, సురక్షితంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యం, రహదారి రవాణా, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. శానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# యుద్ధప్రాతిపదికన సౌకర్యాల పునరుద్ధరణ





అధికారులకు కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో సంభవించిన వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన ప్రాంతాలను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. ఇందల్వాయిభీమ్‌గల్ ప్రధాన మార్గంలో ధర్పల్లి మండలం పాటితండా వద్ద వరద ప్రవాహానికి దెబ్బ తిన్న వంతెనను పరిశీలించారు. సిరికొండ మండలం కొండూర్ శివారులో వరద తాకిడితో దాదాపు కిలోమీటర్ వరకు దెబ్బ తిన్న బీటీ రోడ్డును, కూలీన హైలెవల్ బ్రిడ్జి, చెక్‌డ్యాంలను పరిశీలించారు. నీట మునిగిన పంటలు, కూలిన విద్యుత్ స్తంభాలు, తెగి పడిన కరెంట్ తీగలు, ఇసుక మేటలు వేసిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి కొట్టుకుపోయి బ్రిడ్జి కూలిపోవటంతో ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారమున్నందున ఈ మార్గం గుండా వాహనాల రాకపోకలు కొనసాగకుండా కట్టడి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. తక్షణమే చేపట్టాల్సిన పనుల జాబితాలో కొండూర్ రోడ్డు మార్గాన్ని చేర్చి వెంటనే సౌకర్యాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వరదలతో దెబ్బ తిన్న రోడ్లు, విద్యుత్ వంటి వసతులను సాధ్యమనంత త్వరగా తిరిగి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చొరవ చూపాలన్నారు. తాత్కలిక ప్రాతిపదికన తక్షణమే చేపట్టాల్సిన పనులను శాశ్వత ప్రాతిపదికన జరిపించాల్సిన పనులను వేర్వేరుగా విభజించుకుని ప్రాధాన్యత క్రమంలో వాటిని చేపట్టేలా పర్యవేక్షణ జరపాలన్నారు. పెద్ద వాల్గోట్ గ్రామంలో కొనసాగుతున్న రోడ్డు పునరుద్ధరణ పనులను కలెక్టర్ పరిశీలించి, వరదలతో దెబ్బ తిన్న రోడ్లు, వంతెనలతో ప్రమాదాలు జరిగేందుకు ఆస్కాముస్నందున అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణనష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. స్థానిక రైతులు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ వరద నష్టంపై సమగ్ర వివరాలతో కూడిన నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. విద్యుత్, రవాణా, మంచినీటి సరఫరా వంటి వసతులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఇఇ శంకర్‌నాయక్, ఎంపిడిఒ మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్‌రావు, ఆర్‌అండ్‌బి ఎఇ గంగాధర్ తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి





కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం/తాండూర్ /మంచిర్యాల :** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసి, విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లాకలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం తాండూరు మండలం తంగళ్లపల్లి గ్రామంలో ఎస్‌టి సంక్షేమ వసతి గృహం ఏర్పాటుకు అనువైన స్థలాన్ని తహసీల్దార్ జ్యోత్స్నతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా తంగళ్లపల్లిలో ఎస్‌టి వసతిగృహానికి స్థలం పరిశీలించినట్లు చెప్పారు.

### వినాయక నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

తాండూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, డిసిపి ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపిడిఒ శ్రీనివాస్‌లతో కలిసి కలెక్టర్ కుమార్ దీపక్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వినాయక శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా తాండూరు ఐబి. ప్రాంతంలో ఏర్పాటు చేసిన గణేష్ మంటపాన్ని సందర్శించి కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జన ప్రాంతంలో లైట్లు, ఇతర సౌకర్యాలు కల్పించామన్నారు. ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రూట్ మ్యాప్ సిద్ధం చేశామని, మంటప నిర్వాహకులు నిబంధనలు పాటించి నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవాలని తెలిపారు.

## శోభాయాత్రలో ఇబ్బందులు రానివొద్దు

కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో జరిగే వినాయక నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి ఇబ్బందుల్లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం మున్నూరు కావు ఫంక్షన్ హాల్‌లో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాయని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరగాలని ఆకాంక్షించారు. గడ్డెన్న వాగు పరిసరాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం పట్టణంలోని పలు మండపాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తానూర్ మండలం బోసి గ్రామంలోని వరసిద్ధి వినాయక ఆలయంలో జిల్లా కలెక్టర్, అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో జిల్లా ఎస్‌పి జానకి షర్మిల, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఎఎస్‌పి అవినాష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్‌రావు పటేల్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** విద్యార్థి దశలోనే తమ భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే విద్యార్థులకు సూచించారు. గురువారం ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని, పరిశుభ్రమైన తాగునీటిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన మెనూ వివరాలను వంట మనుషులను అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించిన తీరును పరిశీలించి, గణితం నుంచి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను అంచనా వేశారు. అంతకు ముందు, కలెక్టర్ స్వయంగా ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు గణితంలో కొన్ని మెలకువలు నేర్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.



## పోరాట ఫలితమే లేబర్ క్లెయిమ్స్ ఇన్సూరెన్స్ విజయం : ఎఐటియుసి

**ప్రజాపక్షం/గజ్వేల్ :** ఎఐటియుసి భవన నిర్మాణరంగ కార్మికుల పోరాట ఫలితమే రెబల్ క్లెయిమ్స్ ఇన్సూరెన్స్ విజయమని సంఘం నియోజకవర్గ కార్యదర్శి, జిల్లా భవన నిర్మాణ రంగ ప్రధాన కార్యదర్శి శివలింగ కృష్ణ పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. కార్మికుల అభ్యున్నతికి సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో ఈ అంశంపై ప్రస్తావించడం, ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘ రాష్ట్ర, జిల్లా నాయకత్వాల పోరాటాలతోనే సాధ్యపడిందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తుమరణిస్తే గతంలో రూ.6లక్షలు ఉన్న లేబర్ క్లెయిమ్ ఇన్సూరెన్స్‌ను రూ.10 లక్షలుగా పెంచినట్లు చెప్పారు. రూ.లక్ష ఉన్న సాధారణ మరణ ఇన్సూరెన్స్ రూ.రెండు లక్షలుగా చేయడం కార్మికుల విజయమని స్పష్టం చేశారు. లేబర్ ఆఫీసులు, లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద ఎఐటియుసి పోరాటం చేసినట్లు ఆయన గుర్తు చేశారు.

# నిఘా నీడలో బైంసా..

4 డ్రోన్లు, 120 సిసి కెమెరాలతో ప్రత్యేక నిఘా

600 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

జిల్లా ఎస్‌పి డా.జి.జానకి షర్మిల వెల్లడి





**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో గణేస్ నిమజ్జన శోభాయాత్ర శాంతియుతంగా జరగడానికి జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా ఎస్‌పి డా.జి.జానకి షర్మిల తెలిపారు. గురువారం బైంసా పట్టణంలో జరిగిన పోలీస్ అధికారులు, సిబ్బంది సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. బైంసా పట్టణంలో జరిగే గణేష్ శోభాయాత్ర కోసం సుమారు 600 మంది పోలీసు అధికారులు, సిబ్బంది నియమించబడి,120 సిసి కెమెరాలను, 4 డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కెమెరాలు అన్ని కూడా హైదరాబాద్ లో ఉన్న కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేశామని తెలిపారు. గణేష్ శోభాయాత్రలో పాల్గొనే ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ రూట్ మ్యాప్ ప్రకారం శోభాయాత్ర సాఫీగా కొనసాగే విధంగా చూడాలన్నారు. శోభాయాత్ర మార్గాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా బారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోనూ పోలీసు విభాగం తరపున బలమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా బైంసా పట్టణంలో ముఖ్య రహదారులపై ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేస్తూ,ప్రత్యేక పోలీసు బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే ఎటువంటి సంఘటనలు జరగకుండా సమన్వయంతో, ఓపికతో పనిచేయాలని సూచించారు. గణేష్ శోభాయాత్ర రూట్‌ను పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలు, నిమజ్జన ఘాట్లు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద అదనపు బందోబస్తు అమలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ ఎస్‌పి ఉపేందర్ రెడ్డి, బైంసా ఎఎస్‌పి అవినాష్ కుమార్‌తో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## వినాయకుడి వద్ద అన్నదానం ప్రారంభించిన కలెక్టర్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీడబ్ల్యూఓ లక్ష్మీ రాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, రాం రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని వివిధ అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ సంకల్పానికి మారుపేరని, నిస్వార్ధతకు వారు గొప్ప నిర్వచనమని చెప్పారు. తనదైన శైలిలో నిర్వాహణ కొనసాగించి దేశ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడని కొనియాడారు. వారి జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకోవడం ఒక గొప్ప అనుభూతినిస్తుందని చెప్పారు. ఉపాధ్యాయుల ద్వారానే ఉత్తమమైన సమాజం ఏర్పడుతుందని, విధ్యార్థులు ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలు వారి ద్వారానే సాధ్యమవుతుందని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ చదువు నేర్పిన గురువులను ఎప్పుడూ గుర్తుపెట్టుకుని వారు తెలిపిన విషయాలను పాటిస్తూ విజయాలను సాధించాలని సూచించారు. భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న పొందినటువంటి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఉపాధ్యాయుడు సమాజ నిర్మాణానికి నిరంతరం శ్రమిస్తూ విధ్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసి చరిత్రలో నిలవాలని కోరారు. వేడుకల సందర్భంగా ఉపాధ్యాయులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపజేసాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ ఘనంగా సన్మానం చేశారు. వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## నాయిని చెరువు నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన సిపి గౌష్ ఆలం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంటలోని నాయిని చెరువు వద్ద శుక్రవారం నిమజ్జన ఏర్పాట్లను గురువారం కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం పరిశీలించారు. నిమజ్జనేర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ వివిధ శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో సిపి మాట్లాడుతూ నిమజ్జనానికి అవసరమయ్యే జేసిబిలు, క్రేన్లు, బ్లేడ్ ట్రాక్టర్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ సిబ్బంది, పలువురు అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనం నిర్వహించుకోవాలన్నారు. నిమజ్జనం సజావుగా సాగేందుకు గణేష్ మండపాల నిర్వాహకులు అధికారులకు సహకరించాలన్నారు. మున్సిపల్, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సిపి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా పోలీసు శాఖ తరపున తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. హుజురాబాద్ ఇంచార్జి ఏసిపి శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ, రూరల్ సిఐ లక్ష్మినారాయణ, ఎస్సైలు సతీష్, నాగరాజు, క్రాంతికుమార్, జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మున్సిపల చైర్మన్ తక్కెళ్లపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి తదితరులున్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలి: ఎస్ఐ



**ప్రజాపక్షం/బెజ్జంకి:** గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని ఎస్ఐ బి.సౌజన్య మండల ప్రజలకు సూచించారు.గురువారం ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఉత్సవ విగ్రహలను పుర వీధుల్లోని ఊరేగింపులో డీజేలకు అనుమతులు లేవని ఎవరైనా నిబంధనలను ఉల్లంగిస్తే డీజేలను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 5 నుండి 7 వరకు మద్యం అమ్మకాలు నిషేదించడమైందని ఎవరైనా మద్యం విక్రయాలు జరిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నిమర్జన ప్రదేశాల్లో చెరువులు,కుంటల వద్ద విద్యుత్ మప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సాంప్రదాయ పద్దతిలో గణేష్ నిమరనం చేయాలని తెలిపారు.

## పురుగుల మందు తాగి ఆత్మహత్య



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ఆరోగ్య సమస్యలు భరించలేక ఓ వ్యక్తి పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి వివరాల మేరకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దట్నూరు గ్రామానికి చెందిన జక్కుల రాజయ్య (50)కొన్నాళ్లుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు.ఆరోగ్య సమస్యలు భరించలేక పురుగుల తాగి చనిపోయాడని ఆయన భార్య జక్కుల శంకరవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

## మట్టి లారీల పట్టివేత

**ప్రజాపక్షం/ముత్తారం :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు లారీలను జిల్లా మైనింగ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ శివారులోని ఓ ప్రాంతంనుంచి గుట్టుచప్పుడు కాకుండా మట్టి తరలిస్తున్నట్లు మైనింగ్ అధికారులకు ఫిర్యాదులు అందినట్లు సమాచారం మేరకు గురువారం మైనింగ్ అధికారుల బృందం తనిఖీలు చేపట్టింది. మట్టిని తరలిస్తున్న లారీల డ్రైవర్ల వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న మూడు లారీలను అదుపులోకి తీసుకొని, పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది.

# యూరియా కోసం రైతుల పడిగాపులు

### యూరియా కోసం మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి యత్నన్ని అడ్డుకున్న పోలీసులు

### యూరియా పై వ్యవసాయ అధికారుల సరైన సమాదనం లేక రైతుల అందోళన



**ప్రజాపక్షం/హుస్నాబాద్:** హుస్నాబాద్ డివిజన్ పరిదిలోని అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాల్లో యూరియా కోసం రైతులు రోజు అందోళన చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. గురువారం నాడు రైతులు హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు ఉదయం నుండి పగలు వరకు అందోళన చేసి ఎవ్వరు సరైన సమాదానం రాక పోగా ఉదయం రెం డు లారీల యూరియా వచ్చినప్పటికిని వాటిని అక్కన్నపేట మండలానికి పంపడంతో మేము ఉదయం నుండి తిండి లేక ఇక్కడ రోడ్డుపై ఉంటే వచ్చిన యూరియాను ప్రక్క మండలానికి పంపుతే ఏలాని రైతులు అగ్రహం చెందారు. ఎకరాకు 4 బస్తాలు ఇవ్వలసి ఉండగా ఒక్క యూరియా ఇస్తే మాకు వరికి ఏలా సరిపోతుందని నాయకలును నిలదీశారు. రైతుల ఉదయం లైన్లులో ఉండే క్రమంలో పాత పద్దతి లాగా అలసి పోయి చెప్పులను అక్కడ పెట్టి కూర్చోని బొజనాలు లేక పడిగాపులు పడవలసిన దాపరికం ఏర్పడిందని రైతుల అగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఒక్క యూరియ కొసం ఓటిపి అని కూపన్లు అని నానా ఇబ్బందులు పెడుతున్నరని హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు ఎక్కడని మేము యూరియా కోసం ఇంత బాధ పడుతుంటే ఎందుకు యూరియా ఇస్తాలేదని మహిళరైతుల అగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు రైతులతో కొంత మంది కాంగ్రేస్ నాయకులు రైతులపై దురుసుగా ప్రవర్తించగా రైతుల అందోళనతో పాటు భూతు పురాణం మొదలు పెట్టారు. మరి కొంత మంది రైతులు మంత్రి కార్యలయం ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు తోసేవేడంతో అగ్రహం చెందిన రైతులు రాళ్లను విసిరారు. చివరికి పోలీసుల రంగ ప్రవేశంతో అడ్డుకుని అందోళనకారులను వ్యవసాయ అధికారులు వచ్చి సమాదానంతో పాటు కొంత రైతుల కూపన్లు ఇచ్చారు.

**కాంగ్రేస్ ప్రభుత్వం యూరియి సరఫరాలో విఫలం చెందింది**

కాంగ్రేస్ ప్రభుత్వం అధికారం చేసట్టిన 20 నెల్లో రైతులకు ఎరువుల సరఫరా చేయడంతో పూర్తి గా విఫలం చెందిందని బిఆర్ స్ పార్టీ నేత మాజీ మార్కెట్ కమీటి చైర్మెన్ తిరుపతిరెడ్డి అగ్రహంవ్యక్తం చేశారు. గత 10 ఏళ్ల లోభారత రాష్ట్ర సమితి అధ్వర్యంలో ప్రతి ఏటా కరోన సమయంలో రైతులకు ఇబ్బంది పడకుండ ప్రతి గ్రామానికి పంపమని తెలిపారు. మన రాష్ట్రం రావలసిన యూరియా ప్రక్క రాష్ట్రలకు అమ్ముకుంటున్నాని నిలదీశారు. ఇప్పటికైన మంత్రి జోక్యం చేసుకుని వెంటనే యూరియా పంపిని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రూ.11.27 కోట్లతో నూతన బిటి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** పెద్దపల్లి నియోజకవర్గంలో బీటి రోడ్లతో మహర్దశ వస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలోని కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం నుండి పెద్దరాతుపల్లి చెంచులవాడ మీదుగా 10 కోట్ల రూపాయలతో మరియు ఎలిగేడు మండలం నర్సాపూర్ శివాలయం నుండి రాములపల్లి వరకు 1.27 కోట్ల రూపాయలతో నూతన బి.టి రోడ్ల నిర్మాణాలకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సర్కారుతోనే అభివృద్ధి మరియు సంక్షేమం నడుస్తుందని అలాగే పెద్దపల్లి నియోజకవర్గానికి 11.27 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన బిటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేపించినందుకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుకు మండలాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## ఇవిఎం గోదాంను తనిఖీ

### అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్



**ప్రజాపక్షం/కరీంనగరసిటీ:** జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవిఎం గోదాంను గురువారం అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివి ప్యాట్ గోదాంను తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవిఎం గదుల వివి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆరెస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిధి బర్కత్ అలీ, టిడిపి ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బిఎస్‌పి ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను తొలగింపు ప్రయత్నాలు మానుకోవాలి

### ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు




**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్:** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాల వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా డిఇఓ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించి డిఇఓకి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం జగిత్యాల వర్కర్స్ యూనియన్ వారు తెలిపారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వంట కార్మికులు జరిపిన అనేక పోరాటాలలో నేటి శాసనసభ్యులు, మంత్రులు, స్వయంగా ముఖ్యమంత్రులు కూడా పాల్గొని ఆ సందర్భంలో భరోసా కల్పించడంతో పాటు ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ10 వేల వేతనాలు చెల్లిస్తామని, ఎవ్వరినీ తొలగించకుండా జీఓ విడుదల చేస్తాము అని మ్యానిఫెస్టోలో ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్నా హామీలు అమలు చేయడం లేదు అన్నారు. ప్రభుత్వాలు శాశ్వతంగా ఉండాలనుకుంటే వెంటనే ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోడి గుడ్లు, కూరగాయలు తదితర నిత్యావసర సరుకుల ధరలు ప్రభుత్వం చెల్లిస్తున్న వాటికి మార్కెట్ ధరలకు అనుగుణంగా లేనందున ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 9 నెలలు అల్పాహారం బిల్లులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. మళ్లీ రాగి జావ తయారు చేయడానికి ప్రతీ విద్యార్థికి 25 పైసలు చెల్లిస్తామన్నారు కానీ అవి సరిపోవడం లేదు అని రూ 2/ చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కృషి చేయవలసిన దిగా కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ ఇన్చార్జి వెన్న మహేష్, మధ్యాహ్న భోజన కార్మికుల జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు సంగెం పద్మ, జగిత్యాల జిల్లా కార్యదర్శి గుగ్గిళ్ళ శారద, కూన సరస్వతి, మాడిశెట్టి కిరణ్, అందే వంశీకృష్ణ, యాటకర్ల లక్ష్మి , ఇప్పల మనమ్మ, మునుగోడు నర్సు, తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనలో ఎఐటియుసి అగ్రస్థానం

### ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి లో కార్మికుల హక్కుల సాధన కోసం, వారి సంక్షేమం కోసం ఏఐటియుసి ముందుంటుందని, కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికుల ను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇది సరైన విధానం కాదని విమర్శలు చేయడం మానుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 చెందిన ఉద్యోగులు సామెల సుధాకర్ (ఫిట్టర్), తోట లక్ష్మ య్య (జనరల్ అసిస్టెంట్), మంథని మల్లేష్ ( జనరల్ అసిస్టెంట్) లు ఏఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి కామ్రేడ్ గుర్రం ప్రభుదాస్ ఆద్వర్యంలో ఏఐటియుసి లో చేరిన సందర్భంగా ఎల్లా గౌడ్ వారికి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన అనంతరం మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి సింగరేణి లో 1942 లో ఆవిర్భవించిందని, ఇది కార్మికులు తమ హక్కులను సాధించుకోవడం కోసం ఏర్పాటు చేసుకున్న మొట్టమొదటి కార్మిక సంఘం అని ఆయన అన్నారు. ఏఐటియుసి 2023లో జరిగిన ఎన్నికల్లో ఏడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి యాజమాన్యం దాదాపు పది నెలలు ఆపి సెప్టెంబర్ 2024 లో గుర్తింపు పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఏఐటియుసి వెంటనే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిపే స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు నిర్వహించాలని యాజమాన్యం కు లేఖ రాయడం జరిగందని ఆయన అన్నారు. యాజమాన్యం 2024 నవంబర్‌లో, మార్చి 2025 మరియు జూన్ 2025 లో నిర్వహించిన సమావేశాల్లో కార్మికులకు చెందిన అనేక సమస్యల్ని పరిష్కరించాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను లు చేరిన వారికి కండువాలు కప్పగా, నాయకులు గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, ఎం. చక్రపాణి, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, భక్తి శ్రీనివాస్, బ్రహ్మ చారి, గొడిశెల నరేశ్, అజీం పాషా, ఎరవెల్లి రాజయ్య, కలవేణ రాజేష్, విజయ్, రమేశ్ గౌడ్, పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ సత్య ప్రసాద్




**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్:** జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్లలను పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రోగులకు కావలసిన మందులు (మెడిసిన్) అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులకు ఆదేశించారు. ఆసుపత్రిలో ఎంత మంది ఔట్ పేషెంట్స్, ఇన్ ఔట్ పేషెంట్ వస్తున్నారో దానిపై ఆరా తీశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను, పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలన్నారు. ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని, రోగి లక్షణాలు రికార్డు చేయాలని ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని సమయ పాలన పాటించాలని పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జగిత్యాల రూరల్ మండల్ తహసిల్దార్ అరుణ్ కుమార్, సంబంధిత అధికారులు, కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళనకు గురికావద్దు

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/గంగాధర:** చొప్పదండి నియోజకవర్గంలోని రైతులెవ్వరూ అధైర్య పడవద్దని, ఆందోళనకు గురికావద్దని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. గంగాధర మండలం కురిక్యాల వద్ద యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతులను చూసిన ఎమ్మెల్యే కారు దిగి రైతుల వద్దకు వెళ్లారు. రైతులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్నట్లు, సరిపడా యూరియాను సరఫరా చేసి ఆదుకోవాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని సరిపడా యూరియాను సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఎమ్మెల్యే భరోసా కల్పించారు. సహకార సంఘం నిర్వాహకులతో మాట్లాడి సొసైటీకి వచ్చిన యూరియా, రైతులకు పంపిణీ చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతులు ఇబ్బంది పడకుండా యూరియా సరఫరా చేయాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## దేశరాజుపల్లి జడ్‌పిహెచ్ఎస్ కలెక్టర్ ఆకస్మిక సందర్శన



**ప్రజాపక్షం/కరీంనగర్:** రామడుగు మండలం దేశరాజుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. ఏడవ తరగతిలో మ్యాథ్స్ పాఠం వింటున్న విధ్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. సబ్జెక్టును పిల్లలకు బోధించారు. విధ్యార్థులకు సులభంగా అర్ధమయ్యే రీతిలో మెళకువలతో విద్యాబోధన చేయాలని ఉపాద్యాయురాలికి సూచించారు. పాఠశాలలోని అన్ని గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రం చిన్న గదిలో నిర్వహిస్తుండడంతో పాఠశాలలో ఖాళీగా ఉన్న విశాలమైన గదికి తక్షణమే మార్చాలని ఆదేశించారు. విధ్యార్థులు తప్పనిసరిగా యూనిఫామ్, షూ ధరించేలా చూడాలని, క్రమశిక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపిడివో రాజేశ్వరి ఉన్నారు.

**పల్లె దవాఖాన సందర్శన**

రామడుగు మండలం దేశరాజుపల్లి 'పల్లె దవాఖాన' ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వృద్దులతో మాట్లాడి పల్లె దవాఖాన సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల రిజిస్టర్‌ను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నూరు శాతం మందికి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించాలని ఆదేశించారు. పల్లెలో బిపి, షుగర్ వంటి వ్యాధులు ఉన్న వారి వివరాలు సేకరించి ఉచిత మందులను ప్రతినెల అందజేయాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా ఉన్నారు.

## 9న జాబ్ మేళా నిర్వహణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కరీంనగర్ లోని మెరీనా పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 09న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మెరీనా పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కరీంనగర్ లో అడ్మినిస్ట్రేటివ్ వింగ్, సేల్స్ వింగ్ ప్రొడక్షన్ వింగ్, క్వాలిటీ కంట్రోల్ వింగ్ లో పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు పదవ తరగతి, ఇంటర్, డీగ్రీ, జిఎన్ఎం, బీటెక్ ఎంబీఏ ఐటిఐ డిప్లమా ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 44 లోపు ఉండాలని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 09న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9493472412, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# రీల్

## 'కూలీ' సెప్టెంబర్ 11 నుంచి ప్రైమ్‌లో ప్రసారం

సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ థ్రిల్లర్ కూలీ చిత్రం సెప్టెంబర్ 11 నుంచి ప్రైమ్ వీడియోలో ప్రసారం కానుంది. లోకేష్ కనగరాజ్ రచించి, దర్శకత్వం వహించి, అనిరుధ్ స్వర పరిచిన ఈ చిత్రం లో నాగార్జున, సౌబిన్, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్, ఆమీర్ ఖాన్, రచిత రామ్, పూజ హెగ్డే వంటి అగ్ర తారాగణం ముఖ్యపాత్రలలో నటించారు. కూలీ సెప్టెంబరు 11 నుండి తమిళంతో పాటు ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలు ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతుంది, ఇది తెలుగు, మలయాళం కన్నడ భాషలలోకి డబ్ చేయబడింది.







## 'ఘాటీ' ట్రైలర్‌ను ప్రశంసించిన ప్రభాస్

అనుష్క శెట్టి లీడ్ రోల్ లో నటిస్తున్న 'ఘాటీ' సినిమాకు బెస్ట్ విషెస్ అందించారు రెబెల్ స్టార్ ప్రభాస్. 'ఘాటీ' సినిమా ట్రైలర్ ఆకట్టుకుందని, ఇంటెన్స్ గా ఉండి ఆసక్తి కలిగించింది అని ఆయన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ చేశారు. ఈ సినిమా టీమ్ అందరికి మంచి సక్సెస్ రావాలని ఆయన విషెస్ తెలిపారు. ఇలాంటి పవర్ ఫుల్ రోల్ లో అనుష్కను స్క్రీన్ మీద చూ సేందుకు వెయిట్ చేస్తున్నానని ప్రభాస్ తన పోస్ట్ లో పేర్కొన్నారు. అనుష్క శెట్టితో పాటు విక్రమ్ ప్రభు కీ రోల్‌లో నటిస్తున్న 'ఘాటీ' చిత్రాన్ని యువి క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లము డి పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా నిర్మిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. ఈ నెల 5న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. 'ఘాటీ' సినిమాపై మూవీ లవర్స్ లో మంచి అంచనాలు ఉన్నాయి.

## ఉత్తర అమెరికాలో రికార్డులు బద్దలు కొట్టిన ఓజీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నూతన చిత్రం 'ఓజీ' ఉత్తర అమెరికా బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. ప్రీమియర్ ప్రీసేల్స్‌లో 1 మిలియన్ డాలర్లను దాటి, ఈ సంచలనాత్మక ఘనతను అత్యంత వేగంగా సాధించిన చిత్రంగా నిలిచింది. పవన్ కళ్యాణ్ తన అసాధారణ క్రేజ్‌తో ఎన్నో రికార్డు లను ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు 'ఓజీ' తుఫా నుతో మరోసారి బాక్సాఫీస్ లెక్కలు సరి చేస్తున్నారు. అభిమానులతో పాటు, ట్రేడ్ వర్గాలు సైతం పవన్ కళ్యాణ్ సృష్టిస్తున్న సరికొత్త రికార్డుల పట్ల ఆసక్తిగా ఉన్నారు. ఓజాస్ గంభీర అనే శక్తివంతమైన పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడు దలకు మూడు వారాల ముందే.. ఓజీగా ఆయన బాక్సాఫీస్‌ను శాసిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గంభీర గా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రె డ్డి, అర్జున్ దాస్ వంటి అద్భుతమైన తారాగణం ఉన్నారు. దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమా టిక్ తుఫానుగా రూపొందిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టై న్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీత సంచలనం ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు.



## ఎంటర్ టైనర్ మూవీ 'లిటిల్ హార్ట్స్'

'90s మిడిల్ క్లాస్ బయోపిక్' ఫేమ్ మౌళి తనుజ్, 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మూవీ 'లిటిల్ హార్ట్స్' ఈ సినిమా ఈ నెల 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సందర్భంగా జరిగిన ఇంటర్వ్యూ లో హీరో మౌళి తనుజ్ మాట్లాడారు. నేను రైటర్, డైరెక్టర్ అవుదామనే ఇండస్ట్రీకి వచ్చాను. చదువుకునే రోజుల్లో ఎడిటింగ్ నేర్చుకున్నా. బీటెక్ చదువుతూనే షార్ట్ ఫిలింస్ చేసేవాళ్లం. ఆ తర్వాత సోషల్ మీడియా కంటెంట్ చేస్తూ మా షార్ట్ ఫిలింస్‌ను ప్రమోట్ చేసుకున్నాం. ఈ ప్రాసెస్‌లో స్క్రిప్ట్స్ మీద అవగాహన తెచ్చుకున్నాను. ఇండస్ట్రీకి వచ్చాక నటుడిగా అవకాశం వచ్చింది. అలా '90s మిడిల్ క్లాస్ బయోపిక్'తో మీ అందరిలో గుర్తింపు తెచ్చుకున్నా. 'లిటిల్ హార్ట్స్' కథ విన్నప్పుడే ఇది థియేట్రికల్ గా బాగుంటుందని నిర్ణయించుకున్నాం. ఈటీవీ విన్ వాళ్లు కూడా మా నిర్ణయాన్ని సపోర్ట్ చేశారు. వంశీ నందిపాటి, బన్నీ వాస్ గారు జాయిన్ కావడంతో మా మూవీకి గ్రాండ్ రిలీజ్ దొరికింది. ఆరేళ్ల నుంచి అరవై ఏళ్ల వరకు అన్ని ఏజ్ గ్రూప్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా 'లిటిల్ హార్ట్స్' ఉంటుంది. ఒక్క యూత్ కోసమే చేసిన సినిమా కాదు. థియేటర్స్ లో సినిమా సస్టైయిన్ అవ్వాలంటే యూత్‌తో పాటు మిగతా అందరు ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యేలా ఉండాలి. 'లిటిల్ హార్ట్స్'లో అలాంటి కంటెంట్ ఉంది. 'లిటిల్ హార్ట్స్' సినిమా స్క్రిప్ట్ వరకు నా ఇన్వాల్వ్ మెంట్ లేదు. శివానీ నాగరంతో వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. సింజిత్ యెర్రమల్లి తన మ్యూజిక్ తో మ్యాజిక్ చేశాడు. తన మ్యూజిక్ సినిమాకు వన్ ఆఫ్ ది హైలైట్ అవుతుంది. 'లిటిల్ హార్ట్స్' హిలేరియస్ రోమ్ కామ్ మూవీ. థియేటర్స్‌లో చూడండి. నిన్న వేసిన ప్రీమియర్స్ నుంచి మంచి టాక్ వచ్చింది. ఆ టాక్ తో మా కాన్ఫిడెంట్ మరింత పెరిగింది. నా నెక్ట్స్ మూవీ స్క్రిప్ట్స్ వింటున్నా. త్వరలో అనౌన్స్ చేస్తాను.



మౌళి తనుజ్

## అల్లరి నరేష్ 'ఆల్కహాల్' టీజర్ విడుదల



అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న 'ఆల్కహాల్' టీజర్ విడుదలైంది. ఆల్కహాల్ చిత్రం ఒక ఉత్కంఠభరిత మైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీజర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానాయకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు తాగిన తరువాత అతని ప్రవర్తన, దాని చుట్టూ జరిగే సంఘటనల సమాహారాన్ని ఈ టీజర్ సూచిస్తుంది. హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా పలికించగల నటుడిగా పేరుగాంచిన అల్లరి నరేష్, 'ఆల్కహాల్' రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అందించబోతున్నారు. ఇందులో ఆయన సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నారని చెప్పవచ్చు. దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు ఈ సినిమాని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రసిద్ధి చెందిన నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, చేతన్ భరద్వాజ్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఛాయాగ్రాహకుడిగా జిజు సన్నీ, ఎడిటర్ గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు. రుహాని శర్మ, నిహారిక ఎన్.ఎం., సత్య, గిరీష్ కులకర్ణి, హర్షవర్ధన్, చైతన్య కృష్ణ, వెంకటేష్ కాకుమాను, కిరీటి వంటి ఆకట్టుకునే తారాగణం నటించడం ఈ చిత్ర ప్రధాన బలాలలో ఒకటని చెప్పవచ్చు. అదే విషయం టీజర్‌లో స్పష్టమైంది. ఈ చిత్రం జనవరి 1, 2026న విడుదల కానుంది.

## 'కొత్త లోక' విజయోత్సవ వేడుక

ప్రముఖ కథానాయకుడు దుల్కర్ సల్మాన్ కి చెందిన వేఫేరర్ ఫిలిమ్స్ నిర్మాణ సంస్థ నిర్మించిన మలయాళ చిత్రం 'కొత్త లోక చాప్టర్ 1: చంద్ర'. డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్, నస్లెన్ కె. గఫూర్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ, 'కొత్త లోక 1: చంద్ర' పేరుతో విడుదల చేశారు. భారతదేశపు మొట్టమొదటి మహిళా సూపర్ హీరో చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కొత్త లోక 1: చంద్ర'.. కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటోంది. భారీ వసూళ్ళను రాబడుతూ మలయాళ సినీ చరిత్రలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. మొదటి వారంలోనే రూ.100 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి సంచలన విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం హైదరాబాద్ లో చిత్ర విజయోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు నాగ్ అశ్విన్, వెంకీ అట్లూరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



## తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4'లో గెస్ట్‌గా జెనీలియా

తెలుగులో అతి పెద్ద సింగింగ్ షో ఆహా ఓటీటీ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 సక్సెస్ ఫుల్ గా ప్రేక్షకుల్ని అలరిస్తోంది. ఈ సీజన్ 4 ఎపిసోడ్ లో తాజాగా హాసినీగా తెలుగు ఆడియెన్స్ కు గుర్తుండిపోయిన హీరోయిన్ జెనీలియా అతిథిగా పాల్గొన్నారు. జెనీలియా అతిథిగా సందడి చేయడం తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4కు ఒక హైలైట్ గా నిలుస్తోంది. ఈ సంగీత కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు తమన్, గాయకులు కార్తీక్ మరియు గీతా మాధురి జడ్జెస్ గా అలాగే శ్రీరామచంద్ర హోస్ట్ గా, సమీరా భరద్వాజ్ కో హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు. ప్రతి శుక్రవారం, శనివారం సాయంత్రం 7 గంటలకు ఆహా ఓటీటీలో తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 ప్రసారమవుతోంది.




# గిరిజన బాలికలకు సిపిఐ అండ

**వేలాది మందితో నారాయణ్‌పూర్‌లో మహా ధర్నా, కలెక్టరేట్ ఘెరావ్**



**రాయ్‌పూర్:** చత్తీస్‌గఢ్‌లో వీహెచ్‌పీబజరంగ్ దళ్ రెచ్చిపోవడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండించింది. నెల రోజుల కిందట దుర్గ్ రైల్వే స్టేషన్ వద్ద ఇద్దరు నన్స్, ముగ్గురు గిరిజన బాలికలపై దాడిని ఆక్షేపించింది. దుండగులపై నేటికీ ఎఫ్ఐఆర్ నమోదు కాకపోవడానికి నిరసిస్తూ నారాయణ్‌పూర్ లో వేలాది మందితో మహా ధర్నా, కలెక్టరేట్ ఘెరా వ్ నిర్వహించింది. అనంతరం సిపిఐ ఎంపి పి.సందోశ్ కుమార్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం గవర్నర్‌కు వినతిపత్రం అందజేసింది. తక్షణమే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని, దోషులను శిక్షించాలని కోరింది. గిరిజన బాధితులకు సిపిఐ మొదటి నుంచి అండగా నిలిచింది. వాటి పక్షానా పోరాటాలను క్రియాశీలం చేసింది. న్యా యపరంగానే కాకుంగా సామాజికంగా సహాయ సహకారాలు అందిస్తోంది. బాధితుల గొంతు నొక్కేందుకు వీల్లేకుండా వారికి వెన్నుదన్నుగా నిలిచింది. ఇద్దరు నన్స్‌కు భారీగా మద్దతు లభించినప్పటికీ గిరిజన బాలికలు మాత్రం న్యాయ పోరాటంలో ఒంటరి కాగా వారికి సిపిఐ రక్షణ కవచం గా నిలిచింది. న్యాయం, సమానత్వం కోసం పో రాటం, గిరిజనులకు గౌరవం, లౌకికవాదం కోసం గళం వినిపించింది. ఈ పోరాటాలను అణచివేసే వీల్లేకుండా ప్రజలతో భుజం భుజం కలిపి సిపిఐ ఎంపి సందోశ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కె.సాజి, జిల్లా కార్యదర్శి ఫూల్ సింగ్ కచ్లం తదితర నాయకులు పోరాటాన్ని సాగిస్తున్నారు.

# సింగరేణిలోని నాలుగు గనులకు జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

**సింగరేణి సిఎండి ఎన్.బలరామ్‌కు అందజేసిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి**

**చక్కని పనితీరుతో మరిన్ని అవార్డులు సాధించాలని సిఎండి ఎన్.బలరామ్ పిలుపు**




**ప్రజాపక్షం/హైదరాబాద్:** పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు 'ఫైవ్ స్టార్ రేటింగ్'ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. ముంబయిలో గురువారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సింగరేణి సంస్థ చైర్మన్, ఎండి ఎన్.బలరామ్‌కు 'ఫైవ్ స్టార్ రేటింగ్'ను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అందజేశారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం3 ఏరియాకు చెందిన ఆర్‌జిఓసి1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకు చెందిన జెకె5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఆర్‌కె6 గని, ఆర్‌కె న్యూటెక్ గనులు ఉన్నాయి. ఈ సందర్భంగా సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ మాట్లాడుతూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగ్‌ను అందుకోవటం విశేషమన్నారు. మొత్తం 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషమన్నారు. గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్‌లో కూడా లభించగా ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషమన్నారు.

# విపత్తులు

(మొదటి పేజీ తరువాయి)

అనుమతించింది. సెంట్రల్ ఏజెన్సీకి నోటీసు, పిటషన్ కాపీ అందించడానికి సమ్మతించింది. విచారణ సందర్భంగా మరొక కేసులో హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఉద్దేశించి ధర్మాసన ం మాట్లాడుతూ ఈ దారుణమైన పరిస్థితిని గమనించి పరిష్కర చర్యలు తీసుకోవాలని కోరింది.'దయచేసి దీనిని గమనించండి. చెక్క, దుంగలు పడిపోతున్నట్లు కనిపిస్తోంది. అక్రమంగా చెట్ల నరికివేత జరిగినట్లు కనిపిస్తోంది. పంజాబ్‌లో దృశ్యాలు గమనిస్తే మొత్తం పొలాలు, పంటలు నీటమునిగాయి.అభివృద్ధిని తగ్గించే చర్యలతో సమతుల్యం చేయాలి' అని ప్రధాన న్యాయమూర్తి గవాయ్ అన్నారు. ఇలాంటి పరిస్థితులను అనుమతించలేమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పారు. రెండు వారాల తర్వాత సమస్య తీవ్రతను గమనించి ఈ విషయాన్ని పోస్ట్ చేశాను అని సిజెఐ అన్నారు. 'ఆకాష్ వశిష్ఠ ద్వారా దాఖలు చేసిన పిటిషన్‌లో కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడానికి గల కారణాలపై కార్యాచరణ ప్రణాళిక, స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) విచారణను పిటిషనర్ కోరారు.అలాంటి విపత్తులు జరగకుండా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక విపత్తు అధికారులను కలిగిఉన్నప్పటికీ ఈ విపత్తుల కారణంగా నష్టాలను నివారించే ఎలాంటి ప్రణాళికను అమలు చేయలేకపోయారు.ఈ జాప్యం వల్లే ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరిగిపోతున్నాయి' అని పిటిషన్ పేర్కొంది.బాధిత ప్రజలకు ఎమర్జెన్సీ రిలీఫ్, సహాయక చర్యలు, భద్రత, ఫస్ట్ ఎయిడ్ వంటి విషయాలలో కేంద్ర ప్రభుత్వానికి, ఇతరులకు మార్గదర్శకాలు జారీచేయాలని కూడా పిటిషన్ కోరింది.

# క్రిమినల్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

రూ.5,705 కోట్లకు పైగా ఆస్తులను ప్రకటించారు. 27 రాష్ట్ర అసెంబ్లీలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర మంత్రి మండలి నుండి 643 మంది మంత్రుల స్వీయ ప్రమాణ స్వీకార అఫిడవిట్లను ఎడిఆర్ పరిశీలించింది. 302 మంది మంత్రుపై (47 శాతం మంది) క్రిమినల్ కేసులు ఉన్నాయని తేలింది. వీరిలో 174 మంది తీవ్రమైన క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని నివేదిక పేర్కొంది. ఎడిఆర్ విశ్లేషించిన ప్రకారం.. 336 మంది బిజెపి మంత్రులలో 136 మంది (40 శాతం) మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించగా, 88 మంది (26 శాతం) మంది తీవ్రమైన అభియోగాలు ఎదుర్కొంటున్నారు. నాలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మంత్రులు 45 మంది (74 శాతం) ఉండగా, వీరు క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు. వీరిలో 18 మంది (30 శాతం) మందిపై తీవ్రమైన నేరారోపణలు ఉన్నాయి. 31 మంది డిఎంకె మంత్రులలో 27 మంది దాదాపు 87 శాతం క్రిమినల్ ఆరోపణలు, 14 మంది (45 శాతం) మంది తీవ్రమైన కేసులు ఎదుర్కొంటున్నారు. తృణమూల్ కాంగ్రెస్ కూడా తమ 40 మంది మంత్రులలో 13 మంది (33 శాతం) మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. వీరిలో 8 మంది (20 శాతం) మందిపై తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. పార్టీల పరంగా చూస్తే తెలుగు దేశం పార్టీకి చెందిన మంత్రులలో అత్యధికంగా క్రిమినల్ కేసులు ఉన్నాయి. 23 మంది మంత్రులలో 22 మంది (96 శాతం) మంది తమపై క్రిమినల్ కేసులు ప్రకటించగా, వారిలో 13 మంది (57 శాతం) మందిపై తీవ్రమైన నేరాలు నమోదయ్యాయి. ఆప్‌కు చెందిన 16 మంది మంత్రుల్లో 11 మంది (69 శాతం) మంది క్రిమినల్ కేసులు, ఐదుగురు (31 శాతం) తీవ్రమైన కేసులు ఎదుర్కొంటున్నారు. జాతీయ స్థాయిలో 72 మంది కేంద్ర మంత్రులలో 29 మంది (40 శాతం) తమ అఫిడవిట్లలో క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, బిహార్, ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, పుదుచ్చేరి వంటి 11 రాష్ట్రాల అసెంబ్లీలలో 60 శాతం కంటే ఎక్కువ మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. అయితే హర్యానా, జమ్ముకశ్మీర్, నాగాలాండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల మంత్రులు తమపై ఎటువంటి క్రిమినల్ కేసులు నమోదు చేయలేదని అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

## మంత్రుల సగటు ఆస్తులు రూ. 37.21 కోట్లు

ఇదిలా ఉండగా, ఎడిఆర్ తన నివేదికలో మంత్రుల ఆర్థిక ఆస్తులను కూడా వెల్లడించింది. ఆ వివరాల ప్రకారం... మంత్రుల సగటు ఆస్తులు రూ. 37.21 కోట్లుగా ఉన్నాయి. మొత్తం 643 మంది మంత్రుల మొత్తం ఆస్తులు రూ. 23,929 కోట్లు అని తెలిపింది. 30 అసెంబ్లీలలో 11 మంది మంత్రులు బిలియనీర్‌గా ఉన్నారు. కర్ణాటకలో అత్యధికంగా ఎనిమిది మంది బిలియనీర్ మంత్రులు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో ఆరుగురు, మహారాష్ట్రలో నలుగురు ఉన్నారు. అరుణాచల్ ప్రదేశ్, ఢిల్లీ, హర్యానా తెలంగాణలలో ఇద్దరు చొప్పున ఉండగా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్‌లలో ఒక్కొక్కరు బిలియనీర్ మంత్రులు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వంలో 72 మంది కేంద్ర మండలి మంత్రులలో ఆరుగురు (ఎనిమిది శాతం) బిలియనీర్లు అని ఎడిఆర్ నివేదిక పేర్కొంది. పార్టీల వారీగా చూస్తే, బిజెపికి అత్యధికంగా 14 మంది బిలియనీర్ మంత్రులు ఉండగా, పార్టీకి చెందిమ మంత్రుల్లో ఇది కేవలం 4 శాతం మాత్రమే. కాంగ్రెస్ రెండవ స్థానంలో ఉంది. పార్టీకి చెందిన 61 మంది మంత్రులలో 11 మంది (18 శాతం) బిలియనీర్లు కాగా, టిడిపికి చెందిన 23 మంది మంత్రులలో (26 శాతం) 6 మంది బిలియనీర్లు ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, జనసేన పార్టీ, జెడి(ఎస్), ఎన్‌సిపి, శివసేనలలో కూడా బిలియనీర్ మంత్రులు ఉన్నారు. దేశంలోని అత్యంత ధనవంతుడైన మంత్రి టిడిపికి చెందిన డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని, లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన రూ.5,705 కోట్లకు పైగా ఆస్తులను ప్రకటించారు. తరువాత స్థానంలో కర్ణాటక కాంగ్రెస్ నాయకుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ రూ.1,413 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయి. టిడిపికి నాయకత్వం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు రూ.931 కోట్లకు పైగా ఆస్తులను కలిగి ఉన్నారు. టాప్ 10లో ఉన్న ఇతర ధనవంతులైన మంత్రులలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నారాయణ పొంగూరు, నారా లోకేష్, తెలంగాణకు చెందిన గడ్డం వివేకానంద్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కర్ణాటకకు చెందిన సురేశ్ బిఎస్, మహారాష్ట్రకు చెందిన మంగళ్ ప్రభాత్ లోధా, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఉన్నారు. కాగా, కొందరు మంత్రులు చాలా నిరాడంబరమైన సంపదను కలిగి ఉన్నారు. ఇండిజీనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపురకు చెందిన సుక్లా చరణ్ నోటియా కేవలం రూ. 2 లక్షల విలువైన ఆస్తులను ప్రకటించగా, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన పశ్చిమ బెంగాల్ మంత్రి బిర్బా హన్సాడకు రూ. 3 లక్షల కంటే కొంచెం ఎక్కువ ఆస్తులు ఉన్నాయి. 2020– 2025 మధ్య ఎన్నికల సమయంలో దాఖలు చేసినప్పటి నుండి అఫిడవిట్‌లలో పేర్కొన్న క్రిమినల్ కేసులను ఎడిఆర్ విశ్లేషించగా, ప్రస్తుతం ఆ స్థితి మారే అవకాశముంది.

# త్రైపాక్షిక ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించారు. ఈ నిబంధనల ప్రకారం మణిపూర్‌లో శాంతి, స్థిరత్వం సాధించేందుకు సంప్రదింపుల ద్వారా పరిష్కారం కనుగొనేందుకు అందరూ కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఘర్షణలకు నిలయంగా ఉన్న అతిసున్నితమైన ప్రదేశాల నుండి నిర్దేశిత మిలిటెంట్ శిబిరాలను చాలా దూరంగా తరలించేందుకు, శిబిరాలసంఖ్య తగ్గించుకునేందుకు కెఎన్‌ఓ, యుపిఎఫ్ గ్రూపులు అంగీకరించాయి. ఈ రెండు వర్గాల ఉమ్మడి గ్రూపూ ఇకమీదట ఈ ఒప్పందాన్ని ఎవరూ ఉల్లంఘించకుండా సన్నిహితంగా కనిపెట్టుకుని ఉంటుంది. ఉల్లంఘనలు జరిగితే చాలా కఠినంగా వ్యవహరిస్తారు. ఎస్ఓఓ ఒప్పందాన్ని పునఃపరిశీలన కూడా చేస్తారు. ఒప్పందం ప్రకారం కెఎన్‌ఓ, యుపిఎఫ్‌లు ఒకరిపై మరొకరు దాడులు చేసుకోకూడదు. మరణాలు, గాయాలు తలిగేవిధంగా లేదా ఆస్తులకు నష్టం కలిగేవిధంగా లేదా కిడ్నాపులు చేయడం, దోపిడీలకు పాల్పడటం, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటం వంటి పనులు చేయకూడదు. రెండు గ్రూపుల కార్యకలాపాలన్నీ రద్దయ్యేవిధంగా (సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ అగ్రిమెంట్) ఎస్ఓఓ ఒప్పందంపై కుకీ నేషనల్ ఆర్గనైజేషన్ (కెఎన్‌ఓ), యునైటెడ్ పీపుల్స్ ఫ్రంట్ (యుపిఎఫ్) నాయ కులు సంతకాలు చేశారు. సంతకాలు చేసిన క్షణం నుండీ ఏడాదిపాటు ఒప్పందం అమలులో ఉంటుంది. పునఃసమీక్షించుకోవడానికి వీలుగా ఈ ఒప్పందాన్ని రూపొందించారు. అదేవిధంగా సరుకు రవాణా, ప్రజల రాకపోకల కార్యకలాపాలు స్వేచ్ఛగా కొనసాగేందుకు వీలుగా నేషనల్ హైవే –02ను తెరిచేందుకు కుకి–జో కౌన్సిల్ (కెజెడ్‌సి) విడిగా ఒక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం ప్రకారం, మణిపూర్‌లో ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులు, ప్రజల రాకపోకలన్నీ ఇకమీదట సజావుగా సాగిపోవడానికి ఈ జాతీయరహదారి–02 ఎంతగానో దోహదం చేస్తుంది. అదే విధంగా ఈ హైవేపై రాకపోకలు సజావుగా సాగేందుకు కెజెడ్‌సి భద్రతాదళాలకు సహకరిస్తుంది, సమన్వయంతో వ్యవహరిస్తుంది. కేంద్ర హోంవ్యవహారాలశాఖాధికారులు, మణిపూర్ ప్రభుత్వ ప్రతినిధులు, కెఎన్‌ఓ, యుపిఎఫ్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఎస్ఓఓ ఒప్పందం మొదటిసారి 2008లో జరిగింది. ఎప్పటికప్పుడు ఈ ఒప్పందాన్ని పునఃసమీక్షిస్తున్నారు. కానీ 2024 ఫిబ్రవరి తర్వాత ఈశాన్యరాష్ట్రాలలో జాతుల ఘర్షణలవల్ల ఈ ఒప్పందాన్ని సమీక్షించలేదు. కాలానుగుణంగా భారత రాజ్యాంగానికి కట్టుబడి ఎస్ఓఓ ఒప్పందాన్ని త్రైపాక్షిక సంభాషణల ద్వారా సమీక్షించుకుంటారు. కేంద్ర హోంవ్యవహారాల మంత్రిత్వశాఖాధికారులకు, కుకీ గ్రూపులకు మధ్య గడచిన కొద్దిరోజులుగా న్యూఢిల్లీలో అనేకసార్లు సమావేశాలు జరిగిన తర్వాత ఈ ముందడుగు పడింది. ఈ ఒప్పందంవల్ల మణిపూర్‌లో జరిపే శాంతి యత్నాలపై ఒక సానుకూల ప్రభావం పడుతుందని అధికారులు చెప్పారు. సమావేశంలో మణిపూర్ ప్రభుత్వంతో కుకీ–జో తెగల గ్రూపుల నాయకులు సంతకాలుచేసి అంగీకారం తెలియజేశారు. మణిపూర్‌లో యుపిఎఫ్‌కు ఏడు అను బంధ విభాగాల భాగస్వాములు, కెఎన్‌ఓకు 16 అనుబంధ భాగ స్వాములు ఉన్నారు. మణిపూర్‌లో శాంతి,స్థిరత్వాలను కాపాడేందుకు మిలిటెంట్ల శిబిరాలను ప్రజాప్రదేశాలకు ఆటంకం లేకుండా దూరంగా తరలిస్తారు. మిలిటెంట్లు తమ ఆయుధాలను సమీపంలో ఉన్న సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్ శిబిరాలవద్ద స్వాధీనం చేయడం, ఈ శిబిరాలలో ఎలాంటి దేశవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశాలు లేవని నిర్ధారించేందుకు భద్రతా దళాల క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడానికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే వారం మణిపూర్‌లో పర్యటిస్తారని వార్తలు వెలువడుతున్న తరుణంలో ఈ ఒప్పందం కుదిరింది. మైతీలు,కుకీ తెగలమధ్య 2023 మే నెలారంభం మూడో తేదీన మణిపూర్‌లో దారుణహింసాకాండకు తెరలేచింది. తమకు షెడ్యూల్డ్ తెగల ప్రతిపత్తి కావాలని మెజారిటీ మైతీ వర్గం డిమాండ్ చేయడంతో తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కుకీ తెగలవారు మే మూడో తేదీన పర్వత జిల్లాలలో గిరిజన సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత హింసాకాండ ప్రారంభమైంది. ఇక అప్పటినుండీ జరిగిన గృహదహనాలు, ప్రపంచం సిగ్గుపడేవిధంగా స్త్రీలపై జరిగిన అత్యాచారాలు, హత్యలు, హింసాకాండ చర్యల్లో మైతీలు, కుకీ రెండు వర్గాలకూ చెందిన 290 మందికిపైగా మరణించారు. భద్రతాదళాల సిబ్బంది కూడా మృతుల్లో ఉన్నారు. ఐతే రాష్ట్రపతి పాలన తర్వాత గత కొద్ది నెలలుగా సానుకూలమైన శాంతి వాతావరణం మణిపూర్ రాష్ట్రంలో కొనసాగుతోంది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com